ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 10 పేజీలు: 10+4 వెల: 6.50

మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు 6లో

ఆటోడ్రైవర్లకు యేటా 12వేల ఆర్థిక సాయం 7లో



# భిన్నత్వంలో ఏకత్వమే భారత్ మంత్రం

## విభజనకు ఆస్కారం లేదు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భిన్నత్వంలో ఏకత్వం అనేది మన మంత్రమని, దానిలో విభజనకు ఆస్కారమే లేదని ప్రధాని నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఆధ్యాత్మిక గురువు, గౌడీయ మిషన్ వ్యవస్థాపకుడు శ్రీల ప్రభుపాద 150వ జయంతిని పురస్కరించుకుని గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'దేశం పురోగమిస్తున్నకొద్దీ అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం కలిసే ప్రయాణిస్తాయి. ఒకపక్క అయోధ్య, మధుర-బృందానవం రూపురేఖలు మార్చుకుంటుంటే మరోపక్క వందేభారత్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 15వ శతాబ్దికి చెందిన చైతన్య మహాప్రభుకు శ్రీకృష్ణుడంటే మిక్కిలి ఆరాధన. ఆధ్యాత్మిక ప్రక్రియను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఖ్యాతి ఆయనదే. ఆనందంతో దైవాన్ని చేరుకునే మార్గాన్ని ఆయన చూపించారు. ఎంతో భక్తితో జీవిస్తున్నా నాకు నేను ఒక దశలో ఏదో తెలియని శూన్యాన్ని అనుభవించాను. భజన కీర్తనలతో మళ్లీ ఆనందాన్ని పొందాను. చైతన్య మహాప్రభు సంప్రదాయ శక్తి ఏమిటో వ్యక్తిగతంగా నాకు తెలుసు. ఆయన కీర్తన వినగానే ఒక ప్రధానిగా కాకుండా ఒక భక్తునిగా నేను చప్పట్లు కొడుతున్నా' అని మోడీ చెప్పారు.

**మానవాళి సంక్షేమానికి దారి చూపిస్తున్న భక్తి**

'విజ్ఞానాన్ని, పరిశోధనను సంయక్తంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రస్తుత యువత.. తమ సంస్కృతిని సగర్వంగా తలకెత్తుకుంటున్నారు. దేశానికి యువత నేతృత్వం వహిస్తున్నప్పుడు వారు చందమామపైకి రోవర్‌ను దింపగలరు, ఆ ప్రాంతానికి శివశక్తి అనే పేరు పెట్టడం ద్వారా సంప్రదాయాలను కాపాడగలరు. ఆధ్యాత్మికతతో పాటు అంకురాల ప్రాధాన్యం వారికి తెలుసు. కాశీ, అయోధ్య లాంటి చోట్లకు వస్తున్న వారిలో యువ సందర్శకులు ఎక్కువ. భక్తి అంటే నైరాశ్యం కాదు. అదొక నమ్మకం.. విశ్వాసం. మానవాళి కోసం పనిచేయడానికి అది దారితీస్తుంది. ఈ స్ఫూర్తి వల్లనే మన దేశం ఎన్నడూ సరిహద్దుల విస్తరణకు ఏ దేశంపైనా దాడికి వెళ్లలేదు. స్వాతంత్ర్యోద్యమంలోనే కాకుండా దేశానికి సవాల్ ఎదురైన ప్రతి సందర్భంలో సాధుపుంగవులు అమూల్యమైన పాత్ర పోషించారు. చక్కని దిశానిర్దేశం చేశారు' అని మోడీ కొనియాడారు.

# నేడే తెలంగాణ బడ్జెట్

**దాదాపు రూ. 3 లక్షల కోట్ల పద్దు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** సంక్షేమం, వ్యవసాయం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆరు గ్యారెంటీలే ప్రాధాన్యతలుగా తెలంగాణ ప్రజా బడ్జెట్ అలరారనుంది. మొత్తంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సైజ్ రూ. 2.95కోట్లనుంచి రూ. 3లక్షల కోట్లకు చేరువకానుంది. ఓటానే అయినా భారీ కేటాయింపులు, పథకాల సమాహారంతో కాంగ్రెస్ సర్కార్ తొలి ప్రజా బడ్జెట్‌కు సిద్ధమైంది. రియలిస్టిక్ బడ్జెట్‌తో ఆడంబరాలకు, గొప్పలకు తావులేని వాస్తవిక దృక్పథకోణంలో సరికొత్త పంథాలో బడ్జెట్ రూపకల్పన చేసింది. కేటాయింపులు 100శాతం లక్ష్యం చేరేలా వాస్తవ బడ్జెట్‌ను కూర్పు చేసింది. ఆరు గ్యారెంటీలకు ప్రాధాన్యతనిచ్చేలా నిధులకు సాహసోపేతంగా ఆర్థిక శాఖకు ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. ఉదయం క్యాబినెట్ ఆమోదం తర్వాత మధ్యాహ్నం 12గంటలకు శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి హోదాలో డిప్యుటీ సిఎం భట్టి, శాసనమండలిలో శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతిపాదించనున్నారు. కేంద్రప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల >>2



పివి నరసింహారావు, స్వామినాథన్, చరణ్‌సింగ్‌లపై మరికొన్ని కథనాలు- 5లో

# మన పివి భారత'రత్న'ం



## ఆర్థిక సంస్కరణల అగ్రనేతకు అత్యున్నత గౌరవం

### బహుభాషా కోవిదుడు, రాజనీతిజ్ఞుడైన తెలంగాణ బిడ్డ మాజీ ప్రధాని పివి

### హరిత విప్లవ పితామహుడు డా. ఎం.ఎస్. స్వామినాథన్

### రైతు సంక్షేమనేత, మాజీ ప్రధాని చౌధురి చరణ్‌సింగ్‌లకు కూడా 'భారతరత్న' పురస్కారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదిలో ఐదుగురికి భారతరత్న పురస్కారాలనుప్రకటించింది. మాజీ ప్రధానమంత్రులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్‌లతోపాటు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు తాజాగా భారతరత్న ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రధానిమోడీ ఈమేరకు తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ఈ వివరాలు ప్రకటించారు. అంతకుముందే బీహార్ మాజీ సిఎం కర్పూరీఠాకూర్, బిజెపి వ్యవస్థాపకనేతల్లో ఒకరైన లోహపురుష్ ఎల్కే అద్వానీలకు కేంద్రం భారతరత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. పాములపర్తి వెంకట నరసింహారవు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో జన్మించారు. ఉస్మా >>2



డా. ఎం.ఎస్. స్వామినాథన్



మాజీ ప్రధాని చరణ్ సింగ్

# తెలంగాణను పునర్నిర్మిస్తున్నాం

- కెసిఆర్ పాలన రాష్ట్రానికి మరణ శాసనం
- ఉమ్మడి రాష్ట్రంలో జరగని అన్యాయం చేశారు
- 12న ఇరిగేషన్‌పై చర్చ
- 13న కాళేశ్వరానికి ఎమ్మెల్యేలు, మంత్రులు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 , ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలన తెలంగాణ రాష్ట్రానికి మరణ శాసనమని, ఉమ్మడి రాష్ట్రంలో జరగని అన్యాయం కేసిఆర్ పాలనలో జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని, అందుకు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 12 న శాసనసభలో ఇరిగేషన్‌పై ప్రత్యేక చర్చ ఉంటుందని వెల్లడించారు. అదే విధంగా 13న అన్ని పార్టీల శాసనసభ్యులు, మంత్రులు కాళేశ్వరం పర్యటనకు వెళ్లాలని నిర్ణయించినట్లు సిఎం చెప్పారు. ఈ పర్యటనకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కె చంద్రశేఖరరావును ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు కూడా సిఎం తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు వాహనాలు శాసనసభ నుంచి ప్రారంభమవుతాయని రేవంత్ రెడ్డి వెల్లడిం >>2



# త్వరలో గ్రూప్ -1 నోటిఫికేషన్

**వయోపరిమితి 46 కి పెంపు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 , ప్రభాతవార్త :** ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగానే ఉద్యోగ నియామకాలు చేపడతామని, త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ చేస్తామని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతేగాక వయోపరిమితి సైతం 46 ఏళ్లకు పెంచుతామని భరోసా ఇచ్చారు. శుక్రవారం శాసనసభలో సిఎం మాట్లాడారు.

గత ప్రభుత్వంలో టిఎస్‌పిఎస్‌సి సభ్యులుగా ఉన్నవారు రాజీనామాలు చేయడంలో జాప్యం చేయడం వల్ల కొత్త బోర్డు ఏర్పాటుకు సమయం తీసుకుందని, ప్రస్తుతం బోర్డు ఛైర్మన్, సభ్యుల నియామకం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో విక్రయించారని, మా పేషీల అధికారులు, మా బంధువులు మీ వాళ్లలాగా కుంభకోణాలకు పాల్పడే ప్రసక్తే లేదన్నారు. తమ ప్రభుత్వం పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని సిఎం అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 6,956 స్టాఫ్‌నర్సులకు ఉద్యోగ నియామక పత్రాలు, అదే విధంగా సింగరేణిలో 441 పోస్టులకు నియామక పత్రాలను అందజేశామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# భూ'దాహం'లో బీహార్ 'రజతం'



రిటైర్డ్ ఐఎఎస్ రజత్ కుమార్

### తెరపైకి రిటైర్డ్ ఐఎఎస్ రజత్ కుమార్ వ్యవహారం

### మహబూబ్‌నగర్‌లో చేతులుమారిన 52 ఎకరాలు

### 15 ఎకరాల పట్టా మార్పిడికి స్లాట్ బుక్

**గతంలోను అనేక ఆరోపణలు, విచారణ దిశగా ఫిర్యాదులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** గతంలో కీలకంగా వ్యవహరించిన కీరోల్ ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లచుట్టూ ఉచ్చు బిగుసుకుంటోందనే అనుమానాలను తాజా పరిణామాలు నిజమనేని ధృవీకరిస్తున్నాయి. బీహార్‌కు చెందిన రిటైర్డ్, సర్వీసుల్లో ఇంకా కొనసాగుతున్న పలువురిపై రోజుకో ఆరోపణ వెలుగులోకి వస్తూ ప్రభుత్వానికి వారి డేటా అంతా చేరుతోంది. ఫార్ములా 1 ఈరేస్ అగ్రిమెంట్లలో, చెల్లింపుల్లో పాత్రపై అర్విందకుమార్ చిక్కుల్లో పడగా, మాజీ సిఎస్ సోమేష్‌కుమార్ అడ్డగోలు వ్యవహారాల భూములతోపాటు, రెరాలో కీలకంగా వ్యవహరించిన శివబాలకృష్ణ స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరుకావాల్సిన పరిస్థితి ఇద్దరు ఐఎఎస్‌ల మెడకు చుట్టుకోనుందని తెలుస్తోంది. ఇందులో ఒకరు సర్వీసులో ఉండగా మరొకరు పదవీ విరమణ చేశారు. ఇక రిటైర్డ్ ఐపిఎస్ టీఎస్ పీఎస్సీ ఛైర్మన్, మాజీ డిజిపి మహేందర్ రెడ్డిపై అక్రమ ఆస్తుల వ్యవహారం కొంత తల >>2

# శివబాలకృష్ణ నేరాంగీకార పత్రంలో సంచలన విషయాలు 7లో

**హెచ్ఎండిఏ మాజీ బాస్ ఆదేశాలతోనే గోల్‌మాల్**
**వ్యవహారం నడిపా.. కోట్లాది రూపాయల ముడుపులు..**
**తప్పుడు పనుల్లో మరికొందరు ఉన్నతాధికారులకూ వాటా**






శుక్రవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంలో సహచర ఎంపీలతో కలిసి లంచ్ చేస్తున్న ప్రధాని మోదీ

# పునర్నిర్మిస్తున్నాం

>> చారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చకు సిఎం రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి కట్టుగా కృషి చేద్దామని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏర్పాటుకు సభలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు సజీవ సాక్ష్యమని, అందరం కోరుకున్న తెలంగాణను సాధించుకున్నామని, అందుకు సుదీర్ఘ పోరాటం జరిగిందన్నారు. 2014 జూన్ 2 న తెలంగాణను ఏర్పాటు చేసుకున్న తర్వాత ప్రజల ఆకాంక్షలు, ఆశలు, ఆలోచనలకు అనుగుణంగా గడచిన తొమ్మిదిన్నరేళ్లుగా ఏమైనా సాధించుకున్నామా? అని ఆలోచిస్తే... తెలంగాణ ఏర్పాటుకు ముందున్న విధ్వంసకర పరిస్థితులు, ఆధిపత్యం, అణిచివేత కొనసాగాయని, ప్రభుత్వం మారినా దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు ఇతరులు భయం వెంటాడిందని చెప్పారు. ఈ పరిస్థితుల నుంచి విముక్తి చెందేందుకే ఎన్నికల్లో తమ పార్టీకి పట్టంగట్టారని చెప్పారు. శాసనసభ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసిఆర్ హాజరవుతారని, 80 వేల పుస్తకాలు చదివిన ఆయన నుంచి సలహాలు, సూచనలు తీసుకుందామని అనుకున్నామని, ఆయన రాక పోవడం, ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం సభ గౌరవానికి మంచిది కాదన్నారు. తాము ప్రజాపాలన అందించేందుకు వచ్చామని ఆ దిశలోనే పరిపాలన సాగుతుందని సుస్పష్టంచేశారు. కేసిఆర్ పాలనలో రాష్ట్రం దివాళా తీసిందని, దాన్ని మార్చేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ ఆనవాళ్లను సమూలంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి (బిఆర్‌ఎస్), అక్బరుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం), కూనమనేని సాంబశివరావు (సిపిఐ), పి శంకర్ (బిజెపి) ప్రసంగాల్లో లేవనెత్తిన ప్రశ్నలకు సిఎం సమాధానం చెప్పారు.

**ప్రభుత్వం చేస్తున్న మంచిని అభినందిస్తారని అనుకున్నాం..**

గడచిన 60 రోజులుగా తమ ప్రభుత్వం చేసిన మంచి పనిని ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు అభినందిస్తారని అనుకున్నామని, కానీ, మంచిని కూడా అభినందించలేని పరిస్థితిలో ప్రధాన ప్రతిపక్షం ఉందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వ లోపభూయిష్ట నిర్ణయాలను మారుస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 7న తమ ప్రభుత్వం ప్రమాణం చేసే 9న రెండు ప్రధాన గ్యారంటీలను అమలు చేశామని, మహిళలకు ఉచితబస్సు ప్రయాణాన్ని కూడా విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులు తమ గుండెలపై టిజీ అని పచ్చబోట్లు వేయించుకునే వారని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం గుర్తించకుండా వాహనాలకు తమకు అనుకూలంగా ఉండేట్లు టిఎస్ అని గుర్తించారని, తమ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను గుర్తించి టిజిగా మార్చామని తెలిపారు. అదే విధంగా అధికారిక చిహ్నం కాకతీయుల రాజరిక పోకడలు, దర్పాలు చార్మినార్‌కు అనుగుణంగా రూపొందించిదని, త్యాగాల ఆనవాళ్లు లోపించిందని, అందుకే మార్పాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని రూపొందించడంలో కూడా వైఫల్యం చెందారని, వజ్ర వైఢూర్యాలు, కిరీటాలు, వడ్డాణం, గడీల్లో పెరిగే పెత్తందారుల అమ్మలుగా తీర్చిదిద్దారని, మన అమ్మలా... చాకలి ఐలమ్మలా తెలంగాణ తల్లి ఉండాల్సి ఉందన్నారు.

**తెలంగాణ రచయిత అందెశ్రీకి అవమానించారు...**

తెలంగాణ ఉద్యమానికి ప్రజాకవి అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ ...పాట ఉద్యమ జ్వాలలు రగిల్చిందని, అలాంటి పాటను అధికారిక గీతంగా మార్చేందుకు ఎందుకు నిరాకరించారు ? ఆయన దళితుడు అయినందుకా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# మన పివి భారత'రత్న'ం

>> నియా యూనివర్సిటీ, బాంబే, నాగ్‌పూర్ విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నారు. స్వాతంత్య్రోద్యమ సమయంలో దేశం కోసం పోరాడిన పివి ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1955–77 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకిప్రాతినిధ్యం వహించిన ఆయన పలు మంత్రిపదవులు నిర్వహించారు. 1971నుంచి 1973వరకూ ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా కొనసాగారు. కేంద్రంలో మాజీప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, ప్రభుత్వాల్లో పనిచేశారు. హోం, రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలబాధ్యతలునిర్వర్తించారు. 1991లోనే రాజకీయాలనుంచి రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్న పివి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో ఆనిర్ణయం విరమించుకున్నారు. 1991నుంచి 1996 వరకూ భారతప్రధానిగా ఉన్న ఆయన ఆ పదవిచేపట్టిన తొలి దక్షిణాది వ్యక్తిగా తెలుగు వ్యక్తిగా ఘనత సాధించారు. నెహ్రూ గాంధీ కుటుంబసభ్యులు కాకుండా కాంగ్రెస్‌నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలివ్యక్తికూడా ఆయనే. 1991లో నంద్యాల లోక్‌సభ స్థానంనుంచి ఏకంగా ఐదు లక్షలమెజార్టీతో గెలిచారు. ప్రధానిగా పివి అనేక ఆర్థిక సంస్కరణలుప్రవేశపెట్టారు. సంగీతం, సినిమా, నాటకాలంటే అమితాసక్తి. తెలుగులో సుప్రసిద్ధ నవల వేయిపడగలను ఆయన సహస్రఫణ్‌పేరుతో హిందీలోకి అనువదించారు. పివి 14 భాషలు అనర్గళంగా మాట్లాడేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలున్నారు.

**హరిత విప్లవపితామహుడు స్వామినాథన్**

ఎంఎస్‌స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకె సాంబశివన్ సర్జన్. మెట్రిక్‌పూర్తిచేసిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ 1943లో బెంగాల్ కరువును కళ్లారాచూసిన ఆయన చలించిపోయారు. దేశాన్ని ఆకలినుంచి కాపాడాలన్న లక్ష్యంతో వైద్యరంగంనుంచి తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనలవైపు అడుగువేశారు. భారత్‌లో హరిత విప్లవానికి నాందిపలికారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగాపెరిగిందంటే స్వామినాథన్ విశేషకృషిచేశారు. అధిక దిగుబడులిచ్చే వరి,గోధుమ వంగడాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు.

**కర్షక పక్షపాతి చరణ్‌సింగ్**

చౌదరి చరణ్ సింగ్ 1903 డిసెంబరు 23న యుపిలోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. మహాత్ముడి స్ఫూర్తితో స్వాతంత్య్ర సంగ్రామంలోకి అడుగుపెట్టారు. మొదట ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున చురుగ్గా వ్యవహరించిన ఆయన 1967లో భారతీయ క్రాంతిదళ్‌పేరిట సొంతంగా పార్టీని స్థాపించారు. జనతాపార్టీ, జనతాపార్టీ సెక్యులర్‌ఏర్పాటుచేసిన 1980లో లోక్‌దళ్‌పేరిట సొంతంగాపార్టీని స్థాపించారు. 1967–68, 1970లో రెండుదఫాలు యుపి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ఎమర్జెన్సీ రోజుల్లో జైలుకుసైతం వెళ్లిన చరణ్‌సింగ్ రైతుల రుణవిముక్తి కోసంప్రత్యేక చట్టం తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను నివారించారు. మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న కాలంలో డిప్యూటిప్రధాని, హోంశాఖ బాధ్యతలు చూశారు. అంతేకాకుండా 1979 జులై 28నుంచి ఆగస్టు 20లమధ్య కేవలం 23రోజులపాటు దేశ ఐదోప్రధానిగా సేవలందించారు. చరణ్‌సింగ్‌కు ఆరుగురు సంతానం. ఆయనకుమారుడే ప్రస్తుత రాష్ట్రీయ లోక్‌దళ్ వ్యవస్థాపకుడు అజిత్‌సింగ్.



బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డా. హసన్ మహమూద్ శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ దృశ్యం

# గ్రూప్-4 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలకు సంబంధించిన ఫలితాలను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులకు జనరల్ ర్యాంకింగ్ లిస్టు(జీఆర్‌ఎల్)ను జారీ చేసింది. 7,26,837 మందికి జీఆర్‌ఎల్‌ను జారీ చేసింది. అయితే అభ్యర్థులకు సంబంధించిన షార్ట్ లిస్టును త్వరలో ప్రకటిస్తామని కమిషన్ కార్యదర్శి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రిజెక్ట్ అయిన అభ్యర్థులు, ఇన్‌వాల్వ్‌డ్ అయిన అభ్యర్థులకు జీఆర్‌ఎల్‌ను జారీ చేయలేదని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 8180 గ్రూప్–4 పోస్టులకు 2022లో నోటిఫికేషన్ నంబర్ 19-2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. గ్రూప్–4 పరీక్షలను ఓఎంఆర్ విధానంలో జులై 1, 2023న పరీక్షను నిర్వహించారు. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో టీఎస్‌పీఎస్‌సీ శుక్రవారం అభ్యర్థులకు జనరల్ ర్యాంకింగ్స్‌ను జారీచేసి లిస్టును విడుదల చేసింది.

## పివికి భారత రత్న మనందరికీ గర్వకారణం : సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారత రత్న గౌరవం దక్కడం దేశానికి, మనందరికీ ఎంతో గర్వకారణమని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలనుఆకాశామంత ఎత్తునఎగరేసిన ఆర్థిక మేధావి, సంస్కరణలకు నాంది పలికిన నంసింపరావుకు ఈ గౌరవం లభించడం మనందరి గుండెల్లో ఆనందం ఉప్పొంగే క్షణమని వ్యాఖ్యానించారు. శాసనసభలో శుక్రవారం సీఎం దీనిపై మాట్లాడుతూ హైదరాబాద్‌కు విముక్తి కలగించడంలో పివి కీలక పాత్ర పోషించారన్నారు.

# భూ'దాహం'లో బీహార్ 'రజతం'

>> నొప్పిగా మారింది. అదే కోవలో ఇప్పుడు మరో వివాదాస్పద అధికారి, మాజీ ఐఎఎస్ రజత్‌కుమార్ ఈ జాబితాలో చేరారు. కొత్త ప్రభుత్వంలో కొంగొత్తగా బీహార్ స్థానికత కల్గిన ఐఎఎస్ చుట్టూ ఆరోపణలు ముసురుకొని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీరంతా గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించివారే. పాలనలో అత్యున్నత స్థాయిలో వెలుగొంది తెలంగాణ స్థానికత కల్గిన ఐఎఎస్‌లను అప్రధాన్య పోస్టుల్లో కొనసాగేలా వ్యవహరించివారేననే ఆరోపణలు మళ్లీ పురుడుపోసుకుంటున్నాయి. ఐఎఎస్ అధికారుల సంఘం బైలాస్‌ను కూడా మార్చివేసిన ఘనత వారి సొంతమేనని ఇప్పుడు సర్వీసుల్లో ఉన్న ఐఎఎస్‌లు బాహాటంగానే పేర్కొంటూ వారిపై ప్రభుత్వం విచారణ జరిపిస్తేనే మేలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మాజీ సిఎస్ సోమేష్‌కుమార్‌తోపాటు, అర్వింద్‌కుమార్, సందీప్‌కుమార్ సుల్తానియా, జయేష్‌రంజన్, రజత్‌కుమార్ తదితరులు గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. కీలక శాఖలు వీరి చేతుల్లో ఉండటంతోపాటు ప్రభుత్వ పెద్దలతో సన్నిహితంగా మెలిగేవారు. తొలుత మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌పై సీనియార్టీ సమస్యలు రాగా, గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా సిఎస్ పోస్టు కట్టబెట్టింది. ఎపికి కేటాయించినా ఆయనను తెలంగాణలో ఉన్నతస్థాయి పోస్టులో నియమించిందనే ఆరోపణలున్నాయి. డీవోపిటీ హైకోర్టులో వేసిన పిటీషన్‌పై గత ప్రభుత్వం జాప్యం చేసింది. అదేవిధంగా ధరణి పోర్టల్ రూపకల్పనలో సోమేష్ కీలకంగా వ్యవహరించారు. ఆయనే అనేక అక్రమాలకు ఆధ్యుడని అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. ధరణి పోర్టల్ పేదలకు శాపంగా మారిందనే ఉదాహరణలు కోకొల్లలుగా వినిపించాయి.

ఇక అర్వింద్ కుమార్ ఉదంతం అంతా సంచలనంగానే ఉంది. ఫార్ములా1 సీజన్ ఒప్పందాలు, చెల్లింపుల్లో తనకేమి పాత్రలేదని, గత మున్సిపల్‌శాఖమంత్రి ఇచ్చిన ఆదేశాలతోనే అగ్రిమెంట్లు చేసుకుని నిధులు చెల్లించినట్లు ఆయనే స్వయంగా సీఎస్‌కు లేఖరాశారు. ఒక ఐఏఎస్ అధికారిగా నిబంధనలను పాటిస్తూ మంత్రి ఆదేశాలను కూడా పక్కనపెట్టి సీఎంకు ఫైల్ పంపితే సరిపోయేదని, కానీ ఎటువంటి నోట్‌ఫైల్ లేకుండా నిధులను విడుదలచేసి చిక్కుల్లో ఇరుక్కున్నారని ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు చెబుతున్నారు. ఇక సందీప్‌కుమార్ సుల్తానియా, జయేష్‌రంజన్, రజత్‌కుమార్‌ల వంటి అధికారుల గత వైభవం, అక్రమాలు బైటికిరావడం ఖాయమని కొందరు చెబుతున్నారు. గతంలో తెలంగాణ ఐఏఎస్‌లను నాన్ ఫోకల్‌లో నియమించి సర్వం తామై నడిపిన అధికారులకు చిక్కులు తప్పేలా లేవని తాజా ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి.

గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖలో కీలకంగా వ్యవహరంచిన రిటైర్డ్ ఐఏఎస్ రజత్‌కుమార్ వ్యవహారంతో రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. మహబూబ్‌నగర్ జిల్లా హేమాజీపూర్‌లో 52 ఎకరాల వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన రజత్‌కుమార్ తాజాగా రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, వరుసగా ఐఏఎస్‌ల వ్యవహారాలపై రోజుకో అంశం తెరపైకి వస్తున్నదని భావించారో ఏంటో తెలియదుకానీ, రజత్‌కుమార్ తనపేరుతో ఉన్న భూముల్లో 15 ఎకరాలను ఇతరుల పేర్లతో మార్చేందుకు స్లాట్ బుక్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇదే అధికారిపై గతంలో తమ కుటుంబంలో జరిగిన వివాహ వేడుకల్లో అట్టహాసంగా జరిగిన శుభకార్యం వివాదాస్పదమైంది. ఇరిగేషన్ శాఖలో ఆయన ఒక కాంట్రాక్టు సంస్థకు చేసిన మేలు నేపథ్యంలో వివాహ ఖర్చు సదరు కాంట్రాక్టు సంస్థ భరించిందనే ఫిర్యాదులు ప్రభుత్వానికి చేరాయి. ఆ తర్వాత దీనిపై విచారణ కూడా జరిగింది.

రంగారెడ్డి జిల్లా సరిహద్దులో ప్రారంభమయ్యే మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ మండలంలో భూముల విలువ కోట్లల్లో ఉంది. ఈ మండలంలోని హేమాజీపూర్ రెవెన్యూ గ్రామంలోని పలు సర్వేనెంబర్లు 84నుంచి భారీ మొత్తంలో భూములు రజత్‌కుమార్ పేరుపై ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఆయన పలు కీలక శాఖలను నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఓటింగ్ శాతం వెల్లడిలో అనేక ఆరోపణలను ఎదుర్కొన్నారు. అప్పట్లో ఆయనపై గత ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలున్నాయి. అప్పట్లో ఆయన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా ఉండి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత ఆయనను ఇరిగేషన్ శాఖ స్పెషల్ సీఎస్‌గా అప్పటి ప్రభుత్వం ఆయనను నియమించింది. అదే అప్పట్లో పెను దుమారానికి కారణమైంది. ఇదే సమయంలో బీహార్‌కు చెందిన ఐఏఎస్‌లకు కీలక స్థానాలు కట్టబెట్టారని రాజకీయ పరమైన ఆరోపణలు వెల్లువెత్తాయి.

## ఆరోపణలు అర్థరహితం
## రిటైర్డ్ ఐఎఎస్ రజత్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** 2013 14లలోనే జీఏడి అనుమతితో తాను భూమిని కొనుగోలు చేశానని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రజత్‌కుమార్ పేర్కొన్నారు. తాను భూమిని కొనుగోలు చేసిన సమయంలో కాంగ్రెస్ పార్టే అధికారంలో ఉందనివివరణ ఇచ్చారు. 2019లో కూడా ఇటువంటి ఆరోపణలు వచ్చాయని, ఆధారాలను చూపానని పేర్కొన్నారు. మళ్లీ అవే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు. ఈ మేరకు ఆయన తనపై వసునతన్న ఆరోపణలను ఖండించారు.

# నేడే తెలంగాణ బడ్జెట్

>> నేపథ్యంలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రంనుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్రపన్నుల్లో వాటా, ప్రత్యేక సాయాలు, ఆర్థిక వితరణ తదితర అంశాలపై స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ కొత్త ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నే ప్రతిపాదిస్తోంది. భారీ పద్దు నేపథ్యంలో గత ప్రభుత్వ తరహాలో రాబడుల సమీకరణకు ఏమి చేయనుందనే విషయంలో ఉత్కంఠ నెలకొంటోంది. 5 వేల ఎకరాల దిల్ భూములు, ఇసుక రీచ్‌లు, అప్పులపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటోందననే ఉత్సుకత నెలకొంది. దీనిపై బడ్జెట్‌లో స్పష్టత రానుంది.

రాష్ట్ర అప్పులు రూ. 6లక్షల కోట్లకు చేరడం, పాత, కొత్త పథకాల అమలు, రీ పేమెంట్లు, వడ్డీలు, పెరగనున్న పెన్షన్ల భారం, కొత్త గ్యారెంటీల అమలుకు రూ. 60వేల కోట్లకుపైగా ఆర్థిక వనరుల సమీకరణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం సాంప్రదాయ పద్దతులకు భిన్నంగా రియలిస్టిక్ బడ్జెట్ పద్దుకు ప్రాధాన్యతనిచ్చింది. సబ్బండ వర్గాల సంక్షేమం, ఆరు గ్యారెంటీలకు పెద్దపీట, రుణమాఫీ, వ్యవసాయ విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఆ దిశగా పద్దులకు రూపకల్పన చేసింది. ప్రస్తుత ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ. 13,27,495నుంచి మరో 15శాతం వృద్ధిరేటును అంచనా వేయనున్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయాలను కూడా భారీగా పెరిగినట్లు అంచనా వేసినట్లు తెలిసింది.

**ఉదయం 9గంటలకు క్యాబినెట్...12 గంటలకు బడ్జెట్....**

ఉదయం 9గంటలకు క్యాబినెట్ సమావేశం కానుంది. బడ్జెట్‌కు ఆమోదం తెలిపి ఉభయ సభలకు సమర్పించనున్నఆరు. మధ్యాహ్నం 12 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. శుక్రవారం క్యాబినెట్ సమావేశం కావాల్సి ఉండగా, సమయాభావంతో వాయిదా పడింది. ఈ ఏడాది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ. 2.95 లక్షలకోట్లనుంచి రూ. 3లక్షల కోట్ల మధ్య ఉండనుందని సమాచారం. రెవెన్యూ వ్యయం ప్రస్తుత ఏడాదికి 2.1లక్షల కోట్లుకాగా, ఈ ఏడాది 10శాతం మేర పెరగనుంది. పథకాలకు, ఆరు గ్యారెంటీలకు రూ. 60వేల కోటల్లకు పైగా వెచ్చించనున్నారు. ఈ ఏడాది గ్రీన్ ఛానెల్ ద్వారా సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపుకు ప్రాధాన్యతనివ్వనున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను ఏ బి, సి, డి వర్గీకరణతో రూ. 25వేల కోట్ల కేటాయింపులు చేసినట్లు సమాచారం, విద్యుత్ రంగానికి ఈ ఏడాది గృహజ్యోతి పథకం కారణంగా కేటాయింపులు 12వేల కోట్లనుంచి ఒకేసారి రూ. 18వేల కోట్లకు పెరగనున్నాయి. పురపాలక, ఆర్ అండ్ బీ శాఖకు, పురపాలక శాఖలకు రూ. 18వేలకుపైగా కేటాయించే అవకాశాలున్నాయి. వైద్య రంగానికి రూ. 13వేల కోట్లు, సంక్షేమ రంగానికి రూ. 25వేల కోట్ల మేర భారీ కేటాయింపులకు ఆస్కారం ఉందని చెబుతున్నారు. ఇక వేతనాలు పెన్షన్లకు రూ. 49వేల కోట్లకుపైగా కేటాయించాల్సి రానుంది. మొత్తంమీద శాఖలవారీగానే రూ. 2లక్షల కోట్లకు కేటాయింపులు పరిమితం కానుండగా, రెవెన్యూ, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు తప్పనిసరి కేటాయింపులు, పథకాలు, వడ్డీలు, అప్పులకు కేటాయింపులు భారీగా పెరిగాయి. రూ. 18వేల కోట్లఉ వడ్డీ చెల్లింపులకు కేటాయించారని తెలిసింది.

## వారం - వర్జ్యం

తేది : 10-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
మాఘ శు.పాడ్యమి రా.12.48
ధనిష్ఠ రా.8.33, వ.రా.2.53-తె.4.17
దు.ఉ.06.46-8.19, ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## రాశిఫలం

**మేషం :** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**వృషభం :** కుటుంబ సభ్యులలోని ఒకరికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. శుభవార్త శ్రవణం.

**మిథునం :** ఒక పొరపాటు సమాచారాన్ని విని అదే నిజమని భ్రమిస్తారు. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** స్థిరాస్తి వ్యవహారాలు కొనుగోలుకు సంబంధించిన అంశాలు వివాదాలలో ఉంటాయి.

**సింహం :** ఉద్దేశ్యపూర్వకంగానే అందివచ్చిన ఒక అవకాశాన్ని జారవిడుస్తారు. ధనలాభం.

**కన్య :** నూతన కాంట్రాక్టులు దక్కుతాయి. స్తంభించిన ఆర్థిక వ్యవహారాలలో కదలిక ఏర్పడుతుంది.

**తుల :** కనుమరుగైనా యనుకున్న కొన్ని వస్తువులు తిరిగి మీకు చేతికందివచ్చే పరిస్థితి గోచరిస్తోంది.

**వృశ్చికం :** ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు :** భూ వివాదాలు పరిష్కారమై లబ్ధిని పొందుతారు. ఆరోగ్య నియమాలు పాటిస్తారు.

**మకరం :** నూతన గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు.

**కుంభం :** కుండబద్దలు కొట్టినట్లు ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలవసరం.

**మీనం :** కుటుంబంలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేయగలుగుతారు.

- శ్రీమతి ముళ్లపూడి శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 439109
2nd Prize Rs.7000/- 47117
3rd Prize Rs.3500/-
01594 04931 06270 32708 42934
44472 53349 60238 73952 78674
4th Prize Rs.200/-
1185 1324 3072 4045 5379 5516 6929
6946 9429 9804
5th Prize Rs.100/-
0095 0479 1231 2382 4278 4377 5726
6316 8492 8858
6th Prize Rs.50/-
0008 2088 3415 5269 6267 7927 9112
0052 2257 3539 5290 6312 7962 9168
0708 2531 3904 5347 6419 8090 9261
0714 2574 4020 5352 6439 8145 9417
0725 2667 4149 5391 6578 8177 9583
0814 2713 4182 5434 6597 8281 9620
0925 2849 4234 5533 6912 8370 9636
0985 2861 4256 5627 7253 8554 9671
1054 2866 4440 5703 7441 8568 9755
1092 2940 4755 5844 7672 8608 9825
1377 2999 4792 5874 7734 8658
1394 3028 4807 5879 7815 8676
1447 3229 4862 5959 7824 8757
1639 3325 5076 6046 7883 8825
1771 3378 5224 6178 7887 9010

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 234861
2nd Prize Rs.7000/- 82430
3rd Prize Rs.3500/-
24499 25705 30294 35839 49313
60475 73619 90949 93665 99103
4th Prize Rs.200/-
1976 2298 3332 4023 4902 4956 5231
5934 6504 8552
5th Prize Rs.100/-
0140 1572 2830 2983 3333 5907 7191
8416 9061 9403
6th Prize Rs.50/-
0011 1470 2617 4352 5506 7971 9178
0036 1575 2683 4405 5531 8180 9222
0042 1594 2699 4453 5609 8191 9262
0144 1666 2745 4481 5663 8247 9290
0165 1667 3044 4517 5860 8248 9448
0305 1721 3106 4563 6470 8255 9580
0378 1753 3205 4765 6513 8325 9625
0384 1800 3473 4817 6597 8423 9644
0460 1806 3768 4877 6657 8448 9654
0789 2104 4034 4894 6718 8488 9694
0927 2153 4042 4977 7282 8528
0965 2225 4060 5026 7563 8619
0989 2274 4237 5118 7592 8775
1049 2292 4251 5182 7662 9160
1107 2316 4279 5493 7974 9168

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 562253
2nd Prize Rs.7000/- 76017
3rd Prize Rs.3500/-
03307 10567 24185 24370 26809
40227 75507 75964 78436 83281
4th Prize Rs.200/-
0954 3283 3505 5282 5971 7308 7485
7570 9058 9156
5th Prize Rs.100/-
1077 1734 1825 3253 4633 5889 6136
6321 7611 8199
6th Prize Rs.50/-
0171 0896 2902 4623 6104 7735 8998
0252 1083 2973 4757 6292 7737 9013
0380 1474 3007 5018 6375 7921 9115
0413 1526 3422 5049 6512 7970 9616
0513 1548 3483 5058 6538 8096 9548
0524 1578 3670 5166 6903 8201 9622
0559 1654 3745 5434 6992 8228 9794
0571 1691 3802 5540 7005 8336 9799
0574 1840 3871 5773 7059 8456 9801
0576 2003 3973 5779 7070 8535 9902
0581 2416 3980 5836 7379 8598
0666 2578 3981 5947 7483 8621
0694 2727 4119 5991 7488 8637
0797 2840 4373 5998 7685 8680
0872 2847 4593 6060 7700 8772

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 373497
2nd Prize Rs.7000/- 70107
3rd Prize Rs.3500/-
07858 09638 28934 31877 39989
59878 66149 71688 74120 83937
4th Prize Rs.200/-
0399 1438 2185 2686 4722 4960 6759
7080 7615 9855
5th Prize Rs.100/-
0206 0244 1424 4730 4907 5996 7699
8935 9099 9601
6th Prize Rs.50/-
0141 1045 2898 3585 5160 6833 8704
0181 1067 2177 3725 5181 6895 8909
0228 1398 2271 3735 5228 6975 9001
0287 1448 2384 3838 5366 7359 9044
0318 1457 2554 3966 5679 7518 9326
0351 1465 2758 4010 5833 7667 9589
0398 1489 2769 4073 5976 7696 9647
0508 1605 2811 4144 6000 7697 9655
0521 1633 3020 4250 6090 7710 9710
0561 1644 3218 4303 6128 7914 9868
0606 1841 3359 4308 6139 8096
0746 1894 3465 4443 6587 8157
0933 1928 3509 4927 6601 8165
0959 1972 3528 4987 6813 8217
0965 1992 3575 5066 6826 8620

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 121345
2nd Prize Rs.7000/- 18564
3rd Prize Rs.3500/-
01135 03730 14246 35949 36484
40752 43448 67773 76158 84652
4th Prize Rs.200/-
0391 1088 2529 5526 5629 5870 6956
7708 8845 9978
5th Prize Rs.100/-
0807 5607 6480 6672 7121 7141 8396
8970 9878 9926
6th Prize Rs.50/-
0178 0881 2314 3671 5276 6745 8480
0209 0903 2440 3876 5308 6769 8835
0231 0971 2448 3995 5309 6789 8879
0239 0986 2583 4101 5636 6866 8960
0344 1060 2602 4114 5654 7143 9087
0348 1254 2646 4184 5677 7192 9302
0447 1591 2918 4282 5936 7239 9625
0623 1600 3015 4375 6244 7314 9831
0652 1676 3023 4828 6251 7330 9949
0670 1727 3033 4852 6328 7361 9971
0682 1745 3034 4873 6408 7405
0684 1783 3070 5077 6500 7843
0696 2066 3203 5164 6571 7930
0782 2205 3388 5219 6674 8012
0813 2251 3522 5271 6716 8303

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 725461
2nd Prize Rs.7000/- 41271
3rd Prize Rs.3500/-
06752 17686 18864 25220 31077
42513 46146 54375 58268 95841
4th Prize Rs.200/-
1391 1930 2803 4410 4571 5093 5218
6385 6443 9242
5th Prize Rs.100/-
0124 0271 3180 3424 4662 4992 5338
6404 8652 9551
6th Prize Rs.50/-
0198 1462 2629 4794 6238 8098 9187
0326 1521 3075 4971 6426 8190 9514
0522 1715 3088 5809 6722 8211 9709
0535 1805 3091 5225 6745 8219 9726
0606 1866 3148 5349 6750 8287 9784
0649 1870 3255 5422 6841 8309 9786
0673 1886 3600 5430 6891 8493 9792
0729 2147 3654 5445 7082 8566 9829
0822 2218 4404 5755 7254 8694 9838
0953 2241 4415 5775 7293 8744 9913
1005 2329 4417 5780 7669 8745
1024 2406 4488 5908 7764 8858
1110 2423 4654 6104 7771 9010
1351 2472 4747 6135 7816 9018
1426 2572 4764 6222 7856 9134

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 659296
2nd Prize Rs.7000/- 11581
3rd Prize Rs.3500/-
28243 30592 33345 40834 50253
50984 56412 64657 85749 87782
4th Prize Rs.200/-
0661 4716 6049 6651 6672 7552 8130
8212 8457 9674
5th Prize Rs.100/-
0428 1485 2390 3049 3248 3709 6749
7967 8019 9225
6th Prize Rs.50/-
0026 1653 3098 4025 5851 7344 8758
0136 1692 3099 4289 6068 7432 8869
0384 1714 3156 4350 6074 7487 8879
0403 1876 3184 4404 6137 7725 8923
0589 2035 3317 4455 6194 7746 9248
0606 2345 3382 4574 6257 7755 9283
0613 2365 3525 4594 6414 7819 9435
1096 2547 3621 4629 6639 7872 9560
1187 2589 3669 4860 6767 7921 9884
1279 2716 3706 4959 6809 7950 9905
1290 2742 3886 5209 6920 8027
1361 2745 3947 5354 6934 8318
1413 2836 3969 5546 6978 8390
1452 2840 3974 5566 7038 8579
1641 2885 3985 5725 7259 8646

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 971959
2nd Prize Rs.7000/- 94192
3rd Prize Rs.3500/-
10939 22605 28598 33641 40348
52141 65240 65961 88703 97603
4th Prize Rs.200/-
0784 0924 1410 2817 4498 5256 6480
7125 8993 9675
5th Prize Rs.100/-
0198 0684 3049 3267 5140 5217 5316
5899 6469 9759
6th Prize Rs.50/-
0080 1409 2805 3901 6438 8258 9151
0181 1527 2824 4020 6444 8286 9271
0208 1550 2947 4184 6497 8541 9364
0283 1773 2948 4859 6612 8557 9394
0529 1871 3018 5046 6757 8571 9630
0544 1877 3152 5114 6842 8580 9642
0554 2038 3229 5153 7275 8599 9705
0671 2134 3339 5283 7462 8621 9777
0825 2140 3537 5468 7492 8639 9874
0892 2160 3543 5523 7499 8652 9953
0942 2338 3569 5631 7623 8660
1097 2586 3617 5673 7665 8770
1146 2613 3619 5695 7836 8908
1216 2684 3702 5877 7875 8932
1401 2790 3887 5950 8007 9071

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 826536
2nd Prize Rs.7000/- 83272
3rd Prize Rs.3500/-
02160 24207 41572 47112 49492
51773 67799 71526 79654 94219
4th Prize Rs.200/-
0149 1419 1545 2168 3291 3651 4539
7513 8021 9279
5th Prize Rs.100/-
2486 6154 6190 6734 7054 7567 8275
8995 9038 9823
6th Prize Rs.50/-
0101 1191 2917 4584 6167 7361 8438
0123 1404 3216 4954 6214 7763 8460
0133 1500 3262 4976 6434 7873 9464
0247 1621 3406 4993 6465 7895 9542
0278 1644 3481 5191 6491 7997 9568
0298 1942 3484 5182 6535 8507 9636
0330 2113 3494 5278 6545 8520 9644
0530 2156 3522 5362 6546 8529 9865
0642 2166 3600 5362 6546 8529 9865
0743 2336 3640 5479 6553 8616 9867
0751 2428 3937 5516 6555 8664 9868
0893 2668 4028 5519 6639 8710
0989 2776 4252 5623 6987 8716
1022 2752 4326 5664 7188 8908
1058 2818 4366 5973 7248 9280
1152 2845 4533 6023 7316 9426

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 583400
2nd Prize Rs.7000/- 67351
3rd Prize Rs.3500/-
02535 04575 14056 25903 28961
30386 33751 60228 64128 87968
4th Prize Rs.200/-
0767 1330 2562 2778 2785 4562 5546
5667 7712 8424
5th Prize Rs.100/-
3235 3672 3746 3758 3968 4520 4569
5115 5162 5582
6th Prize Rs.50/-
0015 1635 2873 4483 5937 8212 8976
0398 1690 2985 4624 5968 8273 9139
0412 1852 2942 4754 6061 8311 9487
0461 1939 3150 4794 6429 8334 9419
0528 1975 3187 4911 6647 8412 9541
0739 2055 3275 5025 7061 8537 9564
0763 2159 3277 5029 7095 8566 9712
0781 2180 3407 5108 7099 8597 9930
0949 2200 3416 5182 7213 8662 9959
1028 2342 3726 5362 7262 8665 9970
1173 2465 3732 5372 7303 8728
1216 2646 4014 5458 7336 8759
1392 2670 4061 5545 7398 8766
1523 2779 4246 5711 7742 8803
1588 2810 4431 5712 8063 8923

SWARNALAKMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/02/24

SWARNALAKMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 948638
2nd Prize Rs.7000/- 37480
3rd Prize Rs.3500/-
15496 15902 26959 48256 59181
61631 72331 72814 83528 94282
4th Prize Rs.200/-
1116 1144 1932 3188 3442 6135 8123
8142 8151 8187
5th Prize Rs.100/-
1429 2797 5542 6296 6439 6965 7309
7427 8080 8225
6th Prize Rs.50/-
0023 1242 2641 4127 5763 7547 8985
0034 1250 2673 4253 5766 7604 9006
0111 1282 2697 4307 5842 7729 9029
0189 1312 2812 4539 6174 7745 9139
0277 1519 2899 4542 6265 7756 9280
0317 1684 2913 4645 6341 8273 9562
0604 1685 3158 4920 6414 8296 9572
0635 1727 3140 5132 6452 8313 9667
0700 1808 3358 5149 6536 8337 9681
0736 2024 3239 5212 6669 8373 9679
0783 2054 3499 5222 6708 8439 9724
0821 2138 3676 5431 6887 8491
0829 2213 3721 5523 7065 8655
0926 2370 3833 5524 7082 8703
0970 2489 3841 5597 7282 8881
1212 2621 4065 5695 7333 8911

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 469363
2nd Prize Rs.7000/- 93334
3rd Prize Rs.3500/-
14401 14785 25616 36256 47649
58730 69988 71430 82201 93839
4th Prize Rs.200/-
2469 2517 3313 5125 5200 6175 7159
8063 9762 9963
5th Prize Rs.100/-
0378 1560 2770 2810 3109 4067 4852
7236 7678 7945
6th Prize Rs.50/-
0065 1366 2779 4369 5490 7001 8535
0086 1388 2918 4384 5609 7111 8652
0147 1395 2931 4569 5658 7174 8683
0243 1439 2972 4648 6188 7412 8729
0263 1571 3078 4661 6196 7571 8995
0268 1598 3158 4694 6214 7772 9470
0306 1635 3516 4727 6228 7806 9540
0517 2023 3824 4732 6531 7948 9642
0538 2164 3887 4833 6556 8054 9719
0584 2220 3918 4858 6603 8097 9814
0740 2248 3960 4866 6650 8200
0871 2272 3993 4930 6690 8224
1168 2581 4062 5173 6819 8234
1265 2621 4071 5218 6978 8355
1356 2699 4360 5340 6961 8532

# 15 నుంచి ఇ- సెట్ దరఖాస్తుల స్వీకరణ

## 14న నోటిఫికేషన్.. మే 6న పరీక్ష

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ష్టంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 15 నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 14న జారీ చేయనున్నారు. ఈ నెల 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 06న పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, ఈసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ నెల 14న ఈసెట్-2024 నోటిఫికేషన్ జారీ కానుంది. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 16 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. రూ. 500 అపరాధ రుసుంతో ఏప్రిల్ 22 వరకు, రూ. 1000 అపరాధ రుసుంతో ఏప్రిల్ 28 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి ఏప్రిల్ 24 నుంచి 28 వరకు అవకాశం కల్పించారు. మే 1 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 06న పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు.

# మార్చి 1 నుంచి లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

## 28న నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాల, 5 సంవత్సరాల లాకోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 28న జారీ చేయనున్నారు. అలాగే పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీలా సెట్-2024 నోటిఫికేషన్‌ను అదే రోజు జారీ చేయనున్నారు. లాసెట్‌తోపాటు.. పీజీ లాసెట్ పరీక్షను జూన్ 03న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ఒయు వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, లాసెట్, పీజీలాసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి పాల్గొన్నారు. లాసెట్, పీజీలాసెట్ దరఖాస్తులను మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు స్వీకరిస్తారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 28న జారీ చేస్తారు. ఏప్రిల్ 15 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. అపరాధ రుసుంతో మే 25 వరకు దరఖాస్తు లను స్వీకరించనున్నారు. మూడేళ్ల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉ. 10.30 గంటల నుంచి మ. 12 గంటల వరకు.. పిజి లాసెట్, ఐదేళ్ల లాకోర్సులో ప్రవే శాల కోసం జూన్ 3న మధ్యాహ్నం 2.30-4 గం.వరకు నిర్వహించనున్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..

# దేవాదాయ శాఖ పెరిగిన ఆదాయం

## శాసనసభలో సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 , ప్రభాతవార్త :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా దేవాదాయ శాఖ ఆదాయం పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో వెల్లడించారు. ఈ సౌకర్యం కల్పించకముందు నవంబర్‌లో ఈ శాఖ ఆదాయం రూ.49.28 కోట్లు కాగా, డిసెంబర్‌లో రూ. 93.24 కోట్లకు పెరిగిందని, జనవరిలో కూడా రూ. 68.69 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఒకప్పుడు డబ్బుల్లేక దేవాలయాలను దర్శించలేకపోయిన వారు ఉచిత బస్సు సౌకర్యంతో కుటుంబాలతో సహా వెళుతున్నారని చెప్పారు. అయితే, ఈ కార్యక్రమాన్ని కూడా రాజకీయ కోణంలో చూస్తూ బిఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సురభి నాటకాలకు మించి ఈ డ్రామాలు ఉన్నాయని, ఒకనేత ఆటోలో కెమెరాలు పెట్టుకుని నాటకం వేశారని విరుచుకుపడ్డారు. డబ్బుల్లేక ఆటోను ఒక ఆటో డ్రైవర్ తగులబెట్టుకున్నారని ఇంకో ఆటో రాముడు అంటారని వ్యంగ్యంగా విమర్శలు గుప్పించారు. ఈ పథకాన్ని ఇప్పటి వరకు 15.21 కోట్లమంది ఆడబిడ్డలు వినియోగించుకున్నారని, రూ. 535. 52 వెచ్చించామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే ముస్లిం మైనారిటీలకు సముచితస్థానం కల్పించే చర్యలు తీసుకున్నామని తెలిపారు. హైకోర్టులో అదనపు అడ్వకేట్ జనరల్‌గా ఇమ్రాన ఖాన్, సలహాదారుగా ఎం షబ్బీర్‌అలీని, సిఎం పేషీలో అధికారిగా షాన వాజ్ హుస్సేన్, టిఎస్‌పిఎస్సి సభ్యుడిగా అమీరుల్లాఖాన్‌ను నియమించామని, ఇకపైనా సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు.

**ప్రగతిభవన్‌ను బద్దలుకొట్టి పూలే భవన్‌గా మార్చాం..**

ప్రజల రక్తంతో కట్టిన ప్రగతిభవన్‌ను బద్ధలు కొట్టి సామాజిక ఉద్యమ నేత జ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మార్చామని చెప్పారు. డిసెంబర్ 7 న ప్రభుత్వం ప్రమాణం చేస్తున్న సందర్భంగానే ప్రగతి భవన్ గేట్లు బద్దలు కొట్టామని, అందరికి ప్రవేశం కల్పించామని తెలిపారు. గేట్లు బద్దలు కొట్టిన రోజు శ్రీలంకలో రాజపక్సేను వ్యతిరేకించిన సందర్భంగా ప్రజలు తరలివచ్చిన విధంగానే ప్రజలు వచ్చారని చెప్పారు. బిఆర్ఎస్ హాయాంలో కేవలం పెద్ద కార్లు ఉన్న వారినే లోపలికి రానిచ్చే వారని, తాము అధికారంలోని వచ్చిన తర్వాత అందరికి ప్రవేశం కల్పిస్తున్నట్లు చెప్పారు. తన పాటతో చైతన్యం రగిల్చిన గూడ అంజయ్యను కేసిఆర్ సర్కార్ పట్టించుకోలేదని విమర్శించారు. గద్దర్‌ను కూడా కేసిఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.

## ఆన్‌లైన్ ద్వారా సమ్మక్క, సారలమ్మకు

# నిలువెత్తు బంగారం సమర్పించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:** ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క, సారలమ్మకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్ర మాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు. రేవంత్‌రెడ్డి తన మనవడు రియాన్ష్ పేరుతో నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా తన మనవరాలి పేరుతో నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. మేడారం జాతరకు బంగారం సమర్పించేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సేవలను దేవాదాయ శాఖ అందుబాటులోకి తెచ్చింది. మేడారానికి వెళ్లలేని భక్తులు సమ్మక్క సారక్కలకు బంగారంగా భావించే బెల్లం సమర్పించే అవకాశంతో పాటు ప్రసాదం తెప్పించుకునే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మీ సేవ, పోస్టాఫీసులతో పాటు 'టీ-యాప్ ఫోలియో' యాప్ ద్వారా సేవలు పొందేలా ఏర్పాటు చేశారు.

# పివికి భారతరత్న ప్రకటించడం హర్షణీయం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వ దేశ అత్యున్నత పుర స్కారం భారతరత్న ప్రకటించడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం ప్రకటించారు.

పీవీ కాంగ్రెస్ హయాంలో ప్రధాన మంత్రిగా దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రధాన మంత్రిగా దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చారనీ, పీవీ అమలు చేసిన ఆర్థిక సంస్కరణల వల్ల నేడు దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయించడంలో పీవీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే, మరో మాజీ ప్రధాని చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌ను సైతం భారత రత్న వరించడం పట్ల మంత్రి జూపల్లి సంతోషం వ్యక్తం చేశారు.

**ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి : పొన్నం**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీవీ జాతి మరువలేని నేత అనీ, దేశ ఆర్థిక వ్యవస్థకు పీవీ ఆయువు పట్టుగా నిలిచారని, ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలే ప్రస్తుతం దేశం అనుభవిస్తున్నదని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షునిగా పీవీ ఉన్నప్పుడు ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా పీవీని చాలా సార్లు కలిసిన అనుభవం ఉందన్నారు. పీవీ పుట్టిన గడ్డ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి పొన్నం అన్నారు.

**పివికి అవార్డు యావత్ తెలంగాణకు గర్వకారణం: కొండా సురేఖ**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్న వరించడం యావత్ తెలంగాణకు గర్వ కారణమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా ఏ పదవులు చేపట్టినా ఆ పదవులకు పీవీ వన్నె తెచ్చారని అన్నారు.

పీవీ ప్రధానిగా అమలు చేసిన ఆర్థిక సంస్కరణలే నేడు దేశం ప్రపంచంలోనే ఉత్తమ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచేందుకు హేతువుగా నిలిచాయన్నారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా, సాహితీవేత్తగా, బహుభాషా కోవిదుడిగా తన ప్రజ్ఞా పాటవాలు చాటిన మహనీయుడు పీవీ అని పేర్కొన్నారు. పీవీ ఆశయ సాధనకు తెలంగాణ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పని చేస్తుందని ఈ సందర్భంగా కొండా సురేఖ పేర్కొన్నారు.

# పివి అన్ని రంగాల్లో మార్పు తీసుకొచ్చారు:

## మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటిం చడం అన్ని విధాలా సమంజసమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రధానిగా పీవీ అన్ని రంగాల్లో మార్పు తీసుకొచ్చారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయనిక్కడ మీడియాతో మాట్లాడుతూ తెలుగు జాతి ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడైన పీవీ ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివనీ, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. నేడు మన దేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందంటే అందుకు ఆరోజు ఆయన వేసిన పునాదులే కారణమని తెలిపారు. ప్రధానిగా పీవీ అందించిన సేవలు మరువలేనివనీ, అన్ని రంగాలలో మార్పులకు శ్రీకారం పలికిన వ్యక్తి పీవీ అని తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా!

## పాలమూరు న్యాయ యాత్రలో

## డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి

**భూత్పూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఎంతో నమ్మకంతో కాంగ్రెస్‌ను గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానని సీడబ్లుసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి సభ్యుడు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి స్పష్టం చేశారు. వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి భూత్పూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సీఎం స్థానంలో ఉన్నారని, కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## ఎన్ఐఎ దాడులు, సోదాలకు పౌర హక్కుల సంఘం ఖండన

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సీనియర్ పాత్రికేయులు ఎన్.వేణుగోపాల్, నార్ల రవిశర్మ ఇళ్ళపై గురువారం తెల్లవారక ముందే ఎన్ఐఏ దాడులకు పాల్పడి సోదాలకు పూను కొవడాన్ని తెలంగాణ పౌర హక్కుల సంఘం తీవ్రంగా ఖండించింది. కా ంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మళ్ళీ ఎన్ఐఎ దాడులు పునరావృత్తం అవుతున్నాయని సంఘం ఆరోపించింది. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణ రావు తదితరులు మాట్లాడుతూ జాతీయ దర్యాప్తు సంస్థ వేణుగోపాల్, రవి ఇళ్ళపై దాడులు చేశారని ఆరోపించారు

# మార్చి 1 నుంచి టెన్త్ ప్రీఫైనల్ పరీక్షలు

## 11 వరకు కొనసాగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10వ తరగతి విద్యా ర్థులకు మార్చి 1 నుంచి ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. మార్చి 1 నుంచి 11 వరకు పరీక్షలను నిర్వ హించాలని ఆదేశిస్తూ ఎస్‌సీఈ ఆర్‌టీ డైరక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఈవోలు, ఆర్‌జేడీలు ఉత్త ర్వులను అమలు చేయాలని సూచిం చారు. ఉదయం ఇంటర్మీడి యట్ వార్షిక పరీక్షలు ఉన్నందున టెన్త్ విద్యార్థులకు మధ్యాహ్నం 1.45 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మార్చి 1న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 2న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 4న థర్డ్ లాంగ్వేజ్ పరీక్షలను నిర్వహిస్తారు. మార్చి 5న గణితం, మార్చి 6న ఫిజికల్ సైన్స్ పరీక్షను మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 3.15 గంటల వరకు, మార్చి 7న బయలాజికల్ సైన్స్ పరీక్షను కూడా మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 3.15 గంటల వరకు నిర్వహిస్తారు. మార్చి 11న సోషల్ స్టడీస్ పరీక్షను మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 4.45 గంటల వరకు నిర్వహిస్తారు.

**వేసవి ఎండల్లో ప్రీఫైనల్ పరీక్షలు!**

మార్చి 1 నుంచి 11 వరకు అంటే బాగా వేసవి ఎండలు ఉన్న సమ యంలో.. అదీ కూడా మధ్యాహ్నం సమయంలో పరీక్షలను నిర్వహిం చాలని అధికారులు నిర్ణయించారు.




# దేశంలో 96.88 కోట్ల మంది ఓటర్లు : ఇసి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఎదే సమయంలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ చ్చునని ఎదురు చూస్తున్న తరుణంలో దేశవ్యాప్తంగా 96.88 కోట్ల మంది ఓటును రిజిస్టర్ చేసుకున్నట్లు ఈసీఐ వెల్లడించింది. పార్లమెంట్ ఎన్నికల కోసం భారీ సంఖ్యలో దేశవ్యాప్తంగా ఓటరు నమోదు జరిగింది. 2019 పోలిస్టే ప్రస్తుతం రిజిస్టర్ ఓటరుల సంఖ్య ఆరుశాతం పెరిగింది. నమోదు చేసుకోవడానికి ఇంకా అవకాశముం దని ఈసీ పేర్కొంది. అందులో యువత, మహిళలు అధికంగా ఉన్నారని, యువతకంటే మహిళలే అధికంగా ఉన్నారని పేర్కొంది. 18నుంచి 29 వయసున్న వారి సంఖ్య రెండుకోట్లమంది ఉన్నారు. రిజిస్ట్రేషన్‌కు ఇంకా సమయం ఉందని తెలిపింది.

# నకిలీ పత్రాలతో భూరికార్డుల తారుమారుకు కుట్ర

## అర్ధరాత్రి రెవెన్యూ ఉద్యోగి, మాజీ సర్పంచ్ హంగామా

## పహరా కాసిన ఎన్ఎస్‌యుఐ.. పోలీసులకు అప్పగింత

**అచ్చంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తహసీల్దార్ కార్యాలయంలో తమ పనులను, సమస్యలను పరిష్కరించుకునేందుకు ఉదయం పూట ఎన్నో నెలలు చెప్పులు అరిగేలా తిరిగినప్పటికి కూడా అధికారులు స్పందించకుండా రైతు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ రైతులను, ప్రజలను ఇబ్బందులు పెడుతున్న సందార్భాలెన్నో. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు తలలు పట్టుకున్న కూడా రైతన్న సమస్యలు అంత ఇజీగా పరిష్కారానికి పూనుకోవు. అలాంటిది ఓ మాజీ ప్రజా ప్రతినిధితో ఓ రెవెన్యూ అధికారి కుమ్మక్కై అర్ధరాత్రి వేళల్లో కార్యాలయ తలుపులు తెరిచి కుల, ఆధాయ పత్రాలను చేస్తున్నామంటూ మాయమాటలు చెప్పి కార్యాలయంలో నకిలీ పత్రాలతో భూ రికార్డులను మాయం చేసేందుకు కుట్ర పన్నిన విషయాన్ని బట్టబయలు చేశారు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు. ఇదంతా ఎక్కడో కాదు. అచ్చంపేట నడిబొడ్డున తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్న తతంగం. వివరాల్లోకి వస్తే తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగి, మాజీ సర్పంచ్ కలిసి కంప్యూటర్ గదిలో నకిలీ పత్రాలు తయారు చేసి విలువైన భూ పత్రాలను తారుమారు చేస్తున్నట్లు అనుమానించిన ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం రాత్రి 12 గంటల సమయంలో వారిని ఈ సమయంలో ఇక్కడ మీకు ఏమి పని ఉందని, ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బొడ్కనాయక్‌కు కంప్యూటర్ గదిలో ఏం పని ఉందని నిలదీశారు. ఇద్దరిని పోలీసులకు అప్పగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై సీఐ రవిందర్‌ను వివరణ కోరగా అర్ధరాత్రి కార్యాలయంలో హన్మంతు అనే ఉద్యోగి, బొడ్కనాయక్‌లు ఇద్దరు ఉన్నారనే సమాచారం తెలిసిన వెంటనే అత్యావసర పనులు చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అని అడుగడంతో అదేమి లేదని తెలిపారని సీఐ పేర్కొన్నారు.



అర్ధరాత్రి తహసీల్దార్ కార్యాలయంలో మాజీ సర్పంచ్ బొడ్కా నాయక్‌తో ఉన్న రెవెన్యూ ఉద్యోగి

# ప్రారంభమైన హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన

## సందర్శించిన సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ (ముషీరాబాద్), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభం అయింది. శుక్రవారం సాయంత్రం ప్రముఖ సాహిత్యవేత్త, పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య చేతుల మీదగా ప్రారంభించబడిన పుస్తక ప్రదర్శనను తెలంగాణ సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అమరుల స్థూపాన్ని ఆవిష్కరించి, పుస్తక స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా బుక్ ఫెయిర్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న నిర్వాహకులను అభినందించారు. లక్షలాది మంది పుస్తక ప్రియులను విశేషంగా ఆకర్షిస్తున్న బుక్ ఫెయిర్‌కు అన్ని విధాల ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. పుస్తకమే ప్రపంచాన్ని నడిపిస్తోందని, పుస్తకం మనుగడలో ఉంటేనే మనిషి మనుగడ కొనసాగుతుందని పలువురు వ్యాఖ్యానించారు. గ్రంధాలయాలు శిధిలావస్థలో ఉన్నాయని, గత పది సంవత్సరాలుగా పుస్తకాలు కొనటం లేదని, గ్రంధాలయాలలో సిబ్బంది కొరత కూడా ఎక్కువగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రంధాలయాలను పునరుద్ధరించాలని, గ్రంధాలయాలను పటిష్టపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పుస్తకాలు కొనుగోలు చేస్తూ ఇటువంటి పుస్తక ప్రదర్శనలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ పుస్తక పఠనం మనిషి వ్యక్తిత్వాన్ని మారుస్తుందని, మన పక్కన ఒక మంచి పుస్తకం ఉంటే మనకు ఒక స్నేహితుడు ఉన్నట్లేనని అన్నారు. మనిషి చేతిలో పుస్తకం ఉంటే బంగారు కంకణం చేతికి ఉన్నట్లేనని, పుస్తక పఠనమే మనిషిని పరిపూర్ణుడిగా తీర్చిదిద్దుతుందని అన్నారు. పుస్తకం రుచి తెలిసిన వారెవరూ పుస్తకాన్ని వదలలేరని, గొప్ప గొప్ప మహాత్ములందరూ పుస్తక పఠనం ద్వారానే గొప్పవారిగా తయారయ్యారని గుర్తు చేశారు. పుస్తక ప్రదర్శన ప్రాంగణంకు గద్దర్ పేరు, ప్రధాన వేదికకు ప్రముఖ సాహితీవేత్త రవ్వా శ్రీహరి పేరును పెట్టి వారిని స్మరించుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, కార్యదర్శి ఆర్.వాసు, ఫౌండర్ పి.రాజేశ్వరరావు, వివిధ పత్రికల సంపాదకులు కే.శ్రీనివాస్, సుధా భాస్కర్, శ్రీనివాసంరెడ్డి, వేణు, గద్దర్ కుమార్తె వెన్నెల, బుక్ ఫెయిర్ నిర్వాహకులు కే.చంద్రమోహన్, నారాయణరెడ్డి, యాకుబ్, జనార్ధన్, శోభన్‌బాబు, బాల్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్, ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకర్షించింది.



బుక్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న కూరెళ్ల విఠలాచార్య

# లాలూ భార్య రబ్రీదేవి, ఇద్దరు కుమార్తెలకు బెయిల్

**పాట్నా, ఫిబ్రవరి 9:** ఉద్యోగాల కుంభకోణంలో నిందితులయిన లాలూప్రసాద్‌యాదవ్‌భార్య బీహార్‌మాజీ సీఎం రబ్రీదేవి, ఆమె ఇద్దరు కుమార్తెలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. వీరు ముగ్గురుపై ఈడీ దాఖలుచేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు వారికి సమన్లుజారీచేసింది. కేసు విచారణకు రబ్రీదేవి, ఆమె కుమారెనత కోర్టుకు హాజరైన అనంతరం ఈపరిణామం చోటుచేసుకుంది. నిందితులు కోర్టుకు అందించిన బెయిల్ దరఖాస్తుపై సమాధానం దాఖలుచేయడానికి ఈడీ సమయం కోరడంతో కోర్టువారికి బెయిల్ మంజూరుచేసింది. విచారణసమయంలో నిందితులను అరెస్టుచేయనపుడు కస్టడీకి వారి అవసరమేమిటని కోర్టు ఈడీని ప్రశ్నించింది.



# మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ల బదలీల్లో పారదర్శకత పాటిస్తాం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ల (ఎంవీఐ) బదిలీల విషయంలో పారదర్శకత పాటిస్తామని రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సుదీర్ఘంగా ఒకే చోట పని చేస్తున్న వారికి బదిలీల్లో స్థాన చలనం తప్పదని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరికీ అన్యాయం చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నతాధికారుల అండతో కొంతమంది ఒకే చోట పాతుకుపోయారని ఆరోపించారు. అలాంటి అధికారులు లూప్‌లైన్‌లోకి వెళ్లక తప్పదని హెచ్చరించారు. రవాణా శాఖను అన్నివిధాలుగా సమర్థవంగా నడిపిస్తామని ఈ సందర్భంగా పొన్నం తెలిపారు.

# గ్యాస్ సిలిండర్‌లో అక్రమంగా గంజాయి తరలింపు

**పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుండి ఆగ్రాకు గ్యాస్ సిలిండర్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మేడ్చల్ పోలీసులు ఓఆర్ఆర్‌లో పట్టుకున్నట్లు డీసీపి నిఖితపంత్ తెలిపారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లో మేడ్చల్ జోన్ డీసీపి నిఖితపంత్, ఎస్ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్, మేడ్చల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, మేడ్చల్ సీఐ శివకుమార్‌లు వివరాలను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులు సంయుక్తంగా మేడ్చల్ ఓఆర్ఆర్ ఆక్సిజన్ పార్క్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రెండు కార్లను పరిశీలించగా ఓ కారు వెనకాల డిక్కిలో ఉన్న సీఎన్‌సీ ఖాళీ సిలిండర్ దర్శనమిచ్చింది. గ్యాస్ సిలిండర్లకు కనెక్షన్లు ఏమాత్రం లేకపోవడంతో అనుమానం వచ్చి క్షుణ్ణంగా పరిశీలించగా అందులో ప్యాకెట్లలో ఎండు గంజాయి దర్శనమిచ్చింది. దీంతో రెండు కార్లలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించగా కారులో లభించింది. సుమారు 65 కిలోల గంజాయి బయటపడింది.

## పాత కక్షలతో

# బూర్గంపహాడ్ మండలంలో దారుణహత్య

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం పరిధిలోని మోతెపట్టినగర్‌లో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. సారపకా గ్రామానికి చెందిన గజ్జల ప్రవీణ్‌కుమార్ అలియాస్ చిన గజ(23)కు అదే గ్రామానికి చెందిన గుమ్మడి సతీష్, అఖిల్, జేమ్స్, మౌలు లక్కీలకు గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. పాతకక్షల నేపథ్యంలో శుక్రవారం పథకం ప్రకారం ఆ నలుగురు వ్యక్తులు కలిసి మోతె పట్టీనగర్‌లో కాపు కాసి ప్రధాన సెంటర్‌లో కర్రలతో తలపై విచక్షణా రహితంగా దాడి చేయగా ప్రవీణ కుమార్ మృతిచెందాడు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఆఫ్ లైన్ టెండరు ప్రకటన
నిట్ నెం.01 to 16/PA to EE/MLG/2023-24, తేది: 06.02.2024
పనుల సంఖ్య: 16 పనులు. పనిపేరు: కల్వర్ట్‌లు & వంతెనల పెయింటింగ్ పని. మొత్తం ECV విలువ : 16.00 లక్షలు. టెండర్ షెడ్యూల్స్‌కు దరఖాస్తు స్వీకరణ తేది: 08.02.2024 సా.5.00గం. నుండి 15.02.2024 మ.3.30గం.కు. టెండర్లు తెరువు తేది: 15.02.2024 సా.4.00గం. టెండర్ షెడ్యూల్స్ EE (R&B) డివిజన్, మిర్యాలగూడలో 08.02.2024 సా.5.00గం. నుండి 15.02.2024 మ.3.30గం. వరకు అందుబాటులో ఉంటాయి. టెండర్ ప్రమరణ తేదీ నుండి (07) రోజులు టెండర్ చెల్లుబాటు కలిగి ఉంటుంది.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజన్, మిర్యాలగూడ.
DIPR.No. 2657-DP/CL/Advt/1/2023-24 తేదీ: 09.02.2024

ఓర్పు చేదుగా ఉంటుంది. కానీ దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# భారత 'రత్నాలు'

ఒక్క ఏడాదిలోనే ఐదుగురికి భారతరత్న పురస్కారాలనుప్రకటించి ప్రస్తుత ప్రభుత్వం తన బాధ్యతను గుర్తుచేసుకుంది. విభిన్నరంగాల్లో మహోన్నత సేవలందించిన మహనీయులకు ఇచ్చే అత్యుతన్నత పురస్కారాలుకొందరికి సకాలంలో అందినా మరికొందరికి ఆలశ్యంగా అయినా అందిందనే చెప్పాలి. లోహపురుష్, బిజెపి వ్యవస్థాపకుల్లో ఒకరయిన లాల్‌కృష్ణ అధ్వానితోపాటు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితాంతం కృషిచేసిన బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు తొలివిడతగా పురస్కారాలుప్రకటించిన కేంద్రం తాజాగా మరో ముగ్గురు మహనీయులకు ప్రకటించింది. వారే సంస్కరణల రూపశిల్పి మాజీప్రధాని పీవీ నరసింహారావు, ఆహారోత్పత్తుల్లో స్వయం సమృద్ధికి కృషిచేసిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మరొకరు కాగా కర్షకపక్షపాతిగా ఎనలేని సేవలందించిన ఐదో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌లను అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది. వ్యవసాయ రంగ సంస్కరణలపై ధీరోదాత్తుడిగాపోరాడిన లోక్‌దళ్‌నేతగా చరణ్‌సింగ్ పేరు పొందారు. ఆపద్ధర్మప్రధానిగా కూడా తనదైన ముద్రవేసుకుని తనజీవితాన్ని భావితరానికి స్ఫూర్తిగా నిలిపారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి హరిత విప్లవానికి ఆద్యునిగా గణుతికెక్కిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్. బెంగాల్‌కరవును కళ్లారా చూని చలించిపోయిన ఆయన ఆకలినుంచి దేశాన్ని రక్షించాలన్న ఏకైక లక్ష్యంతో వైద్యరంగంనుంచి వ్యవసాయ పరిశోధనలవైపు తనదృష్టిని మళ్లించి ఆహారధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడంలో అవిరళ కృషిచేసిన శాస్త్రజ్ఞుడు. ఆహార ఉత్పత్తుల్లో స్వయసమృద్ధిని భారత్ సాధించేందుకు విశేష కృషిచేసిన విజ్ఞానవేత్త స్వామినాథన్. వివిధరరంగాల్లో సమున్నతసేవలందించిన వీరికి అత్యున్నత పురస్కారంతో గౌరవించుకోవడం మన పాలకుల ప్రధాన బాధ్యత కర్తవ్యం కూడా. వీరందరిలోను మనకు పీవీ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయనే చెప్పాలి. సంక్షోభం ఊబిలో కూరుకుపోతున్న భారతావనికి కొత్త రెక్కలు తొడిగి సంస్కరణల శరవేగంగా అమలుచేసి ప్రపంచ వ్యాప్తంగా భారత కీర్తిపతాకను ఎగురవేసిన వ్యక్తికి ఆలశ్యంగా అయినా భారత ప్రభుత్వం స్పందించింది. మహోన్నత రాజకీయ కోవిదుడికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించి తన గౌరవాన్ని ఇప్పటికయినా చాటుకుంది. వాస్తవానికి ఏనాడో రావాల్సిన భారతరత్న పివి నరసింహారావుకు ఆలశ్యంగానే అందిందని చెప్పాలి. అంతర్గత భద్రతనుంచి ఆర్థికరంగం, భారత విదేశాంగ విధానం వరకూ అన్నింటిపైనా తనదైన ముద్రవేసిన తెలుగు బిడ్డ రాజకీయ కోవిదుడు, సాహిత్యాభిమాని, బహుముఖ ప్రజ్ఞాకోవిదుడుగా పీవీ గణుతికెక్కిన సంగతి తెలియనిది కాదు. ప్రధాని పదవిని చేపట్టిన తొలి దక్షిణాది ఏకైక తెలుగు వ్యక్తిగా నరసింహారావు ఘనతను సాధించారు. నెహ్రూగాంధీయేతర నేతగా కాంగ్రెస్‌నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలివ్యక్తి అందులోనూ తెలంగాణకు చెందిన మహనీయుడు పీవీ కావడం విశేషం. దేశాన్ని ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేసిన వ్యక్తి మన పీవీ. ప్రపంచంలోనే అత్యంత అప్పులున్న మూడో దేశంగా నిలిచిన భారత్‌ను ఆదుకునేందుకు ఆసమయంలో ప్రధాని అయిన పీవీ నాటి ఆర్థిక మంత్రి మన్మోహన్‌ను తోడుగాచేసుకుని సంస్కరణలను పరుగులుపెట్టించారు. లైసెన్స్‌రాజ్‌ను బ్రేక్‌చేసి విశ్వవిపణికి భారత్‌ను అనుసంధానం చేసారు. 92నాటికి ఆర్థికసంక్షోభం అదుపుచేసి తాను పదవినుంచి దిగిపోయేనాటికి జిడిపి వృద్ధిని 7.6 శాతానికి చేర్చిన ఆర్థికరంగ నిపుణుడు పీవి అని చెప్పుకోవాల్సిందే. సంస్కరణల దార్శనికత, ధైర్యం పీవి చూపించడంవల్లనే భారత్ ఒడ్డునపడిందని అప్పటి విదేశీ రంగ నిపుణులుసైతం అంగీకరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలుచేపట్టేనాటికి భారత స్థూల దేశీయోత్పత్తి విలువ 26వేల కోట్ల డాలర్లు అయితే 2021నాటికి సుమారు మూడులక్షలకోట్ల డాలర్లకు పెరిగింది. యుపిఎ పాలనలో అమలుకు వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి రూపశిల్పి మన పీవీ వల్లనే పదేళ్ల తర్వాత అయినా ఆస్కీం అమలుకు వచ్చింది. విదేశాంగ విధానం లో తూర్పువైపుచూపు విధానానికి మన పీవీయే ప్రాణం పోసారు. అంతర్గత భద్రతకు పెనుసవాళ్లు ఎదురవుతున్న తరుణంలో జమ్ముకాశ్మీర్‌లో శాంతిభద్రతలు, ఈశాన్య రాష్ట్రాల్లో సామరస్య వాతావరణానికి పీవీ విశేష కృషి చేసారని నిస్సందేహంగా చెప్పాలి. సంస్కరణలతో భారత్ అభివృద్ధిని పరుగులు పెట్టించినా తర్వాత వచ్చిన ఎన్నికల్లో పరాజయంచూసి విదేశాలు సైతం విస్తుపోయాయి. పీవీ వల్ల జరిగినమేలును భారత ఓటర్లు విస్మరించారని విదేశీ దౌత్యనిపుణులుసైతం ఆనాడుచేసిన వ్యాఖ్యలు పీవీ దౌత్యనీతికి నిదర్శనంగా నిలుస్తాయి. పదవినుంచి దిగిపోయిన తర్వాత వెంటాడిన కేసుల్లో తన తరపు వాదించిన న్యాయవాదులకు చెల్లించేందుకు తనసొంత ఇంటిని సైతం అమ్మకానికి పెట్టి చిత్తశుద్ధి,నిజాయితీని నిరూపించుకున్నారు. మహానుభావులు ఎందరో చెప్పినట్లు రాజకీయ వ్యవస్థకన్నా దేశం గొప్పదని విశ్వసించే దేశభక్తుడయిన రాజకీయ వేత్త పీవీ మనవాడు కావడం మనకెంతో గర్వకారణం. అటు ఆర్థికవ్యవస్థను చక్కదిద్దిన నిపుణుడిగాను, ఎలాంటి సవాళ్లను అయినా సరే ఎదురొడ్డి నిలబడి సుస్థిర ప్రభుత్వాన్ని నడిపించిన మహనీయుడిగా పీవీ పేరు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందనడంలో సందేహంలేదు. భారతప్రభుత్వ అత్యున్నత పురస్కారం'భారతరత్న'కు పీవీ అర్హుడని చెప్పడంకంటే పీవీకి భారతరత్న ప్రధానంతో ఆ పురస్కారానికే గౌరవం వచ్చిందని భావించాలి.

జీవితం జీవించదగ్గది అని విశ్వసించండి. మీ నమ్మకం ఆ నిజాన్ని సృష్టించడంలో మీకు సహాయపడుతుంది.



విలియం జేమ్స్

ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను నిర్ణయించేది అతడి ఆదాయానికీ, ఖర్చుకీ మధ్య ఉన్న వ్యత్యాసం మాత్రమే.



డేనియల్

# అప్పుల సాగులో అన్నీ తిప్పలే!

**నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆ కోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇంతపెద్ద జనాభాకు కావలసిన ఆహార పంటలు వారి 'చెమట' పుణ్యమేననేది విస్మరించరాదు.**

'తల్లిగర్భం నుండి ధనం తేడెవ్వడు, వెళ్లిపోయేనాడు వెంటరాదు, లక్షాధికారైనా లవణమన్నమేకానీ మెరుగు బంగారం మింగబోడు, విత్తమార్జన చేసి విర్రవీగుటే కానీ కూడబెట్టిన సొమ్ము కుడువబోడు, పొందుగా మరుగైన భూమిలోపల పెట్టి దానధర్మంలేక దాచిదాచి తుదకు దొంగలకు ఇత్తురో, దొరలకవునో తేనేజుంటీగలీయ్యవా తెరువరులకు..' అని నర్సింహ్మశతకకారుడు ఏనాడోచెప్పాడు. ఇందులోని పరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ సంపాదన ఆరాటంలో మంచి, చెడులు, నీతి నియమాలు అన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడం లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో, ఎవరిలో ఉన్నదో సామాన్యులకు అర్థంకావడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది మంది రైతులపై ఈ భారం పడుతున్నది. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులుదాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ,మరొకపక్క తోటిమనిషి చేస్తున్న దోపిడీతో రైతు కుదేలైపోతున్నాడు. విత్తే దగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు లోనవుతున్నాడు. మరో జీవనోపాధిలేక, రాక, ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాల బాటపట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాలబాట పట్టారు. కరోనా ఉధృతసమయంలో ఎన్నికోట్ల మంది వ్యవసాయ కూలీలు, రైతులు వలసవెళ్లారో బయటపడింది. మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. అతివృష్టి, అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు. అలాని పాలకులు వ్యవసాయంపట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఇంత చేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు

దామెర్ల సాయిబాబ

ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు?అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళుతున్నట్లు కన్పించదు. అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రుణమాఫీ హామీ ఒక రాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీ ఇచ్చినా సకాలంలో చేయకపోవడంతో వడ్డీలకు వడ్డీలు పెరిగి ఉపయోగం లేకుండాపోతున్నది. ఇంకొకపక్క ఈ రుణమాఫీ

## ఒక్క మాట

ఆశతో రుణాలు చెల్లించకుండా వేచి చూడడంతో రైతులకు అది గుదిబండలా తయారవుతున్నది. మళ్లీ కొత్తగా అప్పులు పుట్టడంలేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారుల వద్దకు పోని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయం చెప్పాల్సిన పనిలేదు. నలభైశాతం మందికిపైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పులభిస్తుండగా పదిహేనుశాతం నుంచిముప్పై శాతంవరకు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. అప్పటికాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయం చేయకుండా ప్రైవేట్ అప్పులపై మారిటోరియం విధించడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులకు రుణసహాయం అందించడం కోసమే ఏర్పాటు చేసిన సహకార రంగం రాజకీయజోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒక ఎత్తైతే వ్యవసాయరంగాన్ని నకిలీ,నాసిరకం విత్తనాలు సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేరే చెప్పక్కర్లేదు. ఆ పరిణామాలు లోకంపోకడ తెలియని అమాయక బక్క రైతులపై పడుతున్నది. వ్యవసాయానికిమూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. ఆ విత్తనాల్లో కల్తీ జరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తల తాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి పెట్టుబడి పెట్టి నెలల తరబడి ఇంటిల్లపాది కాయకష్టం చేసి నోటికందుతున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆయన కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏంచేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థంకాదు. పంటకోసం చేసిన అప్పులు ఎలాతీర్చాలో ఆలోచనలకు అందని పరిస్థితి. ఇంకోపక్క అప్పుల ముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకొని నిలబడలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గిట్టుబాటుధర కూడా పెద్ద సమస్యే. ఈ ఆటుపోట్లను అన్నింటిని తట్టుకొని పంటలు చేతికి వచ్చినతర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల గగనమైపోతున్నది. రైతుల సంక్షేమం కోసమే ఏర్పాటైన మార్కెట్ కమిటీల్లో అధికశాతం దళారుల ప్రయోజనాలనే కాపాడుతున్నాయి. ఇక ఇవన్నీ ఒక ఎత్తైతే గత మూడు,నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది,పదకొండు శాతానికి మించిలేదు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్‌వంటి సేవలపరంగా ఎంతటి అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్రపెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభైశాతం ఉన్న ప్రజలమీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాల్లో, పట్టణాల్లో లక్షిృపతుల సంఖ్యఎంత పెరిగిపోతున్నదో గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పదిరెట్లుగా పెరుగుతున్నది. ఇక పొరుగునున్నచైనా, తైవాన్,కొరియా, జపాన్‌వంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలద్వారా పంటల దిగుబడి పెంచడమేకాక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు అడుగులువేస్తుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలు దాదాపు మూలకుపెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుపుచ్చుతున్నారు. పెరిగిన అవసరాలకు, వాతారణ పరిస్థితులను తట్టుకునే విధంగా కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్యంలో ఆధునీకరణలేదు. ఎరువులు, పురుగుల మందులు ఉపయోగించడంలో మెలుకువలు కనిపెట్టడంలేదు. అవసరం మేరకు గోడౌన్‌లుకానీ, శీతలగిడ్డంగులు కానీలేవు. అన్నింటికంటే ముఖ్యంగా ఏ సమయంలో ఏ పంటకు గిరాకీ ఉంటుందో, గిట్టుబాటు ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాంగంలేదు. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చుపెరిగి,రాబడి తగ్గి అప్పుల పాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామ స్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్యఫలాలు అందినట్లని మహాత్ముడుచేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆకోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఒక్కఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సినబాధ్యత అందరిపైఉంది. ఇంతపెద్ద జనాభాకు కావలసిన ఆహార పంటలు వారి 'చెమట' పుణ్యమేననేది విస్మరించరాదు. •

# మాల్‌దీవులపై చైనా పెత్తనం!

మాల్ దీవుల అధ్యక్షుడు మయుజ్జ భారత్ పట్ల వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్నారు. గతంలో భారత్‌తో స్నేహపూరితవిధానం అవలంబించిన అధ్యక్షులకు మయుజ్జ పూర్తి తిరోగమన సిద్ధాంతాన్ని ప్రదర్శిస్తున్నారు. భారత్ చేసిన సాయం విస్మరించింది. మాల్ దీవ్స్‌కు రాడర్ స్టేషన్స్, నిఘా విమానాల వ్యవస్థను అందించిందే భారత్. ఇవి దీవులకు అత్యంత అవసరమైనవి. దీవుల అభివృద్ధికి,అక్కడ ఉన్న సైన్యబృందానికి, భారత్ సైన్యాలు సాంకేతిక సహాయాన్ని, రక్షణను అందిస్తున్నాయి. అటువంటి నైపుణ్యభారత్ సైన్యాన్ని దశలవారీగా వెనక్కు వెళ్లాలి అని హుకుం జారీ చేసి తన అయిష్టతను వెల్లడించాడు. గతంలో ఏ అధ్యక్షుడు ఈవిధంగా వ్యవహరించలేదు. మయుజ్జ భారత్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో, దీని వెనుక ఎవరు ఉన్నారో భారత్‌కు అవగతం అయింది. లక్షదీవులను భారత్ ప్రధాని నరేంద్రమోడీ సందర్శించి, లక్షదీవుల అందాన్ని, అక్కడి దీవుల సముదాయాన్ని కొనియాడుతూ భారత్ పర్యాటకులకు ఓ సందేశం ఇచ్చారు. లక్ష దీవులు భారత్‌లో అత్యంత సుందర దీవులని, మాల్ దీవుల కంటే

కనుమ ఎల్లారెడ్డి

ఉన్నతమైనవి, లక్షదీవులను ప్రతివారు సందర్శించాలని అంటే అదేదో పెద్ద నెపం అన్న ధోరణిలో మాల్‌దీవులకు గండిపడుతుందని, పర్యాటకులు రారు అని మాల్దీవుల మంత్రులుభారత ప్రధానిని అనుచితంగా విమర్శించారు. ఈ విమర్శను భారత్ పౌరులు సహించలేకపోయారు. 'మా దేశం,మా దీవులు, మా అందం' అని లక్షదీవులను పొగిడితే వారికి వచ్చిన నష్టం ఏమిటో,దీనికి తగిన మూల్యమే మాల్ దీవులు చెల్లించుకున్నాయి. భారత్ ప్రధానిని విమర్శించినందుకు భారత్ పౌరులు మాల్ దీవుల పట్ల అయిష్టతను పెంచుకున్నారు. వారికి పర్యాటక ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. అందు నిమిత్తమే మయుజ్జ ప్రభుత్వం భారత్ పట్ల ఎప్పుడూ లేని విధంగా ప్రవర్తించింది. ఈదిశలోనే ఆయన చైనా సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనాపట్ల స్నేహాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ఈవిషయంపై అక్కడి పార్లమెంట్‌లో కూడా మయుజ్జా పైన విమర్శలు చేశారు. అందుకు మయుజ్జా తగ్గక మా భూభాగంలో ఉన్న భారత్ సైన్యలు పూర్తిగా మే10వ తేదీ నాటికి వెళ్లాలి అని చెప్పడం, మా దేశ సార్వభౌమత్వాన్ని రక్షించుకునే సామర్థ్యం మాకు ఉంది అని ప్రకటించడం అందుకు ఇతర దేశాలతో దౌత్యచర్చలు జరుపుతున్నామని ప్రకటించారు. మాల్‌దీవులలో అక్కడి రక్షణ వ్యవస్థకు భంగం కలగరాదు అనేవిషయంపైన మాల్‌దీవులు కోరితేనే భారత్ సైన్యం అక్కడఉంది కాని వాటిపై అధికారం చెలాయించాలి అనే కోరిక భారత్‌కు ఏనాడూ లేదు. అయితే భారత్‌ను దూరం చేసుకోవడంఅక్కడి ప్రధానపార్టీలకు ఇష్టంలేదు. భారత్ మాకు అత్యంత విశ్వనీయ దేశం అని అక్కడి పార్టీల భావన. చైనా ప్రలోభాలకు మయుజ్జా పడ్డారని ఆపార్టీలు విమర్శించాయి. మయుజ్జా చైనాకు అనుకూలంగానే ఉన్నారు. అందుకే భారత్‌సైన్యం వెనక్కివెళ్లాలని ప్రకటించడం వెనుక చైనాహస్తం ఉందని తెలుస్తోంది. ఇటీవల మయుజ్జా ప్రసంగాన్ని కూడా రెండు ప్రధాన ప్రతిపక్షపార్టీలు బహిష్కరించాయి. మా దేశంలో ఎవరి పెత్తనం ఉండదు అని మయుజ్జా ప్రకటించడం చైనాను చూసుకొనే. భారత్ చేసిన సాయాన్ని మయుజ్జా మరిచారు. •

# ప్రజావాక్కు



## మద్యాన్ని నిషేధించాలి

హైదరాబాద్ సహా పలునగరాల్లో,కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనవాసాలు, పాఠశాలలు, కళాశాలలుఉన్నచోట వైన్స్ షాపులు,బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంత మంది వ్యాపారులు పట్టించుకోకుండా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మద్యం దుకాణాలు ఉండడంవల్ల అక్కడ గొడవలు, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి అధికశాతం రాబడిమద్యం ద్వారానే కొన్ని వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో వీటినుంచి వచ్చే ఆదాయం మరింత పెరుగుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కొంత మంది సంబంధిత అధికారులుజనవాసాలున్నచోట మద్యందుకాణాలు ఏర్పాటుచేసి వ్యాపారంచేసే వారిపైచర్యలు తీసుకోవడం లేదు.

-ఇట్టబోయిన రాజు, కొండాపూర్

## మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలి

దేశవ్యాప్తంగా,రాష్ట్రవ్యాప్తంగాఎందరో మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం మన సాంప్రదాయం. ఈవేడుకలు ప్రభుత్వసంస్థలు,పాఠశాలలు,పోలీసు స్టేషన్లు, వివిధశాఖపరమైన కార్యాలయాల్లో కూడా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. మరీ పూర్తిస్థాయిలోఅన్ని కార్యాలయాల్లో ఆ మహనీయుల చిత్రపటాలులేవు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో తండాలు, గ్రామాలు పంచాయతీలుగా కొన్ని మండలాలుగా, మరికొన్ని పట్టణాలు రెవెన్యూ డివిజన్‌లు ఏర్పడ్డాయి. నూతనంగా ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగా దేశ,రాష్ట్ర నాయకులచిత్రపటాలుఏర్పాటు చేసేలాచర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణరాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో వెల్లడించింది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-జి.యామిని, ములుగు జిల్లా

## పేదరికం తగ్గిందా?

పేదరికం నిజంగా తగ్గిందా అని అనిపిస్తుంది. ప్రపంచ ఆకలి సూచిలో 111వస్థానంలో ఉన్నది అంటే పేదరికం తగ్గినట్టేనా? దేశంలో 47శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతుంటే దేశంలో పేదరికం తగ్గినట్టేనా?దేశంలో పేదరికం తగ్గింది అని చెప్పడానికి అనుసరించిన ప్రామాణికాలు ఏమిటి అనేది స్పష్టత లేకుండా పేదరికం తగ్గింది అనుకుందామా? దేశంలో మానవ వనరుల అభివృద్ధి జరగకుండా పేదరికం ఎలా తగ్గుతుంది? దేశంలో వినియోగ వ్యయాల సర్వేలు జరపకుండానే పేదరికం తగ్గిందని చెబుతామా? దేశంలో నిజంగా పేదరికం తగ్గితే సికిల్‌సైకిల్ మిషన్ ఎందుకు ప్రారంభం చేయాల్సి వచ్చిందనేది పెద్ద ప్రశ్న. కాబట్టి మానవ వనరుల అభివృద్ధిని ఆధారంగా మాత్రమే పేదరిక అంచనాలు కట్టాలి.

-భారత అవినాష్, జనగామ

## క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం, కుశాగ్రబుద్ధిని పెంపొందించడానికి పాఠశాలల్లో ఆటవిడుపు దోహదపడాలి. కానీ మనదేశంలో ప్రస్తుతమున్న విద్యావ్యవస్థలో ఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరుగవుతూవస్తున్నాయి. ఇందుకు సంబంధించిన తగిన వసతుల కల్పనే ప్రధాన సమస్యగా మారింది. ఇటీవలే నిర్వహించిన అఖిల భారత పాఠశాల విద్యా సర్వే ప్రకారం మనదేశంలో 62 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాలు లేవు. అలాగే 52 శాతానికిపైగా ప్రైవేట్ స్కూళ్లలోను ఇదే దుస్థితి నెలకొంది. 2009 నాటి విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో విద్యార్థులందరూ ఆడుకోవడానికి ఆటస్థలాలు ఉండితీరాలి. అలాగే అవసరమైన క్రీడా పరికరాలను అందచేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## డాక్టరేట్లను గౌరవించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జన్మదినోత్సవం సందర్భంగా 14 ఏప్రిల్2024వ తేదీన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంబేద్కర్‌గారి స్ఫూర్తితో ఉన్నత విద్యలను అభ్యసించిన రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పట్టా పొందిన పరిశోధకులను సన్మానించాలి. ప్రశంస పత్రాలు ఇవ్వాలి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఫీజుల నియంత్రణకు దారేది?



మోటె చిరంజీవి

కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల కట్టడిపై ప్రభుత్వం మాట కూడా ఎత్తడం లేదు. దీంతో ఫీజులు మళ్లీ ఎలా పెంచుతారో అంటూ తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 10,700 వరకు కార్పొరేట్ ప్రైవేటు స్కూల్స్ ఉండగా, వీటిలో 32 లక్షల మంది చదువుతున్నారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కొంత తక్కువగానే ఉండగా మిగిలిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో మాత్రం భారీగానే వసూలు చేస్తున్నారు. ఒక్కో స్కూల్లో క్లాసును బట్టిరూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తుంది. నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి. కొత్త విద్యాసంవత్సరం ఆరంభమైందంటే దోపిడి మొదలవుతుంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని,యూనిఫామ్‌కు సపరేట్ అని,ఐఐటి పౌండేషన్ అయితే సపరేట్, బస్సుఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారుపాఠశాలల యాజమాన్యాలు. తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యాసంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగామారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరతీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతికూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేలనుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలుచేస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్‌అంటూ మరికొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి,వెనక్కి వెళ్లలేక చేర్పించే సాహసం చేయలేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండాపోయింది. వీటిని నిరోధించాల్సినఅవసరం విద్యాశాఖ పర్యవేక్షణలో లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలకు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై ప్రభుత్వనిబంధనలు,విద్యా హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్ -6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్-11




ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలుచేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులోపెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వనిబంధనల ప్రకారంటీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారివివరాలు,విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్ బోర్డ్‌లో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ -12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25% సీట్లను ఎస్సీ,ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్. లేదా బి.ఈడీ అర్హత ఉండాలి. ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డీఎడ్ లేదా బిఈడీ అర్హత ఉండి టెట్‌లో అర్హతసాధించి ఉండాలి. విద్యా ర్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లను, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పని సరిగాఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు, గ్రామీణ ఇతర ప్రాంతాల్లో2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతిపాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసి ఇస్తే జరిమానా ఉంటుంది. మీ అమ్మ,నాన్న ఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యజమాన్యానికి భారీఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతి లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరునెలల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రత పారిశుద్ధ్యం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతిగది ఉండాలి. మరుగుదొడ్లు, స్నానాల గదిలో టవలు, సబ్బులు ఉంచి, పరిశుభ్రత చర్యలు పాటించాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రంపొందాలి. ప్లేస్కూలు రోజుకు మూడునుంచి నాలుగు గంటల్లోపు మాత్రమే నిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆటవస్తువుతోనే బోధనఉండాలి. పిల్లల్లకు గాయాలైనట్లయితే ప్రథమ చికిత్స కిట్టు, చిన్నపిల్లలకు అవసరమైనటువంటి మందు అందుబాటులో ఉండాలి. వైద్య నిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. ప్రవేశపత్రము, హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకు ఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్లేస్కూల్‌కు తప్పనిసరిగా ప్లే స్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50% తల్లులు, 25%ఉపాధ్యాయులు,25% తండ్రులుండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి. ప్రతినెల సమావేశం ఏర్పాటుచేసి వివరాలను నమోదుచేయాలి. పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని మాత్రమేఇవ్వాలి. ఇటువంటి నిబంధనలు చాలాస్కూళ్లు పాటించకుండానడుపుతూ ఉన్నాయి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలలపైన కఠినచర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దుచేసే విధంగాచర్యలు చేపట్టాలి. అప్పుడే ఫీజుల నియంత్రణ ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది. •

# హరిత భగీరథుడు స్వామినాథన్

## 'భారతరత్న'తో గౌరవించిన కేంద్రప్రభుత్వం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** హరిత విప్లవంతో భారత వ్యవసాయ రంగం ముఖచిత్రాన్ని మార్చేసిన ఎం.ఎస్.స్వామినాథన్‌కు తాజాగా కేంద్రప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. తినే ప్రతి గింజపై మన పేరు ఉంటుందంటారు. భారతీయులకు దాన్ని సార్థకం చేసిపెట్టిన వ్యక్తి దివంగత ఎం.ఎస్. స్వామినాథన్. మన దేశ వ్యవసాయ రంగంలో ఆయన పెనుమార్పులు తీసుకొచ్చిన భగీరథుడు. ఈరోజు ధాన్యం నిల్వల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించి ఇతర దేశాలకు ఆహారోత్పత్తులను ఎగుమతి చేస్తుందంటే దానికి కారణం.. ఆయన చేసిన పరిశోధనలు, తీసుకొచ్చిన మార్పులే. హరిత విప్లవంతో భారత పంట పొలాల ముఖచిత్రం మార్చేశారు. పాడిపంటలే దేశ ప్రగతికి నిజమైన గీటురాళ్లని నమ్మారు. అందుకే.. ఆయనను భారత హరిత విప్లవ పితామహుడని ఈ దేశం గొప్పగా కీర్తించుకుంటుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారంతో గౌరవించింది.

**ఆకలితో ఎవరూ చనిపోకూడదని..** మాన్‌కొంబు సాంబశివన్ స్వామినాథన్ తమిళనాడులోని కుంభకోణంలో 1925 ఆగస్టు 7న జన్మించారు. అతనికి 15 యేళ్లు నిండకముందే తండ్రి చనిపోవడంతో అప్పటికే కుటుంబం నిర్వహిస్తున్న ఆస్పత్రిని చూసుకొనేందుకు వైద్యవిద్య చదవాల్సి వచ్చింది. కానీ, విద్యార్థిగా బెంగాల్‌లో దారుణక్షామాన్ని చూపిన స్వామినాథన్, ఆకలితో ఎవరూ చనిపోయే పరిస్థితి ఉండకూడదని తపించారు. తాను వైద్య వృత్తిని చేపట్టబోనని కుటుంబానికి తేల్చి చెప్పి కోయంబత్తూరులోని మద్రాసు అగ్రికల్చర్ కాలేజీలో చేరారు.

**ఐపిఎస్ వద్దనుకొని..** 1944లో మొదలైన స్వామినాథన్ వ్యవసాయ విద్యా ప్రస్థానం-జెనెటిక్స్‌లోని, పంటలు, దిగుబడుల మెరుగుదలవైపు సాగింది. చీడపీడలను తట్టుకొని ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలను తయారుచేస్తే రైతులకే కాకుండా యావత్ మానవాళికి మేలు జరుగుతుందనే తపనతో ఆయన అడుగులు వేశారు. పిజి పూర్తయ్యాక యుపిఎస్సీ పరీక్షలో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. కానీ, ఫెలోషిప్‌పై హాలెండ్‌లో వ్యవసాయ విద్యలో ఉన్నత చదువుకు అవకాశం రావడంతో అటువైపే మొగ్గు చూపారు. బంగాళదుంప జన్యు పరిణామంపై పరిశోధన చేశారు. తర్వాత అమెరికాకు వెళ్లి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ చేశారు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ అక్కడే మంచి జీతంపై అధ్యాపక పోస్టు ఆఫర్ చేసినా తిరస్కరించారు. 1954లో కటక్‌లోని 'కేంద్ర వరి పరిశోధన సంస్థ'లో చేరి, తర్వాత భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థకు మారారు.

**అలా హరిత విప్లవానికి బీజం..** స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో యేటా 60 లక్షల టన్నుల గోధుమలు మాత్రమే పండేవి. విదేశాల నుంచి సరకు వస్తేగానీ పొట్ట నిండని పరిస్థితి. అమెరికా నుంచి గోధుమలను భారీగా దిగుమతి చేసుకునేవాళ్లం. 1960ల ఆరంభంలోనూ దేశంలో గోధుమల ఉత్పత్తి కోటి టన్నులు మాత్రమే. వరి దిగుబడి మరింత తక్కువ. 1966లో కరవు కారణంగా కోటి టన్నుల గోధుమల్ని అమెరికా నుంచి తెప్పించుకున్నాం. ఈ నేపథ్యంలో భారత వ్యవసాయ రంగముఖ చిత్రాన్ని మార్చాలని స్వామినాథన్ నడుం బిగించడంతో హరిత విప్లవానికి బీజం పడింది. అధిక దిగుబడినిచ్చే వంగడాల తయారీ,ట్రాక్టర్ల వంటి ఆధునిక పరికరాల వాడకం, సాగునీటి సదుపాయాలు మెరుగుపరచటం, ఎరువులు, పురుగు మందుల వాడకం, సాగు విస్తీర్ణం పెంచటం ఈ హరిత విప్లవంలో ప్రధానాంశాలు. 1967-68, 1977-78 మధ్య పరిస్థితిలో భారీ మార్పు మొదలైంది. భారత సంప్రదాయ వంగడాలు ఏపుగా, సన్నగా పెరిగి గాలికి వాలిపోయేవి. కాస్త తక్కువ ఎత్తుతో దృఢంగా నిలిచి ఎక్కువ దిగుబడినిచ్చే వరి వంగడాలపై స్వామినాథన్ బృందం చేసిన పరిశోధనలు కొంతమేరకు సత్ఫలితాలనివ్వడంతో రెట్టించిన ఉత్సాహంతో గోధుమలపై దృష్టి సారించారు. వరి, గోధుమ తదితర పంటలపై స్వామినాథన్ జరిపిన విశేష కృషితో దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి హరిత విప్లవాన్ని సాధించింది. ఈ క్రమంలో స్వామినాథన్‌కు అమెరికన్ వ్యవసాయ శాస్త్రవేత్త ఒర్‌విలె వోగెల్ పరిచమయ్యారు. ఆయన అప్పటికే ఓ మరుగుజ్జు గోధుమ వంగడాన్ని అభివృద్ధి చేశారు. కానీ తన వంగడం భారత వాతావరణ పరిస్థితుల్లో పని చేయకపోవచ్చంటూనే, అప్పటికే మెక్సికోలో ఇలాంటి గోధుమ వంగడాలను రూపొందించిన నార్మన్ బోర్లాగ్‌ను సంప్రదించాలని స్వామినాథన్‌కు సలహా ఇచ్చారు. ఆ విత్తనాలు భారత్ వాతావరణానికి కూడా సరిపోయేలా ఉండటంతో స్వామినాథన్ బోర్లాగ్‌ను కలిసి పరిస్థితి వివరించారు. బోర్లాగ్ తాను తయారుచేసిన వంగడాలను ఇవ్వడమే కాకుండా భారత్‌కు వచ్చేందుకు అంగీకరించారు. అలా 1963లో నార్మన్ బోర్లాగ్ (ఈయనకు 1970లో నోబెల్ బహుమతి లభించింది) తయారుచేసిన పొట్టి గోధుమ వంగడాలను భారత్‌లో తయారుచేయడం మొదలుపెట్టారు. ఆ పరిశోధన ప్రయత్నాలు ఫలించి హెక్టారుకు నాలుగున్నర టన్నుల దిగుబడి వచ్చింది. 1960కి ముందు హెక్టారుకు 2 టన్నులున్న వరి దిగుబడి సైతం రెట్టింపైంది. హరిత విప్లవ పితామహుడిగా స్వామినాథన్ పేరు మారుమోగింది.

# తెలంగాణ ముద్దుబిడ్డ..దేశానికి దిక్సూచి

## అపర చాణక్యుడు పివికి అత్యున్నత గౌరవం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9:** బహుబాషాకోవిదుడు, అపంమేధావి,రాజనీతిజ్ఞుడుగా పేరొందిన దివంగత ప్రధాని పీవీ నరసింహారావుకు భారతప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించి తన గౌరవాన్ని చాటుకుంది. పతనం అయిపోతున్న ఆర్థిక వ్యవస్థకు జీవంపోసిన ఆర్థికవేత్త పీవీ. కొన ఊపిరితో ఉన్న ఆర్థికవ్యవస్థకు ప్రాణం పోసారు. ఇక రాజకీయాలనుంచి వైదొలుగుతామనుకుంటున్న తరుణంలో ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో నాటి కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పీవీ అనేక కీలక చట్టాలు తెచ్చారు. సంజీవరెడ్డి మంత్రివర్గంలో న్యాయశాఖమంత్రిగాను, ఆరోగ్యమంత్రిగా ప్రైవేటు ప్రాక్టీసుపై వేటు వేయడంలోను, దేవాదాయ మంత్రిగా కొత్తచట్టం తీసుకురావడం, విద్యామంత్రిగా ఆదర్శ ప్రభుత్వ పాఠశాలల నెలకొల్పడానికి శ్రీకారంచుట్టిన తెలుగువాడు మన పీవీయే. రాజీవ్ హత్యతర్వాత సంక్షోభంలో చిక్కుకున్న కాంగ్రెస్‌ను ఒడ్డున పడేయడంతో పాటు, ఆర్థికసంక్షోభంనుంచి భారత్‌ను గట్టెక్కించిన వ్యక్తిగా పీవీ మన్ననలు పొందారు. లైసెన్స్‌రాజ్‌ను రద్దుచేసి సరళీకృత ఆర్థిక సంస్కరణలు అమలుకు తెచ్చారు. ఐదేళ్లలోనే పీవీ దిద్దిన సంస్కరణల ఒరవడి కేంద్రంలో ఎవరు అధికారానికి వచ్చినా మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ప్రధానిగా పివి నరసింహారావు పగ్గాలు చేపట్టే నాటికిద్రవ్యోల్బణం జీడిపిలో తొమినమదిశాతం, 16శాతానికి ఎగబాకింది. అంతర్జాతీయంగా భారత పరపతి రేటింగ్ అథోగతికి చేరింది. పంజాబ్, జమ్ముకాశ్మీర్, ఈశాన్యంలో ఉగ్రవాదం రెచ్చిపోతోంది. దేశమంతా మందిర్ మసీదు ఘర్షణలు, దిగుమతుల చెల్లింపులకు సైతం దిగాలుగా ఉండేది. 1991లో 27 వేల కోట్లడాలర్లుగా ఉన్న భారత జీడీపీ నేడు సుమారుగా 272.41 లక్షలకోట్లరూపాయలకు చేరిందంటే వాటికిముందు ప్రధానిగా పీవీ, ఆర్థికమంత్రిగా మన్మోహన్‌సింగ్‌లు చేపట్టిన సంస్కరణలే. పంజాబ్, కాశ్మీర్‌లలో ఎన్నికల నిర్వహణతో ఉగ్రవాదానికి చెక్‌పెట్టిన చాణక్యుడుగా పేరుపొందారు. భారత్‌ను అణుసంపన్నన రాజ్యంగా తీర్చిదిద్దిన మహనీయుడు, తూర్పువైపు చూపువిధానంతో తూర్పుప్రాంత దేశాలకు వాకిలి తెరిచి కొత్తమిత్రులను సాధించారు. 1991 జూన్ 21న ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఎదురయిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్న రాజకీయకోవిదుడు మన పీవీ. ఆర్థికవ్యవస్థను గాడినపెట్టేందుకు ఆనాటి ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌తోకలిసి రూపాయి విలువలను రెండుదఫాలుగా తగ్గించారు. తొలిసారి తొమినమదిశాతం రెండురోజుల తర్వాత మరో 11శాతం విలువలు కుదించారు. ఎగుమతులు చౌకగా మారి అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీని తట్టుకుని నిలదొక్కుకునే స్థాయికి రూపాయి వచ్చింది. అలాగే ఆర్బీఐలో ఉన్న పసిడి నిల్వలను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద తాకట్టుపెట్టి 400 మిలియన్ డాలర్ల రుణం తీసుకున్నారు. అప్పటికే ఎస్బీఐ 20 టన్నుల బంగారాన్ని యూనియన్‌బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌కు విక్రయించి 200 మిలియన్ డాలర్లు సేకరించింది. దేశంలో పరిశ్రమలు పుట్టుకువచ్చేందుకుగాను మార్పులు తెచ్చింది. మోనోపాలిస్ అండ్‌రిస్ట్రిక్టివ్ ట్రేడ్‌ప్రాక్టీస్ చట్టంలో మార్పులు తెచ్చింది. వ్యాపారాల పునర్ వ్యవస్థీకరణ విలీనం కలయికలను సులభతరం చేసింది. జాతీయభద్రత మినహా ఇతరత్రా అంశాల్లో ప్రభుత్వ సంస్థల ఏకఛ్ఛత్రాధిపత్యాన్ని తొలగించింది. వీటిలో 51శాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు ఆటోమేటిక్ విధానంలోకి తెచినచంది. 18రంగాల పరిశ్రమలుమినహా ఇతరత్రా పెట్టుబడితో సంబంధంలేకుండా లైసెన్స్‌ల అవ సరం తొలగించింది. పన్నురాబడి పెంచేందుకు 45శాతానికి కార్పొరేట్‌పన్ను పెంచారు. బ్యాంకు డిపాజిట్లు ఆర్థికలావాదేవీల్లో మూలం వద్దే పన్ను విధించేలా టిడిఎస్ విధానం తెచ్చారు. గ్యాస్ సిలిండర్లు,ఎరువు పెట్రోలు కిరోసిన్ ధరలపెంపు తోపాటు పంచదారపైనా రాయితీ తొలగించారు. సబ్సిడీలను తొలగించి ద్రవ్యలోటు కుదించారు. లెక్కల్లో చూపించని సొమ్మునుప్రకటించేందుకు అవకాశాలిచ్చారుఏ. కేసులు, వడ్డీలు జరిమా నాలనుంచి మినహాయింపులిచ్చారు. దిగుమతి పన్నులను గణనీయంగా తగ్గించారు.

మన్మోహన్ బడ్జెట్‌ప్రకటిం చిన రెండున్నరేళ్లలో ద్రవ్యోల్బణం 17 నుంచి 8.5శాతానికి దిగొచ్చింది. 1991 జూన్‌లో 1.2 బిలియన్ డాలర్లున్న విదేశీ కరెన్సీ నిల్వలు 1994 నాటికి 15 బిలియన్ డాలర్లకు చేరాయి. నాలుగేళ్లలో ఎగుమతులు రెండురెట్లు పెరిగాయి. ద్రవ్యలోటు 8.4శాతంనుంచి 5.7 శాతానికి తగ్గింది. వృద్ధిరేటు 1.1శాతంనుంచి 4శాతానికి పెరిగింది. పేదరికం తగ్గుముఖం పట్టింది. పేదలు, సంపన్నులమధ్య వ్యత్యాసం కొంత కుదించారు. దేశంలో సులభతర వాణి జ్యం షురూ చేసారు. ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థకు పీవీసర్కారే ఆనాడు శక్తివంతమైన పునాదులు వేసింది. బహుభాషా కోవిదుడు అయిన పీవీ 14 భాషలను అనర్గళంగా మాట్లాడతారు. సుప్రసిద్ధ వేయిపడగలు నవలను హిందీ భాషలోకి సహస్రఫణ్ పేరిట అనువదించారు.

# రైతు పక్షపాతి చరణ్ సింగ్‌కు 'భారతరత్న' పురస్కారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన చౌదరి చరణ్‌సింగ్ మహాత్ముడి అడుగుజాడల్లో స్వాతంత్ర్యోద్యమంలోకి అడుగుపెట్టి యుపి తొలి కాంగ్రెస్సేతర ముఖ్యమంత్రిగా సేవలందించిన వ్యక్తి. కర్షక పక్షపాతిగా పేరున్న చరణ్‌సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించింది. ఐదో ప్రధానిగా బాధ్యతలు నిర్వహించినా ప్రజలకు ఆయన కర్షక ప్రతినిధిగానే గుర్తుండిపోతారు. ఆయన్ను రైతు ఛాంపియన్ అని కూడా పిలుస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని సామాన్య రైతు కుటుంబంలో చౌదరి చరణ్‌సింగ్ 1903 డిసెంబరు 23న జన్మించారు. మహాత్ముడి స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలోకి వచ్చారు. ఐఎన్‌సి తరపున చురుగ్గా వ్యవహరించిన ఆయన అక్కడి విధానాలు నచ్చక సొంతపార్టీ పెట్టారు. 1967లో భారతీయ క్రాంతిదళ్‌ను స్థాపించారు. తర్వాత కాలంలోయూపీ సీఎంగా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1967 ఏప్రిల్ మూడునుంచి 1968 ఫిబ్రవరి 25వరకూ తొలిసారి సంకీర్ణ ప్రభుత్వం నడిచింది. రాష్ట్రపతిపాలన అమలుకు వచ్చినతర్వాత జరిగిన ఎన్నికలతో ఇందిరా కాంగ్రెస్ మద్దతుతో 1970 ఫిబ్రవరి 18 నుంచి అదే ఏడాది అక్టోబరువరకూ రెండోసారి సీఎంగా వ్యవహరించారు. ఇందిరాకాంగ్రెస్ మద్దతు ఉపసంహరణతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. ఎమర్జెన్సీ కాలంలో ఆయన జైలుకువెళ్లారు. మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలోకేంద్ర హోం శాఖ, ఆయన హయాంలోనే 1979 జనవరి నుంచి జులైవరకూ డిప్యూటీ ప్రధానిగా ఆర్థిక మంత్రిగా పనిచేసారు. దేశ ఐదోప్రధానిగా 1979 జులై 28 నుంచి ఆగస్టు 20 మధ్య కేవలం 23రోజులు ప్రధానిగా వ్యవహరించారు. 1980 జనవరివరకూ తాత్కాలిప్రధానిగా వ్యవహరించారు. 1980లో లోక్‌దళ్‌పేరిట మరోసారి సొంతపార్టీని స్థాపించారు. అతిపెద్ద రాష్ట్రం అయిన యుపిలో వ్యవసాయం రూపురేఖలు మార్చివేసారు. 1939లోనే రైతులకోసం రుణవిముక్తి బిల్లును తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను తగ్గించడంలో కీలకభూమిక పోషించింది. యుపిసీఎం గోవింద్ వల్లభ్‌పంత్ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా పనిచేసారు. జమీందారీ వ్యవస్థ నిర్మూలనచట్టం ల్యాండ్ హోల్డింగ్ చట్టం తీసుకొచ్చారు. భూస్వాముల చేతుల్లో మూలుగుతున్న భూమిపై పేదలకు హక్కులు కల్పించారు. 1980 జనవరి 14న ఆయన తుదిశ్వాస విడిచారు. రైతులకోసం చేసిన సేవలకుగాను రాజ్‌ఘాట్‌లో ఆయన స్మారకానికి కిసాన్‌ఘాట్ అని పేరు పెట్టారు. ఆయన జయంతిని కిసాన్ దివస్‌గా నిర్వహిస్తున్నారు.

### ఇండియా కూటమికి మరో షాక్..

# జయంత్ చౌదరి ఔట్




**లక్నో, ఫిబ్రవరి 9:** ప్రతి పక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆర్ఎల్డీ జయంత్ చౌదరి ఇండియా కూటమి నుంచి బయటకొచ్చారు. లోక్ సభ ఎన్నికల కోసం బిజెపితో పొత్తు పెట్టుకోనున్నారు. భాగ్పత్, బిజ్నోర్ స్థానాల నుంచి పోటీ చేస్తుంది. అలాగే రాజ్యసభ సీటు ఇస్తామని బిజెపి హామీ ఇవ్వడంతో బిజెపితో పొత్తు కుదుర్చుకున్నారు. మరో రెండు, మూడురోజుల్లో పొత్తుపై అధికారిక ప్రకటన వెలువడనుంది. ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతంలో ఆర్ఎల్డీ ప్రభావం అధికంగా ఉంది. జాట్ కమ్యూనిటీ ఓటు బ్యాంకుపై కన్నేసింది. ఆర్ఎల్డీతో లాభం పొందాలని చూస్తోంది బిజెపి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి 16 స్థానాలు కోల్పోయింది. అందులో ఏడు పశ్చిమ యుపిలోనివే. మొరాదాబాద్ డివిజన్ లోనూ 6 స్థానాల్లో పరాజయం పాలైంది. ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటులో విభేదాలు తలెత్తడంతో ఆర్ఎల్డీ ఎన్డీయేతో పొత్తుకు సిద్ధమైంది. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చల్లో కూడా ఎలాంటి పురోగతి లేదు. కాగా ఇప్పటికే అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ఎస్పీ ఉత్తరప్రదేశ్‌లోని 16 స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆర్ఎల్డీకి ఏడు సీట్లు కేటాయిస్తామన్నారు అఖిలేష్ యాదవ్. కానీ దానిపై ఇంకా స్పష్టత రాఏదు. 2019 లోక్‌సభ ఎన్నికల నుంచి ఉత్తరప్రదేశ్‌లో ఆర్ఎల్డీ, సమాజ్‌వాదీ పార్టీలు మిత్రపక్షంగా ఉన్నాయి. 2019 ఎన్నికల్లో ఆర్ఎల్‌డి పోటీ చేసిన మూడు స్థానాల్లోనూ ఓడిపోగా, సమాజ్‌వాదీ పార్టీ ఐదు స్థానాలు గెలుచుకుంది. కాగా 2022 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ పార్టీ పోటీ చేసిన 347 సీట్లలో 111 సీట్లు గెలుచుకోగా, ఆర్ఎల్డీ 33 నియోజకవర్గాల్లో పోటీ చేయగా, తొమ్మిది గెలుచుకుంది.

# ఫేస్‌బుక్ లైవ్‌లో కాల్పులు.. శివసేన నేత మృతి



**ముంబై, ఫిబ్రవరి 9:** శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) నేత ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా దారుణ హత్యకు గురయ్యారు. అనంతరం నిందితుడు తనను తాను కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ముంబైలో చోటు చేసుకుంది. స్థానికంగా ఉంటున్న సామాజిక కార్యకర్త మౌరిస్ నోరొన్హా ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాల్పులకు సంబంధించిన విడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివసేన వర్గానికి చెందిన అభిషేక్ ఘోసాల్కర్ గతంలో కార్పొరేటర్‌గా పనిచేశారు. అతడి తండ్రి వినోద్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. స్థానిక ఉద్యమకారుడైన నోరొన్హా, అభిషేక్‌ల మధ్య కొంతకాలంగా వ్యక్తిగతవైరం ఉంది. ఈ క్రమంలో ముంబైలోని బొరివిల్లీ ప్రాంతంలోని ఐసి కాలనీ అభివృద్ధి పనుల కోసం మాట్లాడుకోవడానికి నోరొన్హా తన కార్యాలయానికి అభిషేక్‌ను ఆహ్వానించాడు. అక్కడికి వెళ్లిన అభిషేక్ ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా, నిందితుడు తుపాకీతో కాల్పులు జరిపాడు. పొట్టలో, భుజంలోకి తూటాలు దూసుకెళ్లడంతో బాధితుడు కుప్పకూలాడు. గమనించిన స్థానికులు అభిషేక్‌ను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం నోరొన్హా తనని తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాల్పులఘటన అంతా ఫేస్‌బుక్ లైవ్‌లో రికార్డుఅయింది. ఈ ఘటనపై సిఎం ఏక్‌నాథ్‌శిండే విచారణకుఆదేశించగా, ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎంపి సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో శాంతిభద్రతలు కరవయ్యాయని మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే విమర్శించారు. ఇటువంటి ఘటనే ఇటీవల మహారాష్ట్రలో చోటుచేసుకుంది. శివసేన నేతపై పోలీసుకార్యాలయంలోనే బిజెపిఎమ్మెల్యే కాల్పు లకు దిగిన సంగతి చర్చనీయాంశమైన విషయం విదితమే.

# హల్ద్వానీ హింసలో ఐదుగురు మృతి..250 మందికిపైగా గాయాలు



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 9:** ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో మదర్సా కూల్చివేత ఉద్రిక్తంగా మారింది. ఈ హింసలో అయిదుగురు మృతిచెందారు. మరో 250 మందికిపైగా గాయపడ్డారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు యత్నించారు. మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు, పోలీసులు యత్నించినప్పుడు మూక దాడి జరిగింది. దీంతో భారీగా హింస చెలరేగింది. ఘర్షణలో 50 మందికిపైగా పోలీసులు, మున్సిపల్ అధికారులు సహా సిబ్బంది గాయపడ్డారు. జర్నలిస్టులకు కూడా గాయాలయ్యాయి. రాళ్లు రువ్విన వారిపైకి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీస్ స్టేషన్ బయట వాహనాలకు నిప్పంటించడంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. కోర్టు ఆదేశాలతోనే కూల్చివేతకు అధికారులు వెళ్లారని తెలిపారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్, మాత్రమే పోలీసులతో ఘర్షణ పడ్డారని, హింసకు అదే కారణమని స్పష్టం చేశారు. శాంతిభద్రతను కాపాడేందుకు అదనంగా పోలీసులు, కేంద్రబలగాలను మోహరిస్తున్నామని, ప్రజలు శాంతిని పాటించాలని కోరారు. మదర్సా, నమాజ్ సైట్‌లను ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ పంకజ్ ఉపాధ్యాయ్ గతంలో మదర్సా సమీపంలోని మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. సీనియర్ అధికారులతో సిఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష నిర్వహించారు. హింసను నియంత్రించేందుకు కనిపిస్తే కాల్చివేత, కర్ఫ్యూ, ఉత్తర్వులను జారీచేశారు జిల్లా మెజిస్ట్రేట్. కర్ఫ్యూ విధించడంతో నగరంలోని దుకాణాలు, పాఠశాలలు మూసివేశారు. ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. మరోవైపు గాయపడిన వారికి సోబన్ సింగ్ జీనా హాస్పిటల్ లో ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. చాలా మందికి తల, ముఖానికే గాయాలైనట్లు తెలిపారు డాక్టర్లు. మదర్సా కూల్చివేతను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉత్తరాఖండ్ హైకోర్టు విచారణ చేపట్టింది. కానీ కోర్టు స్టే విధించడానికి నిరాకరించడంతో కూల్చివేత కొనసాగింది. ఈ కేసుపై ఈ నెల 14న మరోసారి హైకోర్టులో విచారణ జరగనుంది.



## ఇండో-పసిఫిక్‌లో మాల్దీవులు కీలక భాగస్వామి: అమెరికా

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:**ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మాల్దీవులు తమకు కీలక దేశమని అమెరికా పేర్కొంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ పిటిఐకి వెల్లడించింది. 'మాల్దీవులతో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అమెరికా కట్టుబడి ఉంది. స్వేచ్ఛాయుత, సురక్షితమైన ఇండో-పసిఫిక్‌లో ఆ దేశం కీలక భాగస్వామి' అని పేర్కొంది. గత నెల 29-31 తేదీల మధ్య అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి డొనాల్డ్ లూ మాల్దీవుల్లో పర్యటించారు. ఈ పర్యటన వివరాలను కోరగా అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఈ మేరకు సమాధానం వచ్చింది. తన పర్యటనలో భాగంగా లూ మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో భేటీ అయ్యారు. రక్షణ సహకారం, ఆర్థిక వృద్ధి, ప్రజాస్వామ్య పాలన వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ విషయాలను అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వివరిస్తూ, 'మాల్దీవుల్లో అమెరికా దౌత్య కార్యాలయం ఏర్పాటుపై వారు చర్చించుకున్నారు. అది ఇరు దేశాల భాగస్వామ్యాన్ని, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు' అని పేర్కొన్నారు. ఆ తర్వాత లూ అక్కడి పౌరసమాజ ప్రతినిధులు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యపాలన, పారదర్శకతపై చర్చలు జరిపారు. భారత్-మాల్దీవుల మధ్య దౌత్యఘర్షణ చోటు చేసుకున్న సమయంలో అమెరికా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం. తాజాగా భారత్ మాల్దీవుల్లోని సైనిక సిబ్బందిని వెనక్కి పిలిపించి, ఆ స్థానంలో సాంకేతిక సిబ్బందిని భర్తీ చేయాలని నిర్ణయించింది. మరోవైపు భారత్‌తో వివాదం కారణంగా ముయిజ్జుపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని అక్కడి సుప్రీంకోర్టు నిలిపివేసింది.

# 'చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించండి'..

### పిల్లల్ని కనాలంటూ జంటలకు సింగపూర్ ప్రధాని సందేశం



**సింగపూర్, ఫిబ్రవరి 9:** పిల్లల్ని కనేలా యువ జంటలను ప్రోత్సహిస్తూ సింగపూర్ ప్రధాన మంత్రి లీ సీన్ లూంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా నూతన సంవత్సరం సందర్భంగా సందేశం ఇచ్చారు. ఫిబ్రవరి 10న చైనా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టనుంది. రాశుల ప్రకారం ఇది వారికి డ్రాగన్ ఇయర్. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. చైనా మూలాలు ఉన్న కుటుంబాలు డ్రాగన్ నామ సంవత్సరంలో జన్మించిన పిల్లలను అదృష్టంగా భావిస్తుంటారు. దీనిని లీ సీన్ లూంగ్ తన సందేశంలో ప్రస్తావించారు. 'యువ జంటలు మీ కుటుంబంలోకి చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించడానికి ఇది మంచి సమయం. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది. కుటుంబ వ్యవస్థ, తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగ్గట్టుగా మా మద్దతును కొనసాగిస్తాం. అంతిమంగా సంతానం విషయంలో తమకున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జంటలు నిర్ణయం తీసుకుంటాయి. మాతృత్వంలో అంతులేని ఆనందాన్ని పొందుతారని నేను నమ్ముతున్నాను' అని లీ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 'కుటుంబ వ్యవస్థ మన సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైనది. కుటుంబాలు ఎలాంటి పరిస్థితుల్లో అయినా మనకు మద్దతు ఉంటాయి. వీటి ద్వారానే మన ఆకాంక్షలు, విలువలు ఒక తరం నుంచి మరొక తరానికి అందుతాయి. ఈ మొత్తంలో ముఖ్యమైన అంశం సంతానాన్ని కలిగి ఉండడం. పిల్లల్ని ఈ ప్రపంచంలోకి తీసుకురావడం, వారి ఎదుగుదలను చూడడం కంటే మించిన ఆనందం తల్లిదండ్రులకు ఇంకేమీ ఉండదు. నా మాదిరిగా తాతలు ఆ సంతోషంలో భాగమవుతారు. పిల్లల్ని పెంచడంలో మేం తల్లిదండ్రులకు సహకారం అందిస్తుంటాం' అని లీ తన అనుభవాలను వెల్లడించారు.

## ఎన్ని సమన్లు పంపితే అన్ని పాఠశాలలు ఓపెన్ చేస్తా:కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తేల్చి చెప్పారు. దర్యాప్తు సంస్థలు తనకు ఎన్ని సమన్లు పంపాయో ఢిల్లీ నగరంలో అన్ని పాఠశాలలను తెరుస్తానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని మయూర్ విహార్ ఫేజ్3లో ప్రభుత్వ పాఠశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు. బిజెపి దేశానికి అతిపెద్ద ఉగ్రవాదిగా మారిందన్నారు. కేంద్రం పరిధిలోని అన్ని దర్యాప్తు సంస్థలన్నింటినీ తనపైకి బిజెపి ప్రభుత్వం ఉసిగొల్పుతుందన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులం దరికీ నాణ్యమైన విద్యను అందించి, పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చాలా అద్భుతమైన పాఠశాలలను ప్రారంభించాము. ఇటీవల అనేక కొత్త పాఠశాలలు ప్రారంభించామని గుర్తు చేశారు. వీటిలో 1.5 లక్షల మంది పిల్లలకు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు.

# ఐఎఫ్ఎస్ అధికారి ఇంట్లో కోట్ల కొద్దీ నోట్లు

**డబ్బు లెక్కించే మెషిన్లు చూసి షాకైన అధికారులు!**



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 9:** ఇడి సోదాల్లో అవినీతి అధికారి భాగోతం బట్టబయలైంది. అవినీతికి పాల్పడి అడ్డగోలుగా సంపాదించిన అతడి ఆస్తుల చిట్టా చూసి ఇడి అధికారులే నివ్వెరపోయారు. కోట్లకొద్దీ కరెన్సీ కట్టలు, కోట్లాది విలువచేసే నగలు, విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరాఖండ్‌కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి సుశాంత్ పట్నాయక్ నివాసంలో పక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సమయంలో రూ.4.5 కోట్ల నగదు, మరో రూ.34 కోట్ల విలువైన నగలు, పత్రాలు బయటపడ్డాయి. హరిద్వార్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి సుశాంత్ పట్నాయక్ అటవీ భూముల కుంభకోణంలో నిందితుడిగా ఉన్నారు. మనీల్యాండరింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలపై కెనాల్ రోడ్‌లోని ఆయన నివాసంలో తనిఖీలు చేపట్టింది. ఆయన ఇంట్లో ఏకంగా డబ్బు లెక్కించే మెషిన్లు చూసి ఇడి అధికారులు విస్తుపోయారు. ఎన్వలప్ కవర్లలో కొంత నగదు పెట్టి, వాటిపై కొందరు ఐఎఫ్ఎస్, రేంజర్ స్థాయి అధికారుల పేర్లు రాసి ఉండటం ఇసి గుర్తించింది. త్వరలోనే వారిని కూడా విచారి స్తామని తెలిపింది. కాంగ్రెస్‌నేత, మాజీ మంత్రి హరక్‌సింగ్ నివాసంతో పాటు ఢిల్లీ, ఉత్త రాఖండ్ సహా దేశవ్యాప్తంగా 16 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టినట్లు ఇడి వెల్లడించింది. సుశాంత్ పట్నా యక్ నివాసంలో భారీగా నగదు పట్టుబడిన విషయంతెలియగానే ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు.

# ఉచిత బస్సు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై అసెంబ్లీలో రగడ

## కాంగ్రెస్ హామీలను 420 ఫీట్లలో పాతిపెట్టారు

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ప్రజాభవన్‌లో విన్నపాల స్వీకరణ

## ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు

## పది లక్షలు పరిహారం చెల్లించాలి: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి ప్రసంగం అసెంబ్లీలో కాక రేపింది. బిఆర్ఎస్ వాళ్లు ఇంకా అధికారంలో ఉన్నామని మేం ఏమి చెబితే మీరు వినాలనే పోకడతోనే ఉన్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. రాజేశ్వర్‌రెడ్డి సూచనలు చేయడం మాని రాజకీయాలతో చట్టసభలను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సెంటిమెంట్‌తో ఇతరులను రెచ్చగొట్టి ఆత్మహత్య లకు పురిగొల్పడం బిఆర్ఎస్ వాళ్లకు వెన్నతోపెట్టిన విద్య అని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి కొండా సురేఖ.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రసంగం చేస్తున్నంత సేపు వ్యాఖ్యానం చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంలో 13 అంశాలను మేనిఫెస్టోలో పెట్టిన ఇతర 420 అంశాలను గవర్నర్ ప్రసంగంలో స్పృశించకపోవడం దురదృష్టకరమని, హామిలను 420 ఫీట్ల లోతులో పాతరేయడమేనని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతిభవన్ గతంలో ప్రజలకు ప్రవేశం లేనట్లు ఇప్పుడే కొత్తగా ప్రజలకు ప్రవేశం కల్పించినట్లు ప్రచారం చేసుకోవడం ఆపాలని ఆయన కోరారు. గత ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో అంగన్‌వాడీలతో భోజనం చేసివారికి సంక్షేమపథకాలు ప్రకటించడానికి ప్రగతి భవన్ వేదిక అయిందని, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు తెలుసు.. దళితులతో సహపంక్తి భోజనం చేసివారి ఆర్థిక అభివృద్ధికి దళితబంధు పథకం ప్రకటించారు. రైతుబంధు, సింగరేణి కార్మికుల బోనస్ కారుణ్య నియమకాలు వంటివి ఇదే ప్రగతిభవన్‌లో కార్మికులతో నేరు సమావేశమై సంక్షేమ పథకాలకు గత సిఎం పురుడు పోశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజాభవన్‌లో వచ్చే ఫిర్యాదులు ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ డాటా ఆపరేటర్లు స్వీకరిస్తున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎవరికైనా పదిలక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారా అని నిలదీశారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు 2500 ఎప్పుడు ఇస్తారని అడిగారు. కాంగ్రెస్ 30 మోసాలు, అరువై అబద్ధాలతో గవర్నర్ ప్రసంగంలో అరచేతిలో వైకుంఠం చూపారని, ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకోకుండా నెలకు పదివేల రూపాయలు చెల్లించాలని, ఆత్మ హత్య చేసుకున్న 21మంది ఆటో డ్రైవర్లకు పదిలక్షల నష్టపరిహారం చెల్లించాలని పల్లారాజేశ్వర్‌రెడ్డి అనడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఆది శ్రీనివాస్, బీర్ల బీరయ్య మహిళ ఉచితబస్సు ప్రయాణానికి మీ పార్టీ వ్యతిరేకమా అనుకూలమా స్పష్టం చేయాలని డిమాండ్ చేయడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య వివాదం మొదలైంది.

బీర్ల బీరయ్య ఎమ్మెల్సీ కవితను, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని వ్యక్తిగతంగా నిందించడంతో టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకనంద స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి స్పీకర్‌తో వాదిస్తూ కనపడ్డారు. మాజీ మంత్రు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రశాంతరెడ్డి వివేకానందను వెనక్కి పిలిచి సంయమనం పాటించాలని హితవు చెపుతూ కనిపించారు. "మహిళా ఉచిత ప్రయాణంపై బిఆర్ఎస్ పార్టీ విధానం స్పష్టం చేయాలని ఉచితంను అనుకూలంమా ప్రతి కూలమా స్పష్టమైన సమాధా నం ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డిని శాసనసభ వ్యవహారాల మంత్రి డి శ్రీధర్‌బాబు నిలదీ శారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం మా బాధ్యత వారి అభివృద్ధికి భరోసా కూడా ఇస్తామని ఆయన తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్షపార్టీది అతి ఆయన ఆటోడ్రైవర్లకు రుణమాఫీ కూడా చేయాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనగానే మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. బిఆర్ఎస్ అధికారులు ఇంకా అధికాంలో ఉన్నామనే భ్రమాలో ఉన్నారని మేం ఏది చెబితే అది వినాలనే ఫీలింగ్‌లో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లను ఆత్మహత్యచేసుకొనేలా బిఆర్ఎస్ నేతలు ప్రేరేపిస్తున్నారని అక్కా చెల్లెలకు ఉచిత ప్రయాణం అవకాశం ఇస్తే ఈర్ష్య పడుతున్నారని ఆమన అన్నారు. ఆర్టీసిని ప్రక్షాళన చేస్తున్నాం ఆటోవారికి న్యాయంచేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల బీరయ్య ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిలు యాదాద్రిని అడ్డాగా చేసుకొని దోచుకున్నారని అభివృద్ధిపేరుతో 50శాతం నిధులు మళ్లించుకున్నారని ఆరోపించారు. వేల కోట్ల రూపాయలతో యాదాద్రిని నిర్మించి 500 మంది ఆటోడ్రైవర్లను గుట్టపైనికి రానివ్వలేదని దీనితో 15మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లపై మాట్లాడేహక్కు బిఆర్ఎస్‌కు లేదని ఆయన హితవు చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆర్టీసి బస్సు చార్జీలుపెంచి భారం వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వంకాదా అని ప్రశ్నించారు. రైతు బంధు పేరుతో ధనవంతులకు డబ్బులు వేసిన చరిత్ర మీది పేదలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది పేదలకు ఉచిత బస్సు ప్రయాణం వద్దని బిఆర్ఎస్ అసెంబ్లీలో డిమాండ్ చేయడం ఏంటని సీతక్క నిలదీశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వెంటనే సీతక్కకు సమాధానంఇస్తూ ఉచిత బస్సు ప్రయాణానికి మా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంది కానీ పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు.

### ఆరు గ్యారంటీలు మినహా

# మిగితావి పట్టించుకోని గవర్నర్ ప్రసంగం

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సిఎం రేవంత్ వలే చురుకుగా లేదు: బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీలు తప్ప తాము ఏమీ పట్టించు కోమనేలా గవర్నర్ ప్రసంగం ఉందని ప్రభుత్వంపై బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగానికి శంకర్ ధన్యావాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సిఎం రేవంత్‌రెడ్డి వలే చురుకుగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఏర్పాటుకు సహకరించిన వారిని గుర్తుంచుకోవాల్సిందే ఆ జాబితాలో సుష్మాస్వరాజ్‌ను మరిచిపోవడం ప్రభుత్వ సంకుచిత ధోరణికి అద్దంపడుతోందని అన్నారు. గవర్నర్ ప్రసంగంలో అనేక అంశాలకు స్పష్టత లేదని ఆయన అన్నారు. బెల్ట్ షాపులు మూసివేస్తామని చెప్పారు.. గవర్నర్ ప్రసంగంలో మద్యం కట్టడికి ఏ చర్యలు తీసుకుంటారో వివరించలేదని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని ఎలా గాడిన పెడుతారని ప్రశ్నించారు. తెలంగాణకు ఉన్న అప్పుల విషయంలోను గత బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాస్తవాలు చెప్పడం లేదన్నారు. కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చిందని ఇందుకు సంతోషమేనని కానీ వెనుకవడిన జిల్లాల్లోనూ ఉపాధి అవకాశాలు పెట్టుబడులు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. జిల్లాల పునర్విభజన వల్ల గందరగోళం నెలకొందని ఉద్యోగం ఉపాధి అకావాలు తగ్గిపోయాయి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు మాకు పోటీ పార్టీలే మేం కామారెడ్డిలో రెండు పార్టీలను ఓడించాం మాకు బిఆర్ఎస్‌తో సంబంధం లేదు. కాంగ్రెస్‌తో సంబంధంలేదు మాపై బురదజల్లడం మానుకోవాలని పాయల్ శంకర్ అన్నారు.



# మిల్లెట్స్ రీసెర్చ్ వ్యవస్థాపక దినోత్సవంలో గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఐసిఎఆర్ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ వ్యవస్థాపక దినోత్సవం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమక్షంలో జరిగింది. విలువ ఆధారిత ఉత్పత్తులు, చిరు ధాన్యాలను గురించి ఇందులో ప్రదర్శించారు. పోషక ఆహార విలువలు కలిగిన చిరుధాన్యాల వినియోగం పెంచేందుకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లా డుతూ ఐఐఎంఆర్ చారిత్రా త్మక అప్‌గ్రేడేషన్‌పై ప్రస్తావించారు. వీటికి సంబంధించి మూడు ఈ ప్రచురణలను విడుదల చేశారు. జొన్న నూడుల్స్, ఐఐఎంఆర్ సిబ్బంది సాధించిన ప్రత్యే క విజయాలకు అవార్డులను అందచేశారు. డాక్టర్ ఎల్ మెహతా చేసిన విశేషసేవలకు తమిళిసై ఈ పుస్కారాన్ని అందుకున్నారు.

### మేడారం జాతరకు

# టిఎస్ఆర్టీసి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మేడారం మహా జాతరను పురస్కరించుకుని టీఎస్ఆర్టీసీ శుక్రవారం నుంచి ప్రత్యేక బస్సులను ప్రారంభించింది. ఈమేరకు ప్రతీ రోజూ మూడు ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ తెలిపారు. ఈ మూడు సూపర్ లగ్జరీ బస్సులు ఎంజీబీఎస్ నుంచి ఉదయం 6 గంటలకు 6.30 గంటలకు, జేబీఎస్ నుంచి ఉదయం 7 గంటలకు బయల్దేరుతాయని వివరించారు. ఈ బస్సులు ఉప్పల్, హన్మకొండ, వరంగల్ మీదుగా మేడారం చేరుకుంటాయని తిరగి మేడారం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు, 2.30 గంటలకు, 3 గంటలకు బయల్దేరుతాయని తెలిపారు. కాగా, మేడారం ప్రత్యేక బస్సులకు పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.450లు చార్జీలుగా నిర్ణయించామని ఆర్ఎం శ్రీధర్ వివరించారు.

### ఉచిత విద్యుత్ వివరాల సేకరణలో..

# మీటర్ రీడర్ల సహాయ నిరాకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** త్వరలో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర సర్కార్ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపధ్యంలో ఇంటింటికి వెళ్లి విద్యుత్ కనెక్షన్, ఆధార్‌కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఫోన్ నెంబర్ల వివరాలను సేకరించేందుకు వాటి బాధ్యతలను మీటర్ రీడర్లపై పెట్టింది. అయితే రెండు రోజులుగా వీరంతా సహాయ నిరాకరణ చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకూ ఉచిత విద్యుత్ వివరాలను సేకరించబోమని తేల్చిచెప్పారు. తమకు నెల అంతా పని కల్పించాలని, అదనపు బాధ్యతలు అప్పగిండాన్ని తాము వ్యతిరకం కాదని, అయితే అందుకు తగిన ప్రతిఫలం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

## తప్పుడు జిఓలతో 800 ఎకరాలు హాంఫట్

## జూరాల త్రిశంకుస్వర్గం.. దక్షిణ తెలంగాణ ఎడారి

## గవర్నర్ ప్రసంగం ధన్యవాద తీర్మానాన్ని బలపరిచిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటైనప్పుడు 16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిన ఘనత అబద్ధంకు ప్రతిరూపమైన కెసిఆర్ నాయకత్వం వహించిన బిఆర్ఎస్ ప్రభుత్వందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి వేముల వీరేశం ప్రతిపాదించిన ధన్యవాద తీర్మాణంను యెన్నం శ్రీనివాసరెడ్డి బలపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిని అంతం చేయడమే మా లక్ష్యమని గత పాలనలో అవినీతిని ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. కాంగ్రెస్ పాలన కాలంలో కట్టిన శ్రీశైలం నాగార్జునసాగర్ నుంచి మొదలు కొని శ్రీపాద యెల్లంపల్లి వరకు ఏ ప్రాజెక్టు చెక్కుచెదరలేదని కానీ కెసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయిందని ఆవేదన చెందారు. ధరణి కూడా త్వరలోనే ప్రక్షాళన చేసాము. విదేశీ సంస్థ నుంచి మన డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నాం. తప్పుడు జిఒలతో 800 ఎకరాలు మాయం చేశారని ఆరోపించారు.

మహిళలకు ఫ్రీబస్ జర్నీ అమలు చేస్తామంటే విమర్శిస్తున్నారు చార్టెడ్ ఫ్లైట్‌లో తిరిగే వారు ఇప్పుడు ఆటోల్లో వచ్చారని యెన్నం ఎద్దేవా చేశారు. తొమ్మి దేళ్లలో ఎన్ని హామీలు నెరవేర్చారని బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. నెలరోజులకే మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. జూరాలను కూడా త్రిశంకుస్వర్గంలో ఉండేలా చేశాడని అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కొడంగల్ నారాయణపూర్ ఎత్తిపోత పథకం మోక్షం లభించిందని అన్నారు. గవర్నర్ ప్రసంగం ప్రజాపాలన ప్రతిబింబిస్తోంది.

# ఇదే అసలైన తెలంగాణ

## ఆత్మగౌవరం వచ్చేలా మార్పు

## అవినీతి, కుంభకోణాలపై దృష్టి పెట్టాలి

## అసెంబ్లీలో సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొత్తగా తెలంగాణ వచ్చినట్లుగా భావిస్తున్నామని సిపిఐ ఎమ్మెల్యే కె సాంబశివరావు తెలిపారు. ఇదే అసలైన తెలంగాణ అని, రాష్ట్రానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కలిగిందని వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవం వచ్చేలా మార్పు చోటు చేసుకుని, తెలంగాణలో ప్రజా పాలన వచ్చిందని చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనసభలో శుక్రవారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ద్రవ్యోల్బణం తగ్గడానికి ఆరు గ్యారంటీ పథకాలు ఉపయోగపడతాయన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి, ఆటో డ్రైవర్ల సమస్యలకు లింక్ పెట్టడం సరికాదని పేర్కొన్నారు. వీరికి ఆర్థిక సాయాన్ని 12 వేల రూపాయల నుండి పెంచడంపై ఆలోచన చేయాలని సూచించారు. నియోజకవర్గానికి ఒక పరిశ్రమల యూనిట్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. హామీల అమలుకు కావాల్సిన నిధులపై రేవంతరెడ్డి సర్కార్‌పై అనుమానం లేకున్నా, ఏ విధంగా సర్దుబాటు చేస్తారనేదానిపై స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేదని, ఈ నేపథ్యంలో పథకాలను ఎలా అమలు చేయాలనేదానిపై లోతైన అవగాహన ఉండాలని తెలిపారు. అలాగే బలహీనవర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 6, 7 వేల కోట్ల రూపాయలు ఉన్నాయని, జెన్కో 80 వేల కోట్ల రూపాయల అప్పుల్లో ఉందని, సింగరేనికి నష్టాలు తగ్గించాల్సి ఉందని, గ్రామాల్లో సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు రాక, పలువురు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇలాంటివన్నీ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఎలా చేస్తారనేది భయంగా ఉందని వ్యాఖ్యానించారు. అలాగే విద్యా రంగానికి గతంలో 11 శాతం ఉండే కేటాయింపులు ఇప్పుడు 6 శాతానికి పడిపోయాయన్నారు. వ్యవసాయ రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి, దీనిపై పూర్తి దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. పంటల బీమా అమలు చేయాలని, గిట్టుబాటు ధరలు, కౌలు రైతులకు భద్రత కల్పించాలని తెలియచేశారు. గత ప్రభుత్వ హయంలో పలు సాగు నీటి ప్రాజెక్టులు విధ్వంసానికి గురయ్యాయన్నారు. రాష్ట్రంలో అనకొండ అంత అవినీతి పెరిగిపోయిందని, సోమేశ్‌కుమార్, శివరామకృష్ణ వంటి వారు పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డారని, రాజకీయ నాయకులు, ఉన్నతాధికార్ల సహకారంతో భూ తదితర కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. ప్రధానంగా హైరదాబాద్, దాని చుట్టు పక్కల ఎవరెవరికి ఎంతెంత ఆస్తులు ఉన్నాయనేదానిపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాలంలో సాగు నీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరధ, భూ, లిక్కర్, సింగరేణి నియామకాలు తదతర వాటిల్లో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, వాటన్నింటిపై దృష్టి పెట్టి అవినీతి పరులను గుర్తించి, వారి నుండి మొత్తం సొమ్మును రికవరీ చేసి, జైళ్లలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం కొనసాగేనా?

## ప్రస్తుతం కొనసాగుతున్న స్కూళ్లకే బడ్జెట్ కేటాయింపులు కోరిన విద్యాశాఖ

## రాష్ట్రంలో 28వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందజేసే పథకాన్ని గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రారంభించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని అయితే రాష్ట్రంలో ఉన్న 28,637 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని విడతల వారీగా ప్రారంభించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా మొదటి విడతలో 3700 పాఠశాలల్లో పథకాన్ని ప్రారంభించారు. అనంతరం విడతల వారీగా వచ్చే విద్యా సంవత్సరం 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యేలోపు అన్ని స్కూల్స్‌లో ప్రా రంభించాలని అనుకున్నా రు. ఈ పథకం ప్రారంభించిన అనంతరం నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్న అల్పాహారం పథకాన్ని మిగిలిన అన్ని స్కూల్స్‌లో అమలు చేస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. రేపు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖ కోరింది. అందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న 3700 స్కూల్స్‌లో అల్పాహారం పథకం కొనసాగించడం కోసం సుమారు రూ. 370 కోట్లు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు పంపించారు.

# బిజెపి, బిఆర్ఎస్ ఫెవికాల్ బంధం

## ముఖ్యమంత్రి.. మాజీ స్పీకర్ పోటాపోటీ మాటలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపిది ఫెవికాల్ బంధం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి గత పదేళ్లుగా సమన్వయంతో ముందుకెళ్తున్నాయని చెప్పారు. కేంద్రం తీసుకొచ్చిన అన్ని బిల్లులకు పార్లమెంట్‌లో బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందిఅని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. కెటిఆర్‌ను సిఎం చేయాలని ఎమ్మెల్యేలు కేసిఆర్‌పై ఒత్తిడి చేశారు అప్పుడు కెటిఆర్‌ను ముఖ్యమంత్రి చేయడానికి భారత ప్రధానమంత్రి మోడీ సహకరించాలని కెసిఆర్ కోరారని ఈ విషయం మోడీ ప్రత్యక్షంగా చెప్పారని రేవంత్ వివరించారు. సిఎం మార్పు పార్టీ అంతర్గత విషయం కెసిఆర్ మోదీని కోరారంటే వారి అనుబంధం ఎత్త బలమైనదో అర్థం అవుతోందని అన్నారు. గతంలో ముగ్గురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆ ముగ్గురును కెసిఆర్ సస్పెండ్ చేశారని అదే బిజెపికి ఓటు వేస్తే అలా చేయరని అన్నారు. బిఆర్ఎస్‌కు బిజెపికి ఎలాంటి బంధంలేదని రేవంత్ వ్యాఖ్యలను మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కొట్టిపారేశారు. బిజెపికి సంబంధించిన నలుగురు ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ ఓడించిందని ఆయన గుర్తుచేశారు.




సమావేశంలో అభివాదం చేస్తున్న కేశవరావు, జాజుల, లింగయ్య యాదవ్ తదితరులు

# తమ కుటుంబం నుంచి మూడు పదవులు ఉండాలి

## మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:** తెలంగాణ రాజకీయాలతో పాటు సోషల్ మీడియాలోనూ సెంటరాఫ్ అట్రాక్షన్‌గా ఉండే మాజీ మంత్రి.. ఎమ్మెల్యే మల్లారెడ్డి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చిట్ చాట్‌లో భాగంగా ఆయన మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్లు... తమ కుటుంబం నుంచి మూడు పదవులు ఉండాలని అనుకున్నామని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ కుమారుడు భద్రారెడ్డిని మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కెసిఆర్ ఆదేశిస్తే పోటీ చెయ్యడానికి తమ కొడుకు సిద్ధమని స్పష్టం చేశారు.

# బిసి డిమాండ్లను పరిష్కరించని ప్రభుత్వాలను వదలం

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** దేశజనాభాలో సగభాగానికి పైగా ఉన్న బిసిలను కేంద్ర ప్రభుత్వం తనపది సంవత్సరాల పాలనలో పట్టించుకోకుండా అనాధలుగా చూసిందని బిసి డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఈపార్లమెంట్ ఎన్నికల్లో బిసి వ్యతిరేక పార్టీలను ,ప్రభుత్వాలను రాజకీయంగా బొందపెడతామని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మార్చిలో లక్షమందితో ఢిల్లీలో బహిరంగసభ పెట్టి బిసిల తడాఖా చూపిస్తామని, కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు రాజకీయ బస్సుయాత్ర చేపట్టనట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం న్యూఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి అధ్యక్షతన 'జాతీయ ఓబిసి సెమినార్' నిర్వహించారు. దీనికి జాజుల అధ్యక్షత వహించగా సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి డి.రాజా, టిఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కే.కేశవరావు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఏపీ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఓబిసిల తరపున పార్లమెంట్‌లో అడగాల్సినవాళ్లు అడగడం లేదని, చేయాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వాలు చేయడం లేదని అడగాల్సిన వాళ్లు ఇడి భయంతోనే పెదవులు మూసుకుంటే చేయాల్సిన వాళ్లు ఆర్ఎస్ఎస్ భయంతో చేయడం లేదని ఆయన ఆరోపించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న బిసి ఉద్యమానికి తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. సమావేశంలో తెలంగాణ నుంచి బాలగోని బాలరాజుగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రంగౌడ్, కనకాల శ్యాంకురుమ తదితరులు పాల్గొన్నారు.

# వాయిదాలతో కొనసాగిన శాసన మండలి సమావేశాలు

## నాలుగుసార్లు వాయిదా పడిన సభ

## ముఖ్యమంత్రి సభకు వచ్చి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ సభ్యుల డిమాండ్

## నల్లకండువాలతో సభకు హాజరైన బిఆర్ఎస్ సభ్యులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం రాష్ట్ర గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. శుక్రవారం శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంను ప్రవేశ పెట్టాలని ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డిని కోరారు. జీవన్ రెడ్డి తీర్మానాన్ని ప్రవేశ పెడుతుండగా.. ఛైర్మన్ కలగజేసుకొని బీఆర్ఎస్ సభ్యులు సభకు నల్లకండువాలు ధరించి రావడం ఉచితంగా ఉండదని.. దయచేసి వాటిని తొలగించాలని ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ కవిత శాసనసభ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటుపై వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించగా.. అందుకు ఛైర్మన్ తిరస్కరించారు. నల్లకండువాలను తొలగిం చాలన్న ఛైర్మన్ సూచనను తిరస్కరించని బీఆర్ఎస్ సభ్యులు .. తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టారు. ముఖ్యమంత్రి మండ లికి రావాలని .. వచ్చి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రివేజ్ కమిటీకి రెఫర్ చేశామని.. ప్రివిలేజ్ కమిటీ పూర్తిస్థాయిలో లేదని.. కానీ దానిపై చర్చించాలంటే వేరే విధంగా నోటీసులు ఇవ్వాలని ఛైర్మన్ సభ్యులకు సూచించారు. అందుకు బీఆర్ఎస్ సభ్యులు అంగీకరించకుండా.. సభ్యులు వెల్‌లోకి వచ్చి నిరసన తెలియజేస్తుండటంతో ఎంత చెప్పినప్పటికీ సభ్యులు వినకపోవడంతో మొదటిసారి సభను 10 నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభం కాగానే కొత్తగా ఎన్నికైన వెంకట నర్సింగ రావు బల్మూరిని సభకు పరిచయం చేశారు. అనంతరం జీవన్ రెడ్డి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించడానికి ప్రయత్నించారు. బీఆర్ఎస్ సభ్యులు తమ నిరసనను తిరిగి కొనసాగించారు. ముఖ్యమంత్రి సభకు రావాలని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. మరోసారి సభను 10 నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం మూడోసారి సభ ప్రారంభంకాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరపడానికి జీవన్‌రెడ్డి ప్రయత్నం చేయగా.. తిరిగి తమ నిరసనను కొనసాగించారు. సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంత చెప్పినప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు వినకపోవడంతో మరోసారి వాయిదా వేశారు. నాలుగోసారి సభ ప్రారంభం కాగానే శాసనమండలిని అగౌరవ పరచిన సీఎం క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు నినాదాలతో నిరసన కొనసాగించారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతారని.. మీరు చెప్పాలనుకున్న విషయాలను చర్చ సందర్భంగా చెప్పాలని మండలి వైస్‌ఛైర్మన్ బండ ప్రకాష్ సభ్యులకు సూచించారు. కానీ వారు తమ నిరసనను విరమింప చేయకపోవడంతో సభను గంటపాటు వాయిదా వేశారు.

**పివి నరసింహారావుకు భారతరత్న..**
**కేంద్రానికి ధన్యవాదాలు తీర్మానం ఆమోదం**

నాలుగోసారి వాయిదా పడిన అనంతరం సభ ప్రారంభం కాగానే కేంద్రం ఐదుమందికి భారతరత్న ప్రకటించగా.. అందులో తెలంగాణ వాసి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కూడా ఉండటంతో.. పీవీ నరసింహారావుకి భారతరత్న ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందిన అనంతరం సభను వాయిదా వేశారు.

శాసనమండలి మీడియా పాయింట్

# పివికి 'భారతరత్న' మోడీ సంస్కారానికి నిదర్శనం

## పివి కుమార్తె ఎమ్మెల్సీ సురభివాణిదేవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** దివంగత మాజీ ప్రధాని పివి.నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం "భారత రత్న "పురస్కారం ప్రకటించడంపై ఆయన కుమార్తె, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆనందం వ్యక్తం చేశారు. పాఈర్టలకు అతీతంగా పివి సేవలను గుర్తించారని ..ప్రధానినరేంద్రమోదీ సంస్కారానికి ఇది నిదర్శనమని కొనియాడారు. ఈమేరకు శుక్రవారం శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడతూ "పి.వి నర్సింహ్మారావుకు "భారత రత్న "ఇవ్వడంతో ఆపురస్కారానికి విలువ పెరిగింది. ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి దేశం ప్రమాదపు అంచుల్లో ఉండేది. సమస్యలకు శాశ్వత పరిష్కారం ఏండేలా ఆయన ఆలోచించారు. ఎలాంటి భయం. మొహమాటం లేకుండా ప్రజాసంక్షేమమే ప్రథమ ప్రధాన్యంగా జీవించారు. తరతరాలకు సరిపోయేలా సంస్కరణలు తీసుకువచ్చారు. దేశ అత్యున్నత పురస్కారం పివికి దక్కడంపై తెలంగాణ ప్రజలకు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2021లో శతజయంతి ఉత్సవాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. దీంతో దేశానికి ఆయన చేసిన కృషి మరింత మందికి చేరువైంది. పి.వి నరసింహా రావును గౌరవించుకోవడమంటే మనల్ని మనం గౌరవించుకోవడమే "అని సురభి వాణిదేవి అన్నారు.

**సోనియాగాంధీ పదవిని వదులుకుని పివిని ప్రధానిగా చేశారు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



భారతమాజీ ప్రధాని, దివంగత నేత పివి నరసింహారావుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రత్న ప్రకటించడంపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. దేశంలోని మచ్చలేని నాయకుడు పి.వి నరసింహారావు అని రాజకీయాల్లో ఆయన మార్గదర్శకుడని అభిప్రయాపడ్డారు. పివి నరసింహారావును ప్రధానమంత్రిని చేసింది కాంగ్రెస్‌పార్టీనే అని గుర్తుచేశారు. దేశానికి ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వస్తే వదులుని ..పివికి సోనియాగాంధీ ఛాన్స్ ఇచ్చారని తెలిపారు. జనాతాపార్టీ దేశాన్ని ముక్కలు చేసిందని ..పివి సంస్కరణలు అమలు చేసి దేశాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించారని అన్నారు.

# ఇంటర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షకు 5 టాపిక్‌లు

## మొత్తం 20 మార్కులకు పరీక్ష. 7 మార్కులు సాధించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ ఏడాది నుంచి ఇంగ్లీష్ సబ్జెక్టులో ప్రాక్టికల్స్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌కి 20 మార్కులు ఉంటాయి. వాటిలో 5 టాపిక్‌లను ఇస్తారు. విద్యార్థి కనీసం 7 మార్కు లను సాధిస్తేనే పాస్ అవుతాడు. ప్రాక్టికల్ పరీక్షకు హాజరు కాకపోతే ఫెయిలైనట్టేనని ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఇంటర్ బోర్డు విడుదల చేసింది.

ఇంగ్లీష్ థియరీ పరీక్షకు 80 మార్కులు .. ప్రాక్టికల్స్‌కి 20 మార్కులు. థియరీలో 28 మార్కులు.. ప్రాక్టికల్స్‌లో 7 మార్కులు సాధిస్తే పాస్. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌కి కమ్యూనికేటీవ్ ఫంక్షన్స్‌కి 4 మార్కులు, జస్ట్ ఏ మినిట్(జేఏఎం)కి 4 మార్కులు, రోల్ ప్లేకి 4 మార్కులు, లిజనింగ్ కాంప్రిహెన్షన్‌కి 4 మార్కులు, రికార్డుకి 4 మార్కులు కలిపి మొత్తం 20 మార్కులకి ప్రాక్టికల్ పరీక్షను నిర్వహించనున్నారు. మొదటి మూడింటిని ఈ పాటికే పూర్తి చేసి ఈ నెల 16లోపు వాటికి సంబంధించి విద్యార్థులకు వచ్చిన మార్కులను ఇంటర్‌బోర్డుకి పంపించాల్సి ఉంటుంది.

**ఒకేషనల్ విద్యార్థులకు 10 మార్కులు**

ఒకేషనల్ స్ట్రీమ్ విద్యార్థులకు ఇంగ్లీష్ థియరీ పరీక్షకు 40 మార్కులు.. ప్రాక్టికల్‌కి 10 మార్కులు ఉంటాయి. థియరీలో 40 మార్కులకు గానూ 14 మార్కులు రావల్సి ఉండగా.. ప్రాక్టికల్స్‌లో 10 మార్కులకు గానూ కనీసం 3 మార్కులు సాధించాల్సి ఉంటుంది. కమ్యూనికేటీవ్ ఫంక్షన్‌కి 4 మార్కులు, లిజనింగ్ కాంప్రిహెన్షన్‌కి 4 మార్కులు కాగా రికార్డుకి 2 మార్కులు మొత్తం 10 మార్కులకి ప్రాక్టికల్ పరీక్షను నిర్వహిస్తారు.

# చిరంజీవికి ఆతిథ్యమిచ్చిన గవర్నర్ దంపతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:** టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఎన్డీయే ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో,చిరంజీవికి తెలంగాణ రాజ్‌భవన్ నుంచి ఆహ్వానం అందింది. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారంనాడు చిరంజీవిని ఘనంగా సన్మానించారు. గవర్నర్ ఆహ్వానంతో చిరంజీవి సతీసమేతంగా రాజ్‌భవన్‌కు వచ్చారు. అక్కడ ఆయనకు గవర్నర్ తమిళిసై,ఆమె భర్త డాక్టర్ సౌందరరాజన్ ఆత్మీయ స్వాగతం పలికారు. చిరంజీవికి శాలువా కప్పిన గవర్నర్ తమిళిసై... ఆయన పద్మ విభూషణ్ అందుకోబోతున్న నేపథ్యంలో అభినందనలు తెలిపారు. దీనికి సంబంధించిన ఫోటోలను చిరంజీవి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# ఆటోడ్రైవర్లకు యేటా రూ.12 వేల ఆర్థిక సహాయం

## అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని శాసనసభ వ్యవహారాలు ఐటి పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తామని వారి సంక్షేమం మా బాధ్యత అని శ్రీధర్‌బాబు వెల్లడించారు. రాష్ట్ర ప్రగతి విషయంలో మేం ప్రతిపక్షాల సలహాలు కూడా వింటామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు మంచివి చేసేవైతే కొనసాగిస్తాం ప్రజాసంక్షేమం మా లక్ష్యం.రాజకీయాలు మాట్లాడు కొనేందుకు మనకు చాలా వేదికలు ఉన్నాయి. ఇక్కడ మాత్రం రాష్ట్రప్రగతి గురించి చర్చిందాం అని ఆయన అన్నారు.

**ఆదానిపై'పల్లా-దుద్దిళ్ల' ఆసక్తికర చర్చ**

రైతుబంధు డిసెంబర్ తొమ్మిది తరువాత ఎకరాకు 15వేల చొప్పున పెంచినది రైతులకు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు డెయిలీ సీరియల్ వలే పాత పద్ధతిలో కొంత మందికి మాత్రమే జమచేశారని ఇక ఆదానితో దావోస్‌లో ఒప్పం దాలు కుదుర్చుకోవడం రాహుల్‌గాంధీ స్ఫూర్తికే విఘాతం కలిగించేలా స్థానిక కాంగ్రెస్‌ప్రభుత్వం వ్యవహరిస్తుననదని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదానిని క్రోని కాపిట లిస్ట్‌గా వర్ణించా రని, ప్రధానమంత్రి మోదీకి ఆదానికి ఉన్న వ్యాపార అనుబంధం ఆయన అక్కడ ఎండ గడుతుంటే ఇక్కడ అదే ఆదానితో ఒప్పొందాలు చేసుకుంటున్నారని రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.

# తల్లులకు తనివి తీర మొక్కులు!

## శుక్రవారం ఆడబిడ్డలు పూజలతో మొక్కులు సమర్పణ

## అడవిలో ఎక్కడ చూసినా 10 కిలోమీటర్ల వరకు భక్తులే



**మేడారం, ప్రభాతవార్త :** తల్లులకు లక్షలాది మంది భక్తులు తనివితీరా మొక్కులు సమర్పించారు. ఈ రోజు మాత్రమే సమ్మక్క సారలమ్మ దేవతలను శుక్రవారం అయినందున మొక్కులు తీర్చుకున్నారు. గద్దెలపై భక్తులు మొక్కులు సమర్పించే రోజు అయినందున తండోప తండాలుగా చేరుకున్నారు. లక్షలాదిమంది భక్తులు తలపై బంగారం పెట్టుకుని గద్దెలను చుట్టుముట్టారు. భక్తుల పారవశ్యాన్ని చూసి ఎండోమెంట్ అధికారులు, పూజారులు గేట్లు తెరిచారు. ఆనందంలో మునిగిపోయిన భక్తులు పిల్లాపాపలతో మొక్కుల కింద నిలువెత్తు బంగారాన్ని గద్దెలపై పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. మహాజాతరకు ఇంకా 11 రోజులే మిగిలింది. జాతర ఇంకా నెల ఉండనగా ముందస్తుగానే భక్తులు తరలి వచ్చి దర్శనం చేసుకున్నారు. జంపన్నవాగు పుణ్యస్నానాలు చేసిన భక్తులు కాలి నడకన గద్దెలకు చేరుకున్నారు. చిలకలగుట్ట రోడ్డు, జంపన్నవాగు రోడ్డు, రెడ్డిగూడెం, ఆర్టీసీ వై.జంక్షన్, పస్ర నుండి నార్లాపురం రోడ్డంతా, చింతల క్రాస్ రోడ్డుంతా భక్తులతో కిటకిటలాడింది.

**బారీకేడ్లతో పోలీసులు బందోబస్తు**

తాడ్వాయి మీదుగా మేడారానికి వాహనాలలో భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం రోజే కాకుండా శుక్రవారం రోజు కూడా పెద్ద మొత్తంలో తరలి వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన పోలీసు అధికారులు శివరాంసాగర్ చెరువు ఆర్టీసీ వై.జంక్షన్ జంపన్నవాగుకు వెళ్ళే రోడ్డు, చిలకలగుట్ట గుట్ట వైపు రోడ్డు, మేడారంలోని బొడ్రాయి వద్ద బారీకేడ్లను నిలుపు దల చేశారు.

**నల్లాలు విడిచిన అధికారులు.. దాహం తీర్చుకున్న భక్తులు**

శుక్రవారం రోజు భారీగా భక్తులు తరలి వస్తారని గమనించిన నీటి పారుదల శాఖ అధికారులు నల్లాలను జాతర పరిసర ప్రాంతాలలో విడిచారు. గడిచిన మూడు రోజుల నుండి నల్లాలు రావడంతో భక్తులు ఆ నీటిని తాగి దాహం తీర్చుకుంటున్నారు. వారం రోజుల క్రితం నుండి సాగు నీరు దొరకక పోవడంతో బయట క్యాన్‌లలో కొనుగోలు చేసుకుని వంట వార్పు చేసుకునే వారు. కానీ ఆర్‌డబ్ల్యూఎస్ పనులు పూర్తి అయ్యాయి. దీంతో పాటు మిషన్ భగీరథ పైపులైన్ పనులు కూడా పూర్తి కావడంతో బోర్ల నుండి పైపు లైన్‌ల ద్వారా తాగునీటిని సప్లై చేశారు. గద్దెలకు కిలో మీటర్ పొడువునా జాతర పరిసరాల్లో త్రాగునీరు వదలడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆర్థిక, సాగునీటి వ్యవహారాల పాపాల భైరవుడు హరీశ్: సిఎం రేవంత్

## కృష్ణా బోర్డుకు మేము ప్రాజెక్టులు అప్పగించలేదు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## మా హయాంలో ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదు: హరీశ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 , ప్రభాతవార్త :** క్రిష్ణా రివర్ బోర్డు మేనేజిమెంట్ (కెఆర్ఎంబి) కి క్రిష్ణా జలాల అప్పగింతపై శాసనసభలో అధికార, ప్రధాన ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. బోర్డు అప్పగించేపని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆర్థిక వ్యవహారాలు, సాగునీటి వ్యవహారాల పాపాల భైరవుడు హరీశ్‌రావు అని ఆయన వ్యాఖ్యానించారు.

2014 పునర్విభజన చట్టంలోనే ఉందని, గడచిన పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఆనాడు ఎంపీగా కేసిఆర్ , రాజ్యసభ సభ్యుడిగా కేశవరావు ఉన్నారని అప్పుడెందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేక పోయారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో జరగని అన్యాయం కేసిఆర్ హాయాంలో జరిగిందని,కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు రంగారెడ్డితో పాటు ఎస్ఎల్‌బిసి టన్నెల్ విషయంలో కేసిఆర్ ద్రోహం చేశారని సిఎం విరుచుకుపడ్డారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లాలో 3.5 లక్షల ఎకరాలకు సాగునీరందించే ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును మంజూరు ఇప్పించారని, ఏడాదిలో పూర్తయ్యే ఈ ప్రాజెక్టును పదేళ్లయినా పూర్తి చేయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎంపి నామానాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ లోక్‌సభలో ఇచ్చిన సమాధానంతో జలాల అప్పగింత కుట్రకు పాత్రదారులు కేసిఆర్ అని తేలిపోయిందని రేవంత్ ఆరోపించారు.

**మంత్రి ఉత్తమ్,హరీష్ వాగ్వాదం**

కేంద్రానికి ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారంపై నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ సభ్యుడు హరీష్ రావు మధ్య వాగ్వాదం జరిగింది. ప్రభుత్వమే ప్రాజెక్టులను అప్పగించిందని, అందుకు సంబంధించి కెఆర్ఎంబి మినిట్స్‌ను హరీష్ చదివి వినిపించగా, అదే మినిట్స్‌లో తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి బదులిచ్చారు. ఇదే సందర్భంగా ఈ నెల 12 న సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సిఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# సంకీర్ణానికే పాకిస్థాన్ ఓటర్ల మొగ్గు!

## నవాజ్‌షరీఫ్, పిపిపి భుట్టో పార్టీల కసరత్తులు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 9:** పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ మద్దతున్న స్వతంత్ర అభనయర్థులు ముందంజలో ఉన్నారు. ఇప్పటివరకూ 61స్థానాల్లో గెలిచినట్లు స్థానిక మీడియా పేరొనకంటున్నది. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ఎన్‌పార్టీకి 3 సీట్లు, పిపిపికి 34 సీట్లు వచ్చినట్లు తెలిపింది. ప్రభుత్వం ఏర్పాటుకు కనీసం 135 సీట్లలో గెలుపొందాల్సి ఉంది. ఇలా ఒకవైపు ఓట్ల లెక్కింపు కొనసాగు తుండగానే పిఎంఎల్‌ఎన్ పాక్‌లో అతిపెద్దపార్టీగా అవతరించిందని నవాజ్ షరీఫ్ ప్రకటించుకున్నారు. ఇతరపార్టీలతోకలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుదిశగా షరీఫ్ పావులు కదుపుతున్నారు. ఎన్నికల ఫలితాలను గౌరవిస్తున్నానని, దేశ పునిర్నర్మాణం దిశగా సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకుగాను ఇతర పార్టీలు తమతో చేతులు కలపాలని పిలుపునిచ్చారు. సంక్షోభపరిస్థితులనుంచి దేశాన్ని బయటకు తీసుకురావడంలో అన్ని సంస్థలు కలిసి సానుకూల పాత్రపోషించాలని కోరారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు పిపిపి, జెయుఐఎఫ్, ఎంక్యూయెంపి తదితరపార్టీలతో సంప్రదింపులు జరపాలని సోదరుడు షెహబాజ్‌కు సూచించినట్లు తెలిపాడు.



# కళలు, సాహితీవేత్తలకు ప్రభుత్వ ప్రోత్సాహం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

## గురు సహస్రావధాని డా. కడిమిళ్లకు

## కె.వి.రమణ జాతీయ జీవనసాఫల్య పురస్కార ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** గురువు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కళా సంస్థలు ఉండడం, పాపభీతి వల్లనే ప్రపంచ వ్యవస్థ మనుగడసాగిస్తుందని, అందుకే తమ ప్రభుత్వం గ్రామీణస్థాయి నుండి కళలు, కళాకారులు, సాహితీవేత్తలను ప్రోత్సహిస్తుందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈనాటి సామాజిక పరిస్థితులు, రుగ్మతలు, రకరకాల ద్వేష విద్వేషాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని, మనం ఎంతగా అభివృద్ధి చెందినా చదివేస్తే ఉన్నమతిపోయిందన్న చందంగా ప్రమాణాలు తగ్గిపోయి చదువు అర్ధ పరమార్థమే అంతరించిపోయి తనకుతాను సంస్కరించుకొని సమాజాన్ని సంస్కరించుకోవాలన్న దానికి భిన్నంగా కొనసాగుతుందని వాపోయారు. 1969 తొలిదశ ఉద్యమంలో యువత తుపాకి గుండ్లకు ఎదురొడ్డితే మలిదశ ఉద్యమంలోనే ప్రతీ చిన్నవిషయానికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీనికి కారణం సినిమాలు, టీవిలు, వాట్సప్‌లు తదితర ఎన్నోవ్యసనాలని, పోయిన విద్యాప్రమాణాలు తీర్చిదిద్దాల్సిన అవసరముందని ఇందుకు త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి పరిష్కార మార్గానికి అందరినీ భాగస్వాములను చేస్తామని మంత్రి స్పష్టంచేస్తూ పుట్టినరోజు సందర్భంగా డా. కె.వి.రమణ, లత దంపతులను ఘనంగా సత్కరించారు.శ్రీ విద్యాశంకర భారతీస్వామిజీ డా. కె.వి.రమణాచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయన్ను శ్రీపుష్పగిరిపీఠం ధర్మాధికారిగా నియమిస్తున్నామని ప్రకటించి, అందరం కలిస్తే ఒక్కటేనని, మోహం వదిలితే మోక్షం తప్పక లభిస్తుందని, అది గురువులు, ఆధ్యాత్మికవేత్తలతోనే సాధ్యమన్నారు. వంశీ ఇంటర్నేషనల్, భారత్ నెలకొల్పిన ప్రతిష్టాత్మక డా. కె.వి.రమణ జాతీయ జీవన సాఫల్య పురస్కారం సంస్థ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు శిరోమణి డా. వంశీరామరాజు నిర్వహణలో విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణ 72వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య సభాధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం శ్రీపుష్పగిరి పీఠాధీశ్వరులు అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి విశిష్ట అతిథులు కె.వి.రమణాచారి దంపతులు, తనికెళ్ల భరణి, నంగునూరి చంద్రశేఖర్ తదితరులతో కలిసి డా. కడిమెళ్ల వరప్రసాద్ దంపతులనుసత్కరించి డా. కె.వి.రమణ జాతీయ జీవనసాఫల్య పురస్కారం ప్రదానంచేసి మాట్లాడారు.



డా. కడిమెళ్ల వరప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించి డా. కె.వి.రమణ జాతీయ జీవనసాఫల్య పురస్కారం ప్రదానం చేస్తున్న దృశ్యం

# హైదరాబాద్ అభివృద్ధికి చర్యలు తీసుకోండి: అక్బరుద్దీన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** సమస్యల నివారణపై సర్కార్ దృష్టిసారించాలని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ కోరారు. శుక్రవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ రంజాన్‌పై ఎన్నికల షెడ్యూల్‌లోగా సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పాతబస్తీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు అధునాతన విధానాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దివంగత వైఎస్ సీఎంగా ఉన్న సమయంలోనే తాను మొదటిసారి హైదరాబాద్‌లో మెట్రో రైల్‌కు ప్రతిపాదన చేశానని, పాతబస్తీలో మెట్రో రైల్ పనులకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

# రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు

## ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:** ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు పదేళ్ల క్రితం ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టు శుక్రవారం తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్ లేదా చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి తరలించాలని బిఆర్ఎస్ నాయకులు జగదీశ్‌రెడ్డి,కల్వకుంట్ల సంజయ్, సత్యవతి రాథోడ్,మహమ్మద్ అలీలు గతంలో సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నందున కేసును ప్రభావితం చేస్తారని... దర్యాప్తు పారదర్శకంగా జరగదనే అనుమానాలను వారు పిటీషన్‌లో వ్యక్తం చేశారు. ఈ పిటీషన్‌పై విచారణ జరపిన జస్టిస్ బిఆర్ గవాయ్,జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య బెంచ్... రాష్ట్ర ప్రభుత్వానికి,ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నోటీసులపై నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రేవంత్‌రెడ్డి టిడిపిలో ఉన్న సమయంలో 2015లో ఈ కేసు నమోదైంది. నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌ను రేవంత్‌రెడ్డి కలిసి డబ్బులు ఇస్తున్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇప్పుడు రేవంత్‌ంరెడ్డి సిఎం అయ్యాక మరోసారి ఈ కేసు తెరపైకి వచ్చింది.

# శివబాలకృష్ణ నేరాంగీకార పత్రంలో సంచలన విషయాలు

## హెచ్‌ఎండిఎ మాజీబాస్ ఆదేశాలతోనే గోల్‌మాల్ వ్యవహారాలు.. కోట్లాది రూపాయలు ముడుపులిచ్చాను

## మరికొందరు ఉన్నతాధికారులకూ వాటా ఉంది

## హెచ్‌ఎండిఎ మాజీ బాస్‌పై కేసు నమోదుకు ఎసిబి సిద్ధం

## బెయిల్ పిటిషన్‌పై విచారణ 12వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన హెచ్‌ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసుకు సంబంధించి నిందితుడి నేరాంగీకా ర పత్రంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూశాయి. హెచ్‌ఎండిఎ మాజీ బాస్, ఐఎఎస్ కూడా అయిన ఉన్నతాధికారి ఆదేశాల మేరకే తాను గోల్‌మాల్ వ్యవ హారాలు నడిపినానని, ఇందుకుగానూ సదరు ఉన్నతాధికారికి కోట్లాది రూపాయలు ముడుపులుగా ఇచ్చానని శివబాలకృష్ణ తన నేరాంగీకార పత్రంలో వెల్లడించాడు. కాగా శివబాకృష్ణ వెల్లడించిన నేరాంగీకార పత్రం ఆధారంగా హెచ్‌ఎండిఎ మాజీ బాస్‌పై కేసు నమోదుకు ఎసిబి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ విషయమై ఎసిబి అధి కారులు సర్కారుకు లేఖ రాయనున్నట్లు సమాచారం. మరోవైపు తన తప్పుడు పనుల వెనుక హెచ్‌ఎండిఎకు చెందిన మరికొందరు పై అధికారుల పాత్ర కూడా వుందని శివబాలకృష్ణ చెప్పాడని సమాచారం. తన బినామి ఆస్తుల వెనుక తన కుటుంబ సభ్యులకన్నా హెచ్‌ఎండిఎ మాజీ బాస్‌తో పాటు కొందరు అధికారుల హస్తం ఎక్కువగా వుందని అతగాడు చెప్పినట్లుగా తెలిసింది.

హెచ్‌ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో తవ్వినకొద్దీ అక్రమాలు వెలుగులోకి వస్తూనే వున్నాయి. మొదట్లో శివబాలకృష్ణ అక్రమాస్తులు వంద కోట్ల రూపాయల వరకు వుండవచ్చని భావించిన ఎసిబి అధికారులకు అతన్ని ఎనిమిది రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన తరువాత ఇది కాస్త 250 కోట్ల రూపాయలుగా తేలింది. ఇదంతా అనధికార లెక్కగా ఎసిబి అధికారులు చెబుతున్నారు. ఈ గోల్‌మాల్ బాపతులో హెచ్‌ఎండిఎ మాజీ బాస్ ఐఎఎస్‌గా వున్న ఓ ఉన్నతాధికారి పాత్ర తేలడం సంచలనం రేపింది. సదరు ఐఎ ఎస్ అధికారి హెచ్‌ఎండిఎకు బాస్‌గా వున్న సమయంలో శివబాలకృష్ణ హెచ్‌ఎండిఎలో ఏళ్ల తరబడి చక్రం తిప్పడం గమనార్హం. సదరు ఐఎఎస్ అధికారి హెచ్‌ఎండిఎకు బాస్‌గా వున్నప్పుడే శివబాలకృష్ణ రెరా కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహించడం గమనార్హం. హెచ్‌ఎండిఎలో డైరక్టర్‌గా పనిచేసిన శివబాలకృష్ణ ఇదే సమయంలో రెరాకు కార్యదర్శిగా కూడా వుండడంతో అడ్డగోలుగా ఫైళ్లపై సంతకాలు చేయడం, అందినకాడికి దోచుకోవడం జరిగిందని ఎసిబి అధికారులు తేల్చారు. శివార్లలోని అక్ర మ లేఅవుట్లకు ఇష్టానుసారం అనుమతులు ఇవ్వడం, 111 జిఓ కింద వున్న వందలాది ఎకరాల్లో అడ్డగోలుగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించేందుకు సంబంధించి న ఫైళ్లపై శివబాలకృష్ణ చిత్తం వచ్చినట్లు సంతకాలు చేయడం వెనుక హెచ్‌ఎండిఎ మాజీ బాస్ హస్తం వుందని ఎసిబి తేల్చింది. హెచ్‌ఎండిలో డైరక్టర్ స్థాయిలో వున్న అధికారి వందల కోట్ల రూపాయల ఆ స్తులు సంపాదించడం వెనుక గల అదృశ్య శక్తి ఎవరై వుంటారా...? అనే విషయమై ఎసిబి ఆరా తీయగా ఐఎఎస్ అధికారి అయిన హెచ్‌ఎండిఎ మాజీ బాస్ పేరు వెలుగు చూసింది. మొదట సదరు ఐఎఎస్ అధికారిని ఎసిబి కేవలం అనుమానించగా శివబాలకృష్ణ నేరాంగీకార పత్రంలో సదరు అధికారి అవినీతికి సంబంధించి పూర్తి వివరాలు బట్టబయలైనట్లుగా తెలిసింది. నార్సింగి పరిధిలో గల వివాదంలో వున్న భూమి తాలూకు ఈ డబ్బులు అందాయని శివబాలకృష్ణ చెబుతుండగా ఇదే త రహాలో అదే ప్రాంతంలో వివాదంలో వున్న మరికొన్ని భూముల ఫైళ్లు కూడా సదరు ఐఎఎస్ అధికారి హయాంలోనే క్లియర్ అవడం, వీటిని శివబాలకృష్ణ ఒకే చేసిన విషయాన్ని పరిశీలించిన ఎసిబి ఈ ముడుపులు 50 కోట్ల రూపాయల నుంచి వంద కోట్ల రూపాయల వరకు వుండి వుంటుందని భావిస్తున్నారు.

ఇదిలావుండగా శివబాలకృష్ణ ఇచ్చిన నేరాంగీకార పత్రంలో వెల్లడించిన వివరాల ఆధారంగా హెచ్‌ఎండిఎ మాజీ బాస్‌పై కేసు నమోదుకు ఎసిబి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ విషయమై ఎసిబి అధికారులు సర్కారుకు లేఖ రాయనున్నట్లు తెలిసింది. సదరు ఐఎఎస్ అధికారిపై సర్కారు ఇప్పటికే ఆగ్రహంగా వుండడంతో ఎసిబి లేఖకు సానుకూలంగా స్పందించే అవకాశాలు వున్నాయి. ఒకవేళ అదే జరిగితే ఆయనపై వేటు పడే వీలుండడంతో పాటు ప్రాసిక్యూషన్ కూడా జరిగే అవకాశాలున్నా యి. వారం రోజుల్లో దీనిపై ఏదో ఒక నిర్ణయం వెలువడే వీలుంది. మరోవైపు శివబాలకృష్ణ సోదరుడు శివనవీన్ కుమార్‌ను మరింతగా విచారించేందుకు ఎసిబి అధి కారులు అతన్ని కస్టడీ కోరనున్నారు. ఈ మేరకు ఎసిబి అధికారులు నాంపల్లి ఎసిబి కోర్టుకు లేఖ రాయనున్నారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి దీనిపై విచా రణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేశారు.

# ఆప్రాన్ పొడవు పెంచితేనే మేడిగడ్డకు భవితవ్యం

## సిడబ్ల్యుపిఆర్ఎస్ నివేదిక స్పష్టం

## టిఎస్ఇఆర్ఎస్ అన్నారం సుందిళ్లకు ఆప్రాన్ పొడువు పెంపునకు మొగ్గు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో ప్రధాన బ్యారేజి మేడిగడ్డ భవితవ్యం ఆప్రాన్ పొడవు పెంచితే అందులో నీటిని నిలుపుకోవడానికి వీలవుతుందని సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ పూనే నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మేడిగడ్డ బ్యారేజి గత సంవత్సరం 21అక్టోబర్ సాయంత్రం ఆరున్నరకు కుంగిపోయిన నాటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు కొనసాగింపుపై రాష్ట్రప్రభుత్వం అనేక మంది నిపుణులతో తనిఖీలు నిర్వహిస్తున్నది. సాంకేతికపరమైన లోపాలను సవరించడానికి సిడబ్ల్యుపిఆర్ఎస్ పూనే ఇంజనీర్లను సంప్రదించారు. నీటి వేగం సెకన్‌కు 3.6 మీటర్లు మించి ఉండకూడదు కానీ మేడిగడ్డలో నీటి వేగంలో మార్పు ఉన్నట్లు పూనే అధికారులు గుర్తించినారు. నీటి వేగంకు అనుగుణంగా మేడిగడ్డ వద్ద ఆప్రాన్ పొడవు 50నుంచి 60అడుగల వరకు పెంచితే నీటిని నిల్వచేయడానికి అదే విధంగా బ్యారేజి కట్టడం దెబ్బతినకుండా ఉండటానికి వీలవుతుందని సిడబ్ల్యు పిఆర్‌సి నివేదికలో పేర్కొనట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదే విధంగా టిఎస్ఇఆర్ఎస్ నిపుణులు కూడా సుందిళ్ళ అన్నారం బ్యారేజి ఆప్రాన్ పొడవు 40నుంచి 50 వరకు పెంచాలని భావిస్తున్నారు. ఈ మరమ్మతుకు కనీసం 5వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.



# గోపీచంద్ 'భీమా' ఫస్ట్‌సింగిల్

మాచో స్టార్ గోపీచంద్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా ..మేకర్స్ ఫస్ట్ ఆఫర్ టీజర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎ.హర్ష దర్శకత్వం వహించారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ లావిష్‌గా నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ ఏదో ఏదోమాయ.. సాంగ్‌ను విడుదల చేశారు.. టీజర్ ప్రధానంగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను, గోపీచంద్ పాత్రనుటఫ్‌కాఫ్‌గా పరిచయం చేయటంపై దృష్టి పెట్టారు. ఫస్ట్‌సింగిల్ ద్వారా భీమా ప్రేమకథను ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ సంగీతం అందించారు..అద్భుతమైన రొమాంటిక్ నెంబర్‌గా రూపొందింది.. కళ్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. గోపీచంద్ మాళవిక జంట తెరపై లవ్లీ,బ్యూటిఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. అనురాగ్ కులకర్ణి వాయిస్‌కట్టిపడేసేలా ఉంది.. ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్ మరో హీరోయిన్‌గా నటించింది. మహాశివరాత్రి కానుకగా మార్చి 8న థియేటర్లలో ఈచిత్రం రానుంది.

# 'కథా కేళి' షూటింగ్ కంప్లీట్

సతీష్ వేగేశ్న చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. ఆయన కథాకేళి చిత్రంతో తన కుమారుడు యశ్విన్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. చింతా గోపాలకృష్ణారెడ్డి సమర్పణలో శతమానం భవతి ఆర్ట్స్ బ్యానర్‌పై సతీష్ వేగేశ్న దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈమూవీ టీజర్‌ను దిల్‌రాజు విడుదల చేశారు. అది ఎంతగానో వైరల్ అయ్యింది. తాజాగా



ఈచిత్రానికి సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. సతీష్ వేగేశ్న ఈ మూవీ షూటింగ్‌ను పూర్తిచేశారు. యూనిట్ షూటింగ్‌కు ప్యాకప్ చెప్పేసింది.సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ ప్రకటించారు. ఇక చివరి రోజున యూనిట్‌అంతా కూడ సందడి చేసింది.. ఈమేరకు మేకర్స్ షేర్ చేసిన ఫొటోలు వైరల్ అయ్యాయి.. ఎస్‌కె బాలచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# లక్కీగాళ్ వారంలో రెండు రిలీజ్‌లు



ఇండస్ట్రీలో కొందరు భామలకు ఒకేసారి బోలెడు ఆఫర్లు వస్తుంటాయి..కాగా హీరో యిన్స్ విషయంలో ఎపుడూ వెలితిగా ఉండే టాలీవుడ్‌లో కొద్దిగా టాలెంట్ చూపించే హీరోయిన్స్‌కు అవకాశాల మీద అవకాశాలు వచ్చిపడుతుంటాయి. తాజాగా కావ్యథాపర్‌కు కూడ తెలుగులో బోలెడు అవకాశాలు వరించాయి.. మొదటిసినిమా ఈ మాయ పేరేమిటో..తో టాలీవుడ్ తెరంగేట్రం చేసిన ఈ భామ ఇపుడు ఏక్ మినీ కథతో హిట్ అందుకుంది.. ఈసినిమా ఓటిటి రిలీజ్ అయినా కూడ అక్కడ హిట్‌తోపాటు ఫాంలోకి వచ్చింది.. ఇక తెలుగులో ఈ భామ రెండు మంచి ఆఫర్లు అందుకుంది.. రవితేజతో ఈగల్ సినిమా చేసింది.. సందీప్ కిషన్‌తో ఊరు పేరు భైరవ కోన సినిమాలో నటించింది. ఈరెండు సినిమాల్లో అమె క్యారెక్టర్ రోల్ చాలా ఇంపార్టెంట్‌గా ఉంటుందని తెలిసింది.. ఈ రెండు చిత్రాలూ వేర్వేరు డేట్స్‌తో మొదలైనా కూడ రిలీజ్‌లు మాత్రం వారం గ్యాప్‌తో ఉన్నాయి.. ఫిబ్రవరి 9న రిలీజ్ అయ్యింది. ఫిబ్రవరి 16న ఊరుపేరు భైరవకోన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రం లో కావ్యాథాపర్ సెకండ్ హీరో యిన్‌గా చేసింది.. ఇలా రెండు వారాల గ్యాప్‌లో ఆమె సినిమాలు రిలీజ్ కావటం. .నిజంగా ఆమె లక్కీగాళ్ అని అంటున్నారు.




న్యూ ఫోటో లుక్: ప్రియా ప్రకాష్ వారియర్

# సిద్ధు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అనతికాలంలోనే ప్రేక్షకులకు ఇష్టమైన నటుడిగా మారిపోయారు... సిద్ధు పలుచిత్రాలతో ప్రేక్షకులను మెప్పించినప్పటికీ , ముఖ్యంగా ఆయన నటించిన డీజే టిల్లు చిత్రం కల్ట్ స్టేటస్ సాధించింది.. ఐకానిక్ క్యారెక్టర్ టిల్లుతో ప్రేక్షకులను మరోసారి ఆలరించాలని నిర్ణయించుకున్న సిద్ధు డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ చేస్తున్నారు.. ఈసినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి టిల్లుని, అతని చేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల ఆయన పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఎంతగానో ఆకట్టుకుం



టోంది.. రాత్రి వేళలో కారు నడుపుతూ తన పక్కనే ఉన్న లిల్లీ నుంచి టిల్లు ముద్దును పొందటం గ్లింప్స్‌లో చూడవచ్చు. థమన్ సంగీతం అందిస్తున్నారు. మలిక్‌రామ్ దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ ఏడాది మార్చి29న ప్రపంచవ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'ఐ హేట్ లవ్' రిలీజ్ డేట్

సుబ్బు, శ్రీవల్లి, కిట్టయ్య ప్రధాన పాత్రల్లో ఐహేట్ లవ్ అనే చిత్రంరాబోతోంది.. ఫిబ్రవరి 16న ఈచిత్రం థియేటర్లలోరాబోతోందని మేకర్స్ తెలిపారు. ఈసందర్భంగా ప్రముఖ దర్శకుడు వీరశంకర్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. సహజత్వంగా బాగా తీశారని అన్నారు. ఆయా వర్గాలకు ఈచిత్రం నచ్చుతుందని



తెలిపారు. ఈచిత్రం మంచి సక్సెస్ అవుతుందని మంచిచిత్రాన్ని ప్రేక్షకులు ఎపుడూ ప్రేక్షకులు ఆదరిస్తారన్నారు.. నిర్మాత డాక్టర్‌బాల రవి (యుఎస్‌ఎ) మాట్లాడుతూ, కథ పరంగా ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించామని తెలిపారు. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో మా సినిమాను అంత ప్రశాంతంగా ఆస్వాదించవచ్చున్నారు. కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ పాలగుమ్మి వెంకట కృష్ణ, దర్శకుడు వెంకటేష్.వి తదితరులు మాట్లాడారు. పెద్దపల్లి రోహిత్ సంగీతం అందించారు.. అంగర శివసాయిగౌడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# విక్రమ్ 62వ ప్రాజెక్టులో ఎస్‌జె సూర్య జాయిన్...

విలక్షణ నటుడు, ప్రముఖ హీరో చియాన్ విక్రమ్ ప్రస్తుతం తన 62వ ప్రాజెక్టు చేస్తున్నారు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో చేస్తున్నారు. ఈప్రాజెక్టుకు ప్రస్తుతం చియాన్ 62 అని వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఈక్రేజీ ప్రాజెక్టులోకి విలక్షణ నటుడు ఎస్‌జేసూర్య కూడ ఎంట్రీ ఇచ్చారు.. శుక్రవారం ఈ విషయాన్ని యూనిట్ ప్రకటించింది.. ఎస్‌యు అరుణ్‌కుమార్ గతంలో సేతుపతి, సింధుబాద్ , ఇటీవల హిట్ 'చిత' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. చియాన్ విక్రమ్ ఈసినిమాలో ఓ డిఫరెంట్ పాత్రలోకన్పించనున్నారు.. ఈచిత్రానికి జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. శిబు థమీన్ కుమార్తె రియాశిబు ఈచిత్రాన్ని హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈప్రాజెక్టుకు సంబంధించి ప్రొడక్షన్ హౌస్ గతంలో ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేసి అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. ఇపుడు విలక్షణ నటుడు ఎస్‌జె సూర్య ఎంట్రీతో మరింత ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశారు. ఈచిత్రంలో ఎస్‌జె సూర్య మునుపెన్నడూ చూడని పాత్రలో కన్పిస్తారని యూనిట్ తెలిపింది.



# 'సముద్రుడు' టీజర్ రిలీజ్

క్రీరత్న ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరోహీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సముద్రుడు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈ నేపథ్యంలో తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్‌చే టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు నగేష్ నారాదాసి మాట్లాడుతూ, మత్స్యకారుల జీవితాలను



ప్రతిబింభిస్తూ రూపొందిన చిత్రమన్నారు.. మా చిత్రంలో పెద్ద ఆర్టిస్టులు అందరూ నటించారన్నారు.. మే 3న ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రంరాబోతోందని తెలిపారు. తెలుగు ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో రమాకాంత్ మాట్లాడుతూ, అన్ని కమర్షియల్ హంగులతో ఈచిత్రం ఉంటుందన్నారు. రమాకాంత్, అవంతిక, భానుశ్రీ, సుమన్, శ్రవణ్, రామరాజు, రామ్‌ప్రేమి, సమ్మెట గాంధీ తదితరులు నటిస్తున్నారు.

# హాట్ లుక్ బ్యూటీ

దిశాపటానీ ...బాలీవుడ్ క్రేజీ బ్యూటీ.. ఇటీవల నిరంతరం సోషల్ మీడియాల్లో ఈ బ్యూటీ షేర్‌చేసే ఫొటోలు, వీడియోలకు యువత మైండ్ బ్లాక్ అవుతోందనే టాక్ విన్పిస్తోంది. తాజాగా దిశా షేర్ చేసిన ఓ ఫొటోషూట్ ఒక్కసారిగా అగ్గిరా జేసింది.. మెరుపులు, మిరుమిట్లు ఛమీన దుస్తు ల్లో స్టన్నర్‌గా కన్పిం చింది. ఆమె అందమైన డిజైనర్ దుస్తుల్లో స్టైలిష్‌గా క్యాట్ వ్యాక్ చేస్తూ అలరించింది. ఇక ఎంపిక చేసుకున్న ఔట్‌ఫిట్‌లో దిశా అందాల మిలమిలలకు మతులు చెడిపోయాయ్..అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.. ప్రస్తుతం ఈ ఫొటోగ్రాఫ్స్, వీడియోను సోషల్‌మీడియాలో వైరల్‌గా యూత్ షేర్ చేస్తోంది. దీనికి అద్భుతమైన క్లిక్‌లు వ్యూస్ దక్కుతు న్నాయి. కాగా దిశాకు ఇన్‌స్టావేదికగా ఉన్న లక్షల్లో ఫాలోవర్స్‌కు ఇది మంచి ఫీస్ట్ అనే చెప్పాలి.. కెరీర్ పరంగా చూస్తే ప్రభాస్‌తో చేస్తున్న కల్కి మూవీ త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. కాగా లోఫర్ మూవీ తర్వాత చాలా గ్యాప్‌తో దిశా ఈ భారీపాన్‌ఇండియా మూవీలో ఛాన్స్ దక్కించుకుంది..



# 'మంచి స్పందన వస్తోంది'

దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడినడ పాదయాత్ర ఆధారంగా రూపొందన సినిమా యాత్ర. తెలిసిందే.దీనికి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం 'యాత్ర 2'. వైఎస్ పాత్రలో మమ్ముట్టి,జగన్ పాత్రలోకోలీవుడన స్టారన జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఎపిలో పరిస్థితులు, జగన్ పాదయాత్ర ఆధారంగా యాత్ర 2ను రూపొందించారు..ఈనెల 8న విడుదలైంది.. ఈ సందర్భంగాయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. దర్శకుడు మహి. వీ రాఘవ్ మాట్లాడుతూ. ఈచిత్రం పొలిటికల్ మూవీ కాబట్టి భిన్నాభిప్రాయాలు రావటం సహజమని అన్నారు కానీ ఓ స్టోరీ టెల్లర్‌గా, నేను అనుకున్న కథ, స్క్రీన్‌ప్లే తీశానని అన్నారు. చాలా మందికి నా సినిమా నచ్చిందన్నారు.. అందరూ తమ అభిప్రాయాలు పంచుకున్నారని తెలిపారు. కథకు తగినట్టు పాత్రలు పెట్టుకున్నానని అన్నారు. ఎపిసిఎం జగన్ ఇంకా ఈసినిమా చూడలేదని, త్వరలో చూస్తారని తెలిపారు. త్వరలోనే సేవ్ ది టైగర్స్ 2 రాబోతోందని, నేను ఒకథను రాయటానికే టైం పడుతుందని, నిదానంగానే సినిమాలు చేస్తానని అన్నారు. కొంత బ్రేక్ తీసుకుని సినిమాలు చేయాలని అనుకుంటున్నట్టు తెలిపారు.



# పాటలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు




**ఒక్కొక్కరికీ ఒక్కో రకమైన అభిరుచి ఉంటుంది. కేరళకు చెందిన పద్దెనిమిదేళ్ల సుచేతకు తన పాటలతో వరల్డ్ రికార్డులు సాధించాలన్నది కల. అందుకోసమే అలుపెరగని కృషి చేస్తోంది. గతంలో 120 భాషల్లో 7 గంటలు పాడి, గిన్నిస్ వరల్డ్ రికార్డుని అందుకుంది. తాజాగా 9 గంటల్లో 140 భాషల్లో పాడి మరోసారి ఆ ఘనత సాధించింది.**

సంగీతానికి సరిహద్దులుండవు. అందుకే, దేశవిదేశీ భాషల్లో నా ప్రతిభను నిరూపించుకోవాలనుకుంటున్నా' అంటోంది గాయని సుచేత సతీష్, ఆమె స్వస్థలం కేరళలోని కన్నూర్. తల్లి సుమిత గృహిణి. తండ్రి సతీష్ డెర్మటాలజిస్టు. ఆయన వృత్తిరీత్యా సుచేత కుటుంబం ఆమె చిన్నతనంలోనే దుబాయ్‌లో స్థిరపడింది. బిడ్డ

**కడుపులో ఉన్నప్పుడే..** ఆ దంపతులు తమకు ఎవరు పుట్టినా వారికిష్టమైన రంగంలో ఎదగనివ్వాలని అనుకున్నారట. అందుకే, సుచేతసంగీతంపై ఆసక్తి చూపించడంతో దాన్ని గుర్తించి ప్రోత్సహించారు. అలా మూడేళ్ల వయసు నుంచే కర్ణాటక సంగీతం నేర్చుకోవడం ఆరంభించిందామె. ఎనిమిదేళ్లకు హిందుస్థానీ సంగీతంలో పట్టు తెచ్చుకుంది. మలయాళం, తమిళం, తెలుగు, గుజరాతీ, బెంగాలీతోపాటు ఫ్రెంచ్, హంగేరియన్, జర్మన్ వంటి విదేశీ భాషల్లోనూ పాడటం నేర్చుకుంది. ఈ ప్రత్యేకతకు ఓ గుర్తింపు తెచ్చుకోవాలని భావించి గిన్నిస్‌బుక్ స్థానం కోసం యత్నించింది. .

**మరోసారి బ్రేక్ చేసి..** సుచేత పన్నెండేళ్ల వయసులో 85 భాషల్లో పాడగలిగింది. 2021లో ఏడుగంటల్లో 120 భాషల్లో తన గాత్రాన్ని వినిపించి రికార్డు సృష్టించింది. తర్వాత పుణెకు చెందిన మంజుశ్రీవోక్ దాన్ని బ్రేక్ చేయగా, సుచేత తాజాగా 140 లాంగ్వేజ్‌స్‌లో పాడి మరోసారి గిన్నిస్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అంతేకాదు, ఈసారి వాతావరణ మార్పులపై కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పనిచేసింది. ఇందుకు 'కన్సర్ట్ ఫర్ క్లైమేట్'ని వేదికగా చేసుకుంది. దీనికోసమే తాను 145 భాషల్లో పాడగలిగినప్పటికీ, వాతావరణ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే దేశాల ప్రాతినిధ్యానికి సూచికగా 140 నంబరును ఎంచుకుంది. నాకు పదేళ్లప్పుడు నాన్న స్నేహితురాలైన ఓ జపనీయురాలి దగ్గర జపనీస్ పాట విన్నాకే.. బహుభాషల్లో పాడాలన్న ఆసక్తి మొదలైంది. ఏం నేర్చు కున్నా రెండు మూడు గంటల్లోనే దాన్ని ఒంటపట్టించుకోగలగడం నా అదృష్టం అనే సుచేత. తన సుస్వరాలను మ్యూజిక్ బియాండ్ బౌండరీస్ పేరుతో ప్రదర్శిస్తోంది. □

# నాట్యంతో మట్టికి రూపమిస్తూ..



**సాధారణంగా శాస్త్రీయ నృత్య ప్రదర్శనలంటే ఏం గుర్తొస్తాయి? తగ్గ వస్త్రధారణ, వేదికపై తాళానికి తగ్గట్టుగా చేసే అభినయం అవునా! మట్టి వస్తువులను అందంగా తీర్చిదిద్దడం కూడా అభినయమే అంటారు విద్యా తిరునారాయణ్.అందుకే ఈ రెంటినీ కలిపి ప్రత్యేక నృత్యరూపకంగా తీర్చిదిద్దారీమె.**

**అదెలాగో తెలుసుకుందాం..**

ఊహ తెలిసినప్పటి నుంచీ విద్యకి నృత్యమే లోకం. భరతనాట్యంలో ప్రావీణ్యం సంపాదించిన ఆమె దాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనుకున్నారు. చెన్నైకి చెందిన విద్య, మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్, ఫైన్షియల్ ఆర్ట్స్‌లో పిజి డిప్లొమాతోపాటు లండన్ యూనివర్సిటీ నుంచి కల్చరల్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్‌లో ఎంఎ చేశారు. 1994లో సంకల్పం పేరుతో అంతర్జాతీయ టూరింగ్ డ్యాన్స్‌ని ప్రారంభించారు. విదేశాల్లో ప్రదర్శనతో పాటు కొన్ని నృత్య రూపకాలకు కొరియోగ్రఫీ కూడా చేశారు. ఆర్ట్స్ కౌన్సిల్ ఇంగ్లాండ్ సహా పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో కలిసి పనిచేశారు. ఫండింగ్‌లనీ అందుకున్నారు. పాతికేళ్ల నృత్య ప్రయాణం. ప్రపంచమంతా పర్యటించారు. ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆసక్తి ఉన్నవారికి శిక్షణనీ ఇచ్చారు. ఇన్నేళ్లలో విశ్రాంతి అన్న మాటే ఎరుగరు. అప్పుడే ఈ ప్రయాణం నుంచి కొంత విరామం కావాలి అనిపించిందామెకు. కొత్తగా ఏదైనా ప్రయత్నించాలి అనుకుంటున్న ఆమెను పాటరీ ఆకర్షించింది. శిక్షణనీ తీసుకున్నారు.

మట్టికే మాటవస్తే ఏం చెబుతుంది?



పూర్వకాలంలో మహిళల పరిస్థితుల్నా..నేటి తరం ఆశయాలకు అన్న ఆలోచన వచ్చింది. నృత్యం, పాటరీ.. ఎన్ని దశాబ్దాల నాటి కళలు. ఎన్ని తరాలను చూసుంటాయి. నృత్యంలోనే కాదు మట్టి కోరిన రూపంలోకి రావాలన్నా అభినయానిదే ప్రధాన పాత్ర. పైగా రెండిట్లో ఏది చేస్తున్నా మనసుకి తెలియని ప్రశాంతత. ఇది గ్రహించాక ఈ రెంటినీ కలపాలన్న ఆలోచన వచ్చింది. అంటారీమె. రెండేళ్లు దీనిపై పరిశోధన చేశారు విద్య. ప్రపంచవ్యాప్తంగా భిన్నరకాల డ్యాన్సర్లను కలిసి ప్రయోగాలెన్నో చేశారు. అంతా సిద్ధమయ్యేనాటికి కొవిడ్. అయినా ఆన్‌లైన్ ప్రదర్శనలతో గుర్తింపు తెచ్చుకున్నారు. శాస్త్రీయ నృత్యాన్ని వేదికపైచేస్తారు కదా. ఈవిడ మాత్రం ఇనుప తెరలాంటిది ఏర్పాటు చేసుకొని దాని మధ్యలో ఓవైపు నృత్యం చేస్తేనే మట్టిని కలపడం దగ్గర్నుంచి పాత్ర రూపకల్పన పూర్తి చేస్తారు. ఈ నృత్యరీతికి లైఫ్స్ ఆఫ్ క్లే'అనిపేరు పెట్టారు. అలా రూపొందించిన పాత్రలని డ్యాన్సింగ్ పాట్స్ పేరుతో ఆన్‌లైన్‌లో అమ్ముతున్నారు. కూడా వివిధ సంస్థ ఆర్ట్ థియేటర్లతో కలిసి దేశవిదేశాల్లో ప్రదర్శనలిస్తున్న విద్య.. క్లే డ్యాన్స్‌కీ ఆదరణ ఎక్కువే! □

# లెహంగా లుక్కే వేరు

టాప్ వేడుకలలో ప్రత్యేకంగా వెలిగిపోవాలన్నా.. యంగ్‌లుక్‌తో మెరిసిపోవాలన్నా.. అన్నింటికీ ఒకే ఆన్సర్‌గా సమాధానం లెహంగా టాప్ అనేది నవతరం మాట. దానికి తగ్గట్టు ఇండోవెస్ట్రన్ లుక్‌తో మెరిసిపోయే ఈ డిజైన్స్ రానున్న పెళ్లిళ్ల సీజన్‌కు వైవిధ్యంగా ముస్తాబై రానున్నాయి. ఏ పట్టు, జార్జెట్, బ్రొకేడ్.. మెటీరియల్ ఏదైనా లెహంగా గ్రాండ్‌గా వెలిగిపోతుంది. దానిమీదకు ధరించే టాప్ మాత్రం కాలర్‌టైప్, పెప్లమ్, సింగిల్ షోల్డర్.. వంటి డిజైన్స్ అయితే మోడర్న్‌గా ఆకట్టుకోవచ్చు. సంప్రదాయ వేడుకలకు ప్రత్యేక కళను తీసుకురావచ్చు









# అటుకుల పోహా కేక్



కావల్సినవి :...

మైదా పిండి – 3 కప్పులు, అటుకులు–ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి.
అరటిపండు – 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార – 2 కప్పులు పీనట్ బటర్, బటర్ – పావు కప్పు చొప్పున,
బేకింగ్ సోడా–2 టీ స్పూన్లు,
పాలు– 2 కప్పులు
వెనిలా ఎసెన్స్ – అర టీ స్పూన్ .

**తయారీ విధానమిలా...**

ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని,కట్ చేసుకుని చేసుకుంటే

## చెలి చిట్కా

✦ అందంగా కనిపించాలనుకునే వారు నిద్ర విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలి. పగలు ఎక్కువగా నిద్రించ కూడదు. గృహిణులు అరగంట నిద్రపోతే అలసట పోయి ఫ్రెష్‌గా కనిపిస్తారు.

✦ అన్నం వండుటప్పుడు పొంగకుండా వుండాలంటే గిన్నె అంచుకలు వెన్న రాయండి. □

# పిల్లల్లో కండ్ల కలక-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

రకాలు : వ్యాధి తీవ్రతను బట్టి 3–4 రోజుల్లో తగ్గిపోతుంది.

**సివియర్ కంజెక్టివైటిస్ :** వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లల్లో ఇన్ఫెక్షన్స్ వల్ల వ్యాధి తీనరవత ఎకునకవగా ఉంటుంది.

**రికరెంట్ కంజెక్టివైటిస్ :** స్టీవెన్స్ జాన్సన్ సిండ్రోమ్, ఎలర్జీల వల్ల కొందరిలో తరుచుగా లేదా ప్రతి సంవత్సరం కండ్ల కలక వస్తుంది.

**అక్యూట్ కంజెక్టివైటిస్ :** వ్యాధి లక్షణాలు 1–2 వారాలకి తగ్గిపోతుంది.

**క్రానిక్ కంజెక్టివైటిస్ :** వ్యాధి లక్షణాలు తగ్గడానికి 4–5 వారాలు పడుతుంది.

**వ్యాధి లక్షణాలు :** దురదలు, ఇరిటేషన్, కనురెప్పల వాపు, కళ్ళు ఎర్రబడడం, నీళ్ళు కారడం, కళ్ళ మంటలు,

**అక్యూట్ కంజెక్టివైటిస్:** వ్యాధి లక్షణాలు 1–2 వారాలకి తగ్గిపోతుంది.

**క్రానిక్ కంజెక్టివైటిస్:** వ్యాధి లక్షణాలు తగ్గడానికి 4–5 వారాలు పడుతుంది.


**వ్యాధి లక్షణాలు :** దురదలు, ఇరిటేషన్ కనురెప్పల వాపు, కళ్ళు ఎర్రబడడం, నీళ్ళు కారడం, కళ్ళ మంటలు, వెలుతుర్ని చూసిన నొప్పి, కండ్లు పొడిబారినట్లు, ఇసుకపోసినట్లుండి, తాకినా బాధగా ఉంటుంది. కళ్ళ నుండి పల్చటి / చిక్కటి స్రావాలు వల్ల కనురెప్పలు ఉదయాన అంటుకొని పోతాయి. కనురెప్పలపై పక్కులు కట్టడం, జ్వరం, చూపు మసకగా ఉండడం, చెవి, ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, దగ్గు, జలుబు వంటి లక్షణాలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ...** కన్ను వ్యాధి లక్షణాల్ని బట్టి వ్యాధిని నిర్ధారించవచ్చు.

**కాంప్లికేషన్స్ :** కార్నియా అల్సర్, కంటిపై మచ్చలు, తరుచు ఇన్ఫెక్షన్స్ రావడం, కనురెపనపలవాపు, కన్నీటి గ్రంధులు బ్లాక్ కావడం వంటి కాంప్లికేషన్స్ వస్తాయి.

**జాగ్రత్తలు : చికిత్స :** ఏ కారణం వల్ల, ఏ రకం కండ్ల కలక వచ్చిందో గమనించాలి. 5% మందిలో ఎటువంటి కారణం కన్పించదు.

అంటువ్యాధులు (మీజిల్స్, చికెన్‌పాక్స్) ప్రబలినపుడు వ్యాధి వ్యాపించకుండా చూడాలి. ఇంట్లో, స్కూల్‌లో ఎవరికైనా కండ్లకలక ఉంటే సపరేట్‌గా ఉంచాలి. తాకినా, దగ్గినా, తుమ్మినా, స్రావాల వల్ల, రోగి వస్తువులు వాడినా వ్యాపిస్తుంది. కాబట్టి రోగికి క్లోజ్‌గా ఉండరాదు. రోగి వస్తువుల్ని సపరేట్‌గా ఉంచాలి. మురికి చేతులతో కళ్ళు పూసుల్ని తీయరాదు. గోర, వెచ్చని శుభ్రమైన క్లాత్ లేదా దూదితో తడిపి క్లీన్ చేయాలి. కంటిని శుభ్రమైన నీటితో కడగాలి. చల్లని క్లాత్ అప్లై చేయడం వల్ల వాపు, నొప్పి తగ్గుతుంది. దురదలున్నప్పుడు కళ్ళు రుద్దకూడదు. గర్భిణీల్లో



గనేరియా, క్లామిడియా వంటి సఖవ్యాధులు లేకుండా ఆంటినేటల్ చెకప్‌లో చూసుకోవాలి. ఆంటి హిస్టమిన్ ఐ డ్రాప్స్ ఇన్ఫెక్టివ్ కంజెక్టివైటిస్‌కి వాడాలి. ఇవేగాక నోటి ద్వారా మందులు, డ్రాప్స్, ఆంటి ఎలర్జిటిక్ మందుల్ని వాడాలి.ఇవేగాక నోటి ద్వారా మందులు, డ్రాప్స్, ఆంటి ఎలర్జిటిక్ మందుల్ని వాడాలి. గోరు వెచ్చని నీటితో స్రావాల్ని, కంటిని క్లీన్ చేసి కాపడం పెట్టాలి. చేతుల పరిశుభ్రత పాటించాలి.

**హోమియో చికిత్స :** ఎకోనైట్ 6–30 కండ్లలో ఇసుక పోసినట్లు బాధ, వాపు, కళ్ళు ఎర్రబడి వెలుతుర్ని చూడ లేక పోవడం, చంటి పిల్లల్లో వచ్చే కండ్లకలకి మంచి మందు. **బెల్లడోనా : 3–30 :** కండ్లు ఎర్రబడి నీళ్ళు కారడం, కండ్లు ఆర్చుకొని పోయినట్లుండి వెలుతుర్ని చూడలేకపోవడం ఉన్నప్పుడు అక్యూసెటీ కంజెక్టిటిస్‌కి మంచి మందు.

**యుఫ్రేషియా 3–30 :** కనురెప్పలు వాచి ఎర్రబడి బరువు కలించే నీళ్లవంటి స్రావం, ముక్కు గొంతు ఇన్ఫెక్షన్స్, పొంగు, చికెన్ పాక్స్ వ్యాధులున్నప్పుడు ప్రివెంటివ్‌గా వాడుకోదగ్గ మందు. □

# కురుల ఆరోగ్యానికి మెంతి ..

**ఇతర ఆకుకూరలతో పోలిస్తే మెంతికూర కొంచెం తక్కువే వినియోగిస్తాం కదూ.** నిజానికి ఇది చాలా శ్రేష్ఠమైంది. ఇందులో ఎ,సి,ఇ విటమిన్లు, కెరోటిన్ క్యాల్షియం, ఐరన్,సోడియం, కాపర్, మెగ్నీషియం, జింక్, పొటాషియం, సెలేనియం, మాంగనీస్, ప్రొటీన్లు విస్తారంగా ఉన్నాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. ఇన్సులిన్ స్థాయి సమంగా ఉంటుంది. మధుమేహం అదుపులో ఉంటుంది. ఉబ్బసం, కడుపుబ్బరం, తగ్గుతాయి. యాంటీఆక్సిడెంట్లు విస్తారంగా ఉన్నందున వ్యాధినిరోధకంగా పనిచేస్తుంది. ఇందులోని కె విటమిన్ దంతాలు, ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. మెదడులోని న్యూరాన్లు నాశనం కావనీ, అల్జీమర్స్, క్యాన్సర్‌లను తగ్గించడంలోనూ తోడుపడుతుందనీ ఇటీవలి అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు రాలడం, చుండ్రు లాంటి సమస్యలు తలెత్తవు. కాలేయం, మూత్రపిండాలకు మంచిది. బాలింతలకు పాలు పడతాయి. మెంతికూరలోని పీచు జీర్ణప్రక్రియను మెరుగుపరిస్తే.. ఫోలిక్ యాసిడ్ గర్భిణీలకు మేలు చేస్తుంది. ఇది రక్తహీనత, గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. తక్కువ కెలొరీలు ఉన్నందున ఊబకాయం రాదు. లావైపోతామన్న బెంగ అవసరం లేదు. ఇది కూరల్లోనే కాదు సలాడ్స్, సూప్స్‌లోనూ బాగుంటుంది. □

# శ్రీ రామ భక్తుడు

**హనుమంతుడు** గొప్ప రామ భక్తుడని అందరికీ తెలుసు. ఆయన చిరంజీవి కావడంవలని అన్ని అవతారాల కాలంలోనూ మనకు కన్పిస్తాడు. కృష్ణావతార కాలంలో హనుమంతుడు ద్వారకా నగరంలోని ఒక వనంలో ప్రవేశించి, అక్కడి పరిసరాలను చిందరవందర చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తాడు. ఆయన ఎవరో ఎవ్వరికీ అంతుపట్టలేదు. ఏదో బలమైన కోతి అల్లకల్లోలం చేస్తున్నదని ప్రజలు శ్రీకృష్ణుడికి తెలియజేస్తారు. ఆ కోతిని పట్టుకోవడానికి శ్రీకృష్ణుడు కొందరు బలవంతులను పంపుతాడు కానీ, ఆ కోతి ఎవ్వరికీ లొంగకపోవడంతో అప్పుడు శ్రీకృష్ణుడు ఆ కోతిని తన ఆస్థానానికి తీసుకురమ్మని గరుత్మంతుడ్ని పంపుతాడు. శ్రీకృష్ణుని ఆస్థానానికి రావాలని హనుమంతునికి తెలియజేస్తాడు గరుత్మంతుడు. శ్రీకృష్ణుడు అయితే నాకేంటి, నేను హనుమంతుణ్ణి. శ్రీరాముని అజ్ఞ తప్ప మరొకరి ఆజ్ఞను పాటించను. అని చెబుతాడు హనుమంతుడు. ఆ తర్వాత శ్రీకృష్ణుడు మరొకరిని పంపుతాడు. శ్రీరాముడు నిన్ను రమ్మని పిలుస్తున్నాడు. ఆయన దర్శనానికి రావాలి అని చెప్పగానే హనుమంతుడు వెంటనే సవినయంగా అతని వెంట వెళతాడు అప్పుడు శ్రీకృష్ణుడు, శ్రీరాముని రూపంలో అతనికి దర్శనమిస్తాడు. వెంటనే హనుమంతుడు ఆయనకు సాష్టాంగ నమస్కారం చేసి, తన కన్నీటితో శ్రీకృష్ణుని పాదాలు కడుగుతాడు. తరువాత శ్రీకృష్ణుని ఆజ్ఞను శిరసావహిస్తూ ద్వారాకనగరానికి ఎలాంటి హానీ తలపెట్టకుండా అక్కడనుండి వెళ్లిపోతాడు.

ఆధ్యాత్మికం

- కాయల నాగేంద్ర

# స్నేహం కోసం..

**కొంత మంది స్నేహితుల మధ్య ఉండే స్నేహం చూసినవారెవరైనా ఆశ్చర్యపోతారు. అటువంటి స్నేహితులు కూడా ఆకస్మాత్తుగా విడిపోవడం అందరినీ విస్మయానికి గురి చేస్తుంది. ఎంతటి స్నేహాన్నైనా కలకాలం నిలుపుకోవలంటే కొన్ని నియమాలను అనుసరించాల్సిందే అంటున్నారు నిపుణులు.**



రోజూ ఎందరినో కలుస్తుంటాం. అయితే కొందరే మనసుకు దగ్గరవుతారు. వారితో స్నేహం చేయాలనిపిస్తుంది. అలాగే అవతలివారు కూడా మనకు స్నేహహస్తాన్ని చాపాలంటే మనవంతు కృషి తప్పనిసరి. ముఖ్యంగా వారెదుట అసమానతలు ప్రదర్శించకూడదు. ఎదుటివారి అభిప్రాయాలను గౌరవిస్తూ.. వారు చెప్పేది పూర్తిగా వినడంతోపాటు మన ఆలోచనలను కూడా పంచుకోవాలి. మనసులో ఉన్నదే మాట్లాడితే మరీ మంచిది. ఎలాగైనా వాళ్లతో స్నేహం చేయాలనుకుని అబద్దాలు చెప్పడం మంచిది కాదు. కాలక్రమేణా మన గురించి నిజం తెలిస్తే అప్పటివరకు ఏర్పడిన స్నేహం చెడిపోయే ప్రమాదం ఉంది.

**నిలుపుకోవాలి....** స్నేహాన్ని పొందడం ఎంత ముఖ్యమో.. దాన్ని నిలుపుకోవడం అంతకన్నా ముఖ్యమని తెలుసుకోవాలి. లేదంటే మంచి స్నేహాన్ని కోల్పోయిన వాళ్లమవుతాం. ఎదుటివారు మనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. వ్యక్తిగత గౌరవాన్ని పాటిస్తూ.. ఎదుటివాళ్ల మర్యాదను కాపాడాలి. స్నేహితులు అవమానపిడితే ఆ వేదన మనది కూడా అయితేనే మంచి స్నేహమవుతుంది. అలాగే.. సరదాగానే కదా.. అంటూ నలుగురెదుట వారిని తక్కువ చేసి మాట్లాడితే మనోభావాలను కించపరిచిన వాళ్లమవుతాం. అంతేకాదు.. మన స్నేహాన్ని మనమే తక్కువ చేసుకున్నట్లే. ఆలోచననలు, భావాలు వేరువేరుగా ఉన్నాకూడా పరస్పరం గౌరవించుకొంటే చాలు. ఆ స్నేహాన్ని కలకాలం నిలుపుకోవచ్చు.

**కష్టం వస్తే..** సమస్యలొచ్చినప్పుడు నేనున్నాననే భరోసా స్నేహంలో ఉండాలి. వారి కష్టాన్ని పరిష్కరించడంలో కుడి భుజంగా మారగలగాలి. మనతో ఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బందినైనా దాటగలమనే నమ్మకాన్ని వారికి అందించాలి. ప్రతిఫలాన్ని ఎదురుచూడకుండా, చేయందించామంటే చాలు. ఆ స్నేహం మనకు జీవితాంతం తోడుంటుంది. □

# బీట్‌రూట్ ప్యాక్ వేస్తారా?



బయట దుమ్మూ ధూళీ, ఎండ కారణంగా ముఖంపై **మొటిమలు, రంగుల్లో తేడా వస్తుంటాయి. ఈ సమస్యకి బీట్‌రూట్ ప్యాక్ బాగా పని చేస్తుంది. అదెలాగో చూద్దామా!**

✦ టేబుల్ స్పూన్ పెరుగులో చెంచా బీట్‌రూట్ రసం కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలపాటు ఉంచి గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది టాన్‌ను తగ్గిస్తుంది.

✦. మూడు స్పూన్ల బీట్‌రూట్ రసంలో కాస్త నిమ్మరసం కలపాలి. దీన్ని ముఖం, మెడ చుట్టూ రాయాలి. పావుగంట తర్వాత చన్నీళ్లతో కడిగేస్తే చర్మం కాంతిమంతంగా మెరిసిపోతుంది.

✦. మూడు స్పూన్ల బీట్‌రూట్ రసం లో కాస్త తేనె కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనివ్వాలి. ఆపై కడి గేస్తే.. బీట్‌రూట్‌లోని విటమిన్ సి, తేనెలోని తేమ ముఖాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. □

# కంగారూలను వణికించిన విండీస్



పెర్త్: స్వదేశంలో వెస్టిండీస్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోభాగంగా టి20 తొలి మ్యాచ్‌లో కరీబియన్ వీరులు కంగారూలకు దడపుట్టించారు. హోబర్ట్ వేదికగా ముగిసిన మొదటి టి20లో ఆసీస్ 213 పరుగుల భారీ స్కోరుచేసినా విజయం కోసం చివరి బంతి వరకూ పోరాడింది. లక్ష్యఛేదనలో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 202 పరుగులుచేసింది. విజయానికి దగ్గరగా వచ్చినా ఆజట్టు 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లోనే డేవిడ్ వార్నర్ 36 బంతుల్లో 70 పరుగులుచేసాడు. ఆతడికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఆదినుంచే దూకుడుగా ఆడింది. ఇటీవలే టెస్టులు వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి స్వల్పవిరామం తర్వాత తిరిగి అంతర్జాతీయ స్థాయిలో మ్యాచ్ ఆడుతున్న వార్నర్ దంచికొట్టాడు. మరో ఓపెనర్ జోష్ ఇంగ్లీష్ 39 పరుగులుచేసాడు. తొలి వికెట్‌కు 93 పరుగులు జోడించారు. ఇద్దరి తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్ తప్పింది. మార్ష్ 16, మ్యాక్స్‌వెల్ 10, స్టొయినిస్ తొమ్మిది పరుగులతో విఫలం అయ్యారు. చివరిలో టిమ్‌డేవిడ్ 37 , మాథ్యూ వేడ్ 21పరుగులుచేసి ఆసీస్‌కు భారీస్కోరు తెచ్చారు. ఛేదనలో విండీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు బ్రాండన్‌కింగ్ 53, జాన్సన్ ఛార్లెస్ 42లు తొలివికెట్‌కు 8.3 ఓవర్లలోనే 89 పరుగులు జోడించారు. ఆసీస్‌స్పిన్నర్ ఆడమ్‌జంపా, స్టొయినిస్‌లు ఇచ్చిన షాకులతో విండీస్ కోలుకోలేకపోయింది. ఛార్లెస్ వన్‌డౌన్ బానయటర్ నికోలస్‌పూరన్ 18 పరుగులకే జంపా ఔట్ చేసాడు. బ్రాండన్‌కింగ్; షైహోప్‌లను స్టొయినిస్ ఔట్‌చేసాడు. కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ 14పరుగులతోపూర్తిగా నిరాశపరిచాడు. ప్రమాదకర ఆండ్రీ రసెల్‌ను ఒకనకపరుగుతోనే జంపా ఔట్ చేసాడు. చివరిలో జేసన్ హోల్డర్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరోరెండు బంతులు ఉంటే హోల్డర్ విండీస్‌కు విజయం తెచ్చేవాడు. ఇరుజట్లమధ్య ఆడిలైడ్ వేదికగా రెండో టి20 ఈనెల 11న జరగాల్సి ఉంది.

## ఉత్కంఠపోరులో చివరికి ఆసీస్‌దే గెలుపు



## శాఫ్ చాంపియన్‌షిప్‌లో భారత్-బంగ్లాసంయుక్త విజేతలు

ఢాకా: శాఫ్ అండర్19 మహిళల ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో తలపడిన భారత్ బంగ్లాదేశ్ జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించాల్సి వచ్చింది. తొలుత నిర్ణీత సమయంలో 1-1తో ఇరుజట్లు నిలవగా మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. అక్కడా 11-11తో సమంగా నిలిచాయి. దీనితో విజేతను నిర్ణయించడంపై నిర్వాహకులు టాస్ వేసారు. ఇందులోభారత్ గెలిచినట్లు తొలుత ప్రకటించారు. దీనిపై బంగ్లాదేశ్ జట్టుతోపాటు అక్కడి అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. కొందరు ఫ్యాన్స్ మైదానంలోకి రాళ్లు మంచినీటి సీసాలను విసిరినట్లు వార్తలు వచ్చాయి. చివరకు ఇరుజట్లను సంయుక్త విజేతగా నిర్ణయిస్తూ ప్రకటించారు. సుమారు రెండు గంటల తర్వాత భారత క్రీడాకారిణులను కట్టుదిట్టమైన భద్రత మధ్య మైదానం వెలుపలికి తెచ్చారు. ఈసంఘటనపై ఎఐఎఫ్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి సతనయనారాయణ్ స్పందించారు. స్థానిక ఫ్యాన్స్ నుంచి ఇలాంటిప్రవర్తన ఊహించలేదని, టాస్‌ద్వారా విజేతగా తేల్చిన తర్వాత బంగ్లా ఫ్యాన్స్ మాపై కొన్ని వస్తువులు విసరడం ఎంతో బాధించిందని, అధికారులు కూడా విజ్ఞప్తి చేయడంతో సంయుక్త విజేతలుగా ట్రోఫీని అందుకునేందుకు అంగీకరించామని తెలిపారు. ఆయితే శాఫ్ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయంపై భారత్‌ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ఒత్తిడికి తలొగ్గి ఎలా నిర్ణయాలుతీసుకుంటారని సోషల్‌మీడియాలోప్రశ్నలు కురిపిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోభారత్‌జట్టు ఆధిపత్యం చూపించింది.

## తన భార్యపై తండ్రి అనిరుధ్ విమర్శలు కొట్టివేసిన జడేజా





అహ్మదాబాద్: స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్యపై జడేజా తండ్రి సంచలన ఆరోపణలుచేసాడు. ఆమె వల్లే మా కుటుంబంలో విభేదాలు వచ్చాయని ఆరోపించాడు. జడేజా తండ్రి అనిరుద్‌సింగ్ ఇటీవల ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జడేజా భార్య రివాబాపై తీవ్ర ఆరోపణలుచేసాడు. అయితే స్టార్ జడేజా మాత్రం రివాబాకు మద్దతుగా నిలిచాడు. ఎమ్మెల్యే అయిన భార్య ప్రతిష్ఠను దెబ్బతీయాలనే తన తండ్రి అసత్య ఆరోపణలు చేసాడని జడేజా అన్నాడు. ఆయన చేసిన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదని మా తండ్రి మాటలను నేను ఖండిస్తున్నానని, ఇదంతా నాభార్య గౌరవం దెబ్బతీసే ప్రయత్నంలో భాగమేనని ఇన్‌స్టాలో జడేజా పోస్టుచేసాడు. జడేజా తండ్రి అనిరుధ్ ఈమధ్య ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ జడేజా నాకొడుకు అయినందుకు నా గుండె మండిపోతోంది. రివాబాను ఆతడు 2016 ఏప్రిల్‌లో పెళ్లిచేసుకున్నాడు. ఆమెను వివాహంచేసుకోడం నాకు అసలు నచ్చలేదు. ఆమె మా ఇంటోలన అడుగుపెట్టినప్పటినుంచి మా కుటుంబంలో విభేదాలువచ్చాయి. రివాబా దృష్టంతా జడేజా డబ్బు మీదనే. పెళ్లి అయిన కొన్నిరోజులకే ఆమె ఆస్థిమొత్తం తనపేరిట రాయాలని మావాడిని ఇబ్బంది పెట్టిందని అనిరుద్ ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలుచేసాడు.

## నాకుమార్తెతో మాట్లాడలేకపోతున్నా -మహ్మద్‌షమీ



ముంబయి: తన కుమార్తె ఐరాను కలుసుకోలేక పోతున్నానని పేసర్ మహ్మద్‌షమీ ఆవేదన వ్యక్తంచేసాడు. విభేదాలవల్లకొన్నాళ్లుగా షమీ తన భార్య హసిన్‌జహాన్‌కు దూరంగా ఉంటున్నారు. ఈనేపథ్యంలో కుమార్తెను చూడటానికి మాట్లాడటానికితనను అనుమతించడంలేదని కొన్ని సందర్భాల్లో మాత్రమే మాట్లాడుతున్నానని ఆక్రోశించాడు. మహ్మద్‌షమీ హసిన్‌జహాన్‌కు 2014లో వివాహం కాగా 2015లో ఐరా జన్మించింది. తర్వాత ఇద్దరిమధ్య మనస్పర్థలు రావడంతో వారు విడిపోయారు. ఎవరూ తన కుటుంబాన్ని పిల్లలను కోల్పోవాలనుకోరని, కానీ కొన్ని పరిస్థితులు మనచేతుల్లో ఉండవని, తనను చాలా మిస్ అవుతున్నట్లు షమీ చెప్పాడు. తాను అనుమతిస్తేనే తాను ఐరాతో మాట్లాడగలనని, నా కుమార్తె నాతో మాట్లాడటం అనేది ఆమెపై ఆధారపడిఉందన్నాడు. తానుఆరోగ్యంగా ఉంటూ అన్నింటా విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. హసిన్‌కు నాకుమధ్య జరిగే వివాదం మావరకూమాత్రమే. అక్కడ ఐరా సంతోషంగా ఉంటుందనే భావిస్తున్నట్లు షమీ వెల్లడించాడు.

## అది నిజంకాదు.. డివిలియర్స్ యూటర్న్!

ముంబయి: ఇంగ్లండ్‌తోజరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్రికెటర్ విరాట్‌కోహ్లీ ఆడటంలేదన్న సంగతి తెలిసిందే. కోహ్లీ రెండో బిడ్డకు తండ్రి కాబోతున్నాడని, అందుకే కుటుంబంతో సమయం గడిపేందుకు కొంత రెస్ట్ తీసుకున్నట్లు సౌతాఫ్రికా మాజీక్రికెటర్ ఎబీ డివిలియర్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనితో కోహ్లీ అందుకే ఇంగ్లండ్‌సిరీస్‌కు రావడంలేదని ఫ్యాన్స్ అంతా భావించారు. అయితే ఇపుడు డివిలియర్స్ ఒక్కసారిగా మాటమార్చాడు. తన స్టేట్‌మెంట్‌పై యూటర్న్ తీసుకున్నాడు. కోహ్లీ విషయంలో ఏంజరుగుతున్నదో తనకు తెలియదన్నాడు. క్రికెట్‌కంటే కుటుంబానికి తొలిప్రాధాన్యం ఉంటుంది.నేను ఇచ్చిన సమాచారం తప్పు ముమ్మాటికీ అది నిజంకాదు.విరాట్ తన ఫ్యామిలీకోసం ఏంచేయాలనుకుంటున్నాడో అదే కరెక్ట్. ఆతడు బాగుండాలనే కోరుతున్నట్లు తెలిపాడు.

## అరుదైన రికార్డుసాధించిన డేవిడ్ వార్నర్!



మెల్‌బోర్న్: టెస్టు, వన్డే ఫార్మాట్‌లకు వీడ్కోలుపలికిన ఆస్ట్రేలియా స్టార్‌ప్లేయర్ డేవిడ్ వార్నర్ మరోఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్‌లలో వందకుపైగా మ్యాచ్‌లు ఆడిన తొలి ఆసీస్‌క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఫీట్‌సాధించిన మూడో ప్లేయర్‌గా నిలిచాడు. ఆసీస్‌పర్యటనలోభాగంగా వెస్టిండీస్ జట్టు ఆతిథ్య జట్టుతో టి20 సిరీస్ ప్రారంభించింది. హోబర్‌నడ వేదికగా జరిగిన మ్యాచ్ డేవిడ్ వార్నర్‌కు వందో టి20 మ్యాచ్. ఆసీస్ తరపున 2009లో అరంగేట్రంచేసిన ఈ 37 ఏళ్ల లెఫ్ట్ హ్యాండర్ ఇప్పటివరకూ 112 టెస్టులు, 161 వన్డేలు, 100 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. దీనితో ఈఫీట్‌సాధించిన తొలి ఆసీస్‌ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే వందకుపైగా టి20 మ్యాచ్‌లు ఆడిన మూడో ఆసీస్‌ప్లేయర్‌గాకూడా వార్నర్ నిలిచాడు. మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ 103, గ్లెన్‌మాక్స్‌వెల్‌లు 100 మ్యాచ్‌లతో వార్నర్‌కంటేముందున్నారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ చెలరేగిపోయాడు. ఓపెనర్‌గా వచ్చి కేవలం 22 బంతుల్లోనే అర్థసెంచరీ పూర్తి చేసాడు. మొత్తంగా 36 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, సిక్సర్‌సాయంతో 70 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఇక రానున్న టి20 ప్రపంచకప్ తర్వాత తాను టి20 ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించాడు. ఈ ఏడాదిజూన్‌లోజరిగే టి20ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కుగుడ్‌బై చెపుతానని చెప్పాడు.

# వాణిజ్యం

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

ముంబై, ఫిబ్రవరి 9: గత నెల రోజులుగా బంగారం ధరలు అస్థిరంగా ఉన్నాయి. ఇప్పటి వరకు తగ్గుతూ వచ్చిన బంగారం ధర తాజాగా స్వల్పంగా పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,900గా ఉంది. వెండి కిలో రూ.75 వేలకు చేరింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉండగా, విశాఖపట్నంలలో కూడా రూ.63,160గా ఉంది. కరీంనగర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.63,160గా ఉండగా, ముంబైలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,900లుగా ఉంది. అదే మొత్తంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,050గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,310గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,390గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,710గా ఉంది. ప్రపంచమార్కెట్‌లో కూడా పుత్తడి ధరలు పెరుగుతోన్నాయి. స్పాట్ ఔన్స్ ధర 2032 డాలర్లుగా ఉంది. స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 22.57 డాలర్ల ధర వద్ద ట్రేడవుతోంది. భారతీయ రూపాయి మారకం విలువ డాలరుతో పోలిస్తే రూ.83.057 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాల స్వచ్ఛత 99.9, 23 క్యారెట్ల 95.8, 22 క్యారెట్ 91.6, 21 క్యారెట్ 87.5, 18 క్యారెట్ 75.0 గ్రాములు అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9శాతం రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలు కలపడం ద్వారా ఆభరణాలు తయారు చేస్తారు.



## ఇపిఎఫ్‌ఒ వడ్డీరేటు.. ఈ సారి 8 శాతమేనా!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఉద్యోగుల భవిష్య నిధి (ఇపిఎఫ్) ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీ రేటుపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 8శాతం వడ్డీ ఇవ్వాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం జరిగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెల్లడైంది. నేటి సిబిటి సమావేశంలో పింఛన్లు, బడ్జెట్ అంచనాలు, ఇతర అంశాలపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. ప్రస్తుతానికి వడ్డీ రేటు అంశం అజెండాలో లేనప్పటికీ, సిబిటి చైర్మన్, కార్మిక శాఖ అనుమతితో దీన్ని చేర్చాలని భావిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును 8శాతంగా ప్రతిపాదించి కేంద్రానికి పంపనున్నట్లు పేర్కొన్నాయి. అయితే అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది తక్కువ కావడం విశేషం. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీని నిర్ణయించగా, 2021-22లో 8.10 శాతం వడ్డీ ఇచ్చారు. సిబిటి ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించిన తర్వాత ఆర్థిక శాఖ దీనిపై తుది నోటిఫికేషన్ ఇస్తుంది. అనంతరం 6 కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో ఈ మొత్తం జమ అవుతుంది. అ సారి 8శాతం రేటు నిర్ణయిస్తే, ఇపిఎఫ్‌పై వడ్డీరేటు నాలుగున్నర దశాబ్దాల కనిష్టానికి పడిపోనుంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం ఇవ్వగా, ఆ తర్వాత కొన్నాళ్ల పాటు క్రమంగా దాన్ని పెంచుతూపోయారు. ఒక దశలో 11యేళ్ల పాటు 12శాతం వడ్డీని చెల్లించారు. ఆ తర్వాత మళ్లీ తగ్గిస్తూ వస్తున్నారు. 20221-23 ఆర్థిక సంవత్సరానికి గానూ స్వల్పంగా పెంచడం విశేషం.




## భారత్ కంపెనీకి విమాన డోర్లు తయారీ కాంట్రాక్ట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఎయిర్‌బస్‌కు చెందిన ఏ220 విమానాల డోర్లు ఇకపై భారత్‌లోనే తయారవనున్నాయి. ఈ మేరకు దేశీయ సంస్థ డైనమెటిక్ టెక్నాలజీస్‌తో ఒప్పందం జరిగినట్లు యూరప్‌కు చెందిన విమానాల తయారీ దిగ్గజం ఎయిర్‌బస్ ప్రకటిం చింది. భారతీయ విమానయాన రంగ తయారీ సంస్థకు దక్కిన అతిపెద్ద ఎగుమతి కాంట్రాక్టుల్లో ఇది కూడా ఒకటని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు. విమానాల విడి భాగాలతయారీలో భారత్ కీలకంగా మారుతుందని ఆయన చెప్పారు. రాను న్న రోజుల్లో భారత్ ఎగుమతి చేసే సేవలు, విమాన విడి భాగాల విలువను 1.5 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుతం ఈ మార్కెట్ 750 మిలియన్ డాలర్లుగా ఉందని చెప్పారు.

ఈ కాంట్రాక్టులో భాగంగా డైనమెటిక్ టెక్నాలజీస్ ఎయిర్‌బస్ 220 కార్గో, ప్యాసింజర్ విమానాల డోర్లను తయారు చేయనుంది. అందుకు సంబంధించి సర్వీ సింగ్‌ను అందించనుంది. ఒక్కో విమానానికి 8 డోర్లుంటాయి.

ఈ డోర్లతో పాటు వాటికి సంబంధించిన అన్ని విడిభాగాలనూ సంస్థ తయారుచేస్తుంది. ఇప్పటికే ఎయిర్‌బస్ కు చెందిన ఏ330, ఏ320 విమానాల ఫ్లాప్ ట్రాక్ బీమ్‌లనూ ఈ సంస్థే తయారు చేస్తుం డడం విశేషం. అలాగే ఏ220 విమానాల్లో కాక్‌పిట్ ఎస్కేప్ హ్యాచ్ డోర్లనూ ఉత్పత్తి చేస్తోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఫిబ్రవరి 9: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 167 పాయింట్లు లాభపడి 71,595 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్‌క్యాప్100 0.89శాతం క్షీణించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్100 1.40శాతం దిగువన ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 64పాయింట్లు వృద్ధి చెంది 21,782 వద్ద నిలిచింది. బిఎస్‌ఇ 30 ఇండెక్స్‌లో ఎస్‌బిఐఎన్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, టైటాన్, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్ సర్వ్ లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. శుక్రవారం నాడు బంగారం ధరలు ఫ్లాట్‌గా ఉన్నాయి. స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,032.70 వద్ద నిలిచింది. వారంలో ఇప్పటి వరకు బులియన్ 0.3శాతం క్షీణించింది. యుఎస్‌లో బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు 2,048.40 వద్ద నిలిచింది. ఇజ్రాయెల్ హమాస్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన తర్వాత మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున చమురు ధరలు శుక్రవారం స్వల్పంగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 6 సెంట్లు లేదా 0.1శాతం పడిపోయి 81.57 డాలర్లకి చేరుకోగా, యుఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 2 సెంట్లు పెరిగి 76.24 డాలర్లకి చేరుకుంది.




## ఎంటరో హెల్త్‌కేర్ ఐపిఒ షురూ

రూ.1600 కోట్ల సేకరణ లక్ష్యం

ముంబై, ఫిబ్రవరి 9: ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)శుక్రవారం ఓపెన్ అయింది. పబ్లిక్ ఇష్యూ బిడ్డర్ల కోసం 13 ఫిబ్రవరి 2024 వరకు తెరిచి ఉంటుంది. హెల్త్‌కేర్ ఉత్పత్తుల పంపిణీ సంస్థ ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ఐపిఒ ధర బ్యాండ్‌ను ఒక్కో ఈక్విటీకి రూ.1,195 నుంచి రూ.1,258గా నిర్ణయించింది. ఈ ఇష్యూ ద్వారా 1600 కోట్లను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అందులో రూ.1,000 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా లక్ష్యంగా పెట్టుకుంది. ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభ తేదీకి ముందు ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్లు గ్రే మార్కెట్‌లో ట్రేడ్ చేయడానికి అందుబాటులో ఉన్నాయి. స్టాక్ మార్కెట్ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం శుక్రవారం గ్రే మార్కెట్లో ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్లు రూ.126 ప్రీమియంతో అందుబాటులో ఉన్నాయి. హెల్త్‌కేర్ ఉత్పత్తుల పంపిణీదారు ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ తన ఐపిఒ ప్రారంభానికి ఒక రోజు ముందు తన యాంకర్ బుక్ ద్వారా రూ.716.4 కోట్లను సమీకరించింది. ఎక్చేంజీలకు దాఖలు చేసిన ఫైలింగ్‌లో, ఫరీదాబాద్‌కు చెందిన కంపెనీ 56,94,753 ఈక్విటీ షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరు ధర రూ.1,258 చొప్పున కేటాయించినట్లుతెలిపింది. గ్లోబల్ మార్క్యూ ఇన్వెస్టర్లు స్మాల్‌క్యాప్ వరల్డ్ ఫండ్ ఇంక్, గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, కార్మిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, సిఎల్‌ఎస్‌ఎ గ్లోబల్, సొసైటీ జరనల్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ శాక్స్, కోప్తాల్ మారిషన్ ఇన్వెస్ట్‌మెంట్ యాంకర్ బుక్‌లో పాల్గొన్నాయి.




## ఐసిఐసిఐని బ్రేక్‌చేసిన ఎల్‌ఐసి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఓపెన్ ట్రేడ్‌లో ఐదు శాతం పెరిగింది. ప్రారంభ సమయంలో ఎల్‌ఐసి షేర్లు క్రితం ముగింపు రూ.1,106తో పోలిస్తే రూ.1,162.25 వద్ద ట్రేడయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యసభలో తన ప్రసంగంలో తన పనితీరును ప్రస్తావించిన కొద్ది రోజులకే బీమా సంస్థ స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. 'ప్రతిపక్షం ఎల్‌ఐసి గురించి పుకార్లు వ్యాపించింది, కానీ దాని షేర్లు అత్యధిక ధరతో ట్రేడయ్యాయి' అని ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో ప్రధానమంత్రి రాజ్యసభలో అన్నారు. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ ద్వారా ఐసిఐసిఐ బ్యాంకును అధిగమించి ఐదవ అత్యంత విలువైన సంస్థగా అవతరించింది. గత నెలలో బీమా సంస్థ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాని అధిగమించి మార్కెట్ విలువ ద్వారా దేశంలో అత్యంత విలువైన పిఎస్‌యు సంస్థగా అవతరించింది. ఎల్‌ఐసి స్టాక్ మే 2022లో లిస్ట్ అయింది. ప్రభుత్వం 22.13 కోట్ల షేర్లను లేదా ఎల్‌ఐసిలో 3.5శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా విక్రయించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఎల్‌ఐసి నికర లాభం 49శాతం పెరిగి రూ.9,444 కోట్లకు చేరుకుంది. ఎల్‌ఐసి నికర ప్రీమియం ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 1,11,788 కోట్ల రూపాయల నుంచి రూ.1,17,017 కోట్లకు తగ్గింది. గత డిసెంబర్ త్రైమాసికంలో దాని మొత్తం ఆదాయం రూ.1,96,891 కోట్లతో పోలిస్తే, తాజా డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,12,447 కోట్లకు తగ్గింది.

## ఆన్‌లైన్‌లోనూ ఇక 'ఇ-రూపీ' లావాదేవీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌లైన్‌లోనూ ఇ-రూపీ లావాదేవీలను అందుబాటులోకి తేనున్నట్లు కొన్ని కథనాలద్వారా తెలిసింది. ఇది అందుబాటులోకి వస్తే డిజిటల్ రూపీ వినియోగదారులు ఇంట ర్నెట్ సదుపాయం లేనిచోట కూడా తమ లావాదేవీలు కొనసాగించే అవకాశం ఉంటుంది. ప్రస్తుత సెంట్రల్‌బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) పైలట్ ప్రాజెక్ట్‌లలోనే ఆఫ్‌లైన్ ఇ-రూపీ లావాదేవీలను పరిచయం చేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. 2022 డిసెంబర్‌లో పైలట్ ప్రాజెక్టుగా రిటైల్ సిబిడిసిని ఆర్‌బిఐ ప్రారంభించిన విషయం విదితమే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.